VISALAANDHRA Phone No. 5301 ఉదయం ★ ★ Regd No. 203

విశాలాంధ్ర

విశాలాంధ్ర	ఎలుబడ్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రూ. 4.62	రూ. 5.00
3 నెలలు	13.86	15.00
6 నెలలు	27.72	30.00
సంవత్సరమునకు	55.44	60.00

దినపత్రిక 15 పైసలు
ఆదివారం సంచిక 18 పైసలు
చందావివరాలు

సంపుటి 21 సంచిక 99 | విజయవాడ 5-7-71 సోమవారం | 6 పేజీలు 15 పై.

703622

కేవలం పార్లమెంటరీ ప్రతినిధి వర్గం
న్యాయశీర్షిక

న్యూఢిల్లీ, జూలై 4
అంబర్లాడో పరిణామ సమస్యను పరిష్కరించేందుకు ముస్లిమేతరులు గల కేరళ పార్టీలు, ఐదు ప్రతిపక్షాలు నేడు న్యాయాన్ని గుర్తించిన చెబుతాయి.
ఈ ప్రతినిధివర్గం విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధులతోనూ, సమస్యాత్మకమైన తీర్పుల ప్రతినిధులతోనూ చేయవలసిన ఉన్నారు.

పీటర్ అల్వారిస్ చర్చలు విఫలం

కేరళ ఐక్యసంఘటనలో కొనసాగేందుకు పి. యస్. పి. దృఢ నిశ్చయం

తిరువనంతపురం, జూలై 4

కేరళ ఐక్యసంఘటన నుండి పి. యస్. పి వైదొలగేందుకు పార్టీ కేంద్ర నాయకుడు శ్రీ పీటర్ అల్వారిస్ చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.

పి. యస్. పి యస్. యస్. పి. విలీనీకరణ ఒప్పందం మేరకు ఐక్య సంఘటన నుండి వైదొలగాలని కేరళ శాఖను ఒప్పించేందుకు శ్రీ పీటర్ అల్వారిస్ పి. యస్. పి. జాతీయ నాయకత్వ ప్రతినిధిగా యిక్కడకు వచ్చారు.

శ్రీ పీటర్ అల్వారిస్ రాష్ట్ర పార్టీ నాయకులతో గత రెండు రోజులుగా చర్చలు జరిపారు. చర్చలు నేడు ముగిశాయి.

కేరళ ఐక్యసంఘటన కూలిపోయి, రాష్ట్రపతిపాలన ఎదురైందుకు పి. యస్. పి. బాధ్యులాలు కారాదనని రాష్ట్ర నాయకులు స్పష్టం చేశారని తెలుస్తున్నది

శ్రీ అల్వారిస్ నేడు బొంబాయి వెళ్ళిపోతున్నారు.

"మా వైఖరిలో ఎలాంటి మార్పులేదు ఐక్య సంఘటనలో కొనసాగేందుకు మాకు ప్రత్యేక అనుమతిని ఇవ్వవలసిందని జాతీయ నాయకత్వాన్ని కోరాం. మా వైఖరిని ఆయనకు స్పష్టం చేశాం" అని రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీ తంకప్పన్ నాయర్ ఎత్తికా విలేకరులకు తెలిపారు.

కేరళ నాయకులతో జరిపిన చర్చల గూర్చి శ్రీ అల్వారిస్ పి. యస్. పి. అధ్యక్షుడికి, కార్యదర్శికి ఒక నివేదికను సమర్పించనగలరన్నారు. తదనంతరం కేంద్ర పార్టీ కేరళ పార్టీకి తన నిర్ణయాలను తెలియచేయగలదన్నారు.

కేరళ నాయకులతో జరిపిన చర్చల విషయాలను తెలియజేసేందుకు, పత్రికా విలేకరులను కలవకుండేందుకు శ్రీ అల్వారిస్ నిరాకరించారు.

సోషలిస్టు ఐక్యతగ్రూపు పి. యస్. పి. అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖరన్, శ్రీ అల్వారిస్‌లు నేడు చర్చలు జరిపారు.

ఐక్యసంఘటన నుండి పి. యస్. పి వైదొలగాలని. బి. యస్. పి. నాయకులు పట్టుబట్టకుండలేదని శ్రీ అల్వారిస్ తమకు తెలిపారని శ్రీ నాయర్ చెప్పారు.

రాష్ట్ర యస్. యస్. పి. నాయకులు శ్రీ అల్వారిస్‌ను నిన్న కలుసుకొని విలీనీకరణ ఒప్పందం మేరకు ఐక్యసంఘటన నుండి పి. యస్. పి, వైదొలగాలని కోరారు.

కేరళ ఐక్యసంఘటనకు మద్దతుయిచ్చే విషయాన్ని ఆగస్టు 9 న ఏర్పడే నూతన సోషలిస్టు పార్టీ ఎటిలింగలదని శ్రీ అల్వారిస్ ఒక ప్రతిపాదన చేశారని పి. యస్. పి వర్గాలు తెల్పాయి, అయితే యీ ప్రతిపాదన స్పష్టంగా లేదని యీవర్గాలు వెల్లడించాయి.

తెలంగాణాపై చర్చలు

వివరాల వెల్లడికి ముఖ్యమంత్రి నిరాకరణ

హైదరాబాద్, జూలై 4

తెలంగాణా సమస్యపై ప్రధాని శ్రీమతి గాంధీ, ఇతర కేంద్ర నాయకులతో తన చర్చల స్వరూపాన్ని వెల్లడించడానికి ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ తిరస్కరించారు.

న్యూఢిల్లీనుండి నేటి ఉదయం ఆయన యిక్కడికి వచ్చారు.

ఈ విషయమై ఏమైనా చెప్పవలసిందని ప్రధాన మంత్రేనన్నారు. తెలంగాణా సమస్యలను ప్రధాని పరిశీలిస్తున్నారని మాత్రం చెప్పగలను అని ముఖ్యమంత్రి అన్నారు.

చర్చలు తెలంగాణా సమస్య గురించా లేక అభివృద్ధి గురించా అని ప్రశ్నించగా ఆయన సమాధానం చెప్పలేదు. చర్చల స్వరూపం గురించి ఒక విలేకరి నొక్కి అడుగగా శ్రీయుతులు సి. సుబ్రహ్మణ్యం, కె. వి. వంకతో "కొన్ని అంశాలు" చర్చించానని ముక్తసరిగా చెప్పారు.

మొత్తం సమస్యను ప్రధానితో చర్చలు జరిపారా అని ప్రశ్నించగా "సహజంగా ప్రధానమంత్రితో ఈ సమస్యను చూస్తాడు" సమాధానమిచ్చారు. అయితే చర్చలు కూడా జరుగుతాయన్నారు.

మళ్ళీ ఆహ్వానం వచ్చేవరకు ఢిల్లీ వెళ్ళబోనని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ చెన్నారెడ్డితో తాను సమావేశమయ్యే అవకాశం లేదన్నారు.

ఖమ్మం జిల్లాలో దుక్కిఇనుము ఫ్యాక్టరీ

ఖమ్మం, జూలై 2

ఖమ్మంజిల్లాలో సమూల దుక్కిఇనుము కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలో నెలకొల్పే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. దీనివల్ల జిల్లా అభివృద్ధి పథకం సహాయం కూడా లభిస్తుందని భావించబడుతోంది.

ఈ కర్మాగారానికి సంబంధించి ముడిపదార్థాలలో బయ్యారం గనులనుండి ముడిఇనుము సింగరేణి కాలరీస్‌నుండి బొగ్గు, కొత్తగూడెం ధర్మల్ కేంద్రంనుంచి విద్యుత్. కారపల్లి నుంచి సున్నపురాయి, కిన్నెరసాని రిజర్వాయర్‌నుంచి నీరు సరఫరా చేయబడతాయి.

దీనికి తగినస్థలాన్ని ఎన్నిక చేసేందుకు గాను ఈ నెల. 6, 7 తేదీలలో బి. ఆర్. సన్, నిపుణులబృందంతో త్తగూడెంనందర్శిస్తుంది.

ఈ కర్మాగారానికి 2.35 కోట్ల రూపాయల ఖర్చు అవుతాయని అందరా చేయబడింది. ఇక్కడ ఒక టన్ను ఉత్పత్తి వ్యయంకూడా చాలా తక్కువగా వుంటుందని భావించబడుతోంది.

సమ్మెకాలంలో జైలు కెళినవారికి రు. 30

గుంటూరు, జూలై 3

గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ గతనెల 27 వ తేదీ సమావేశమై సమ్మెలో పాల్గొని జైలుకు వెళ్ళిన తమ అసోసియేషన్ ప్రతి సభ్యునికి రు. 30 బహుమానం యివ్వాలని తీర్మానించింది.

ఉద్యోగులు 56 రోజుల సమ్మె కాలంలో సమ్మెలో పాల్గొనకుండా పనులకు హాజరైన ఒక్కొక్కరికి రు. 30/ ముఖ్యమంత్రి బహుమానాన్ని ప్రకటించాడు. అందుకు ప్రతిగా అసోసియేషన్ యీ నిర్ణయాన్ని చేసింది.

(ఎ. వి)

రాష్ట్రపతి శ్రీ గిరి మద్రాసు రాక

మద్రాసు, జూలై 4

మద్రాసులో కొద్దిరోజులపాటు వుండేందుకుగాను రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి. ఆయనసతీమణి ఢిల్లీనుండినేడిక్కడకువచ్చారు

విమానాశ్రయంలో తమిళనాడు గవర్నరు శ్రీ కె. కె. షా, ఆయన సతీమణి, ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి, పోలీసుఇన్ స్పెక్టర్ జనరల్, సైన్యాధికారులూ రాష్ట్రపతికి స్వాగతంచెప్పారు.

విద్యార్థి, యువజనుల్లో అశాంతికి మూలకారణం నిరుద్యోగమే!

గజేంద్ర గాడ్కర్ కమిటీ నివేదిక స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 4

విద్యాభ్యాసం పూర్తి చేసిన అనంతరం ఉద్యోగావకాశాలు శూన్యమవడంతో విద్యార్థులలో అసంతృప్తి, అశాంతి నానాటికీ తీవ్రతరం మవుతున్నాయని యూనివర్సిటీలు కాలేజీల నిర్వహణ కమిటీ సమర్పించిన నివేదికలో తెలిపారు.

శనివారంనాడు ఈ నివేదిక విడుదల చేశారు.

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చే నియమింపబడిన 11 మంది ప్రముఖ విద్యావేత్తల నిర్వాహణలో 1969 జూన్‌లో ఈ కమిటీ ఏర్పడింది. మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ గజేంద్ర గాడ్కర్ ఈ కమిటీ అధ్యక్షులు యూనివర్సిటీల స్వరూపం నిర్వహణ బాధ్యతలు, పట్టణ సంస్థలలో విద్యార్థుల ప్రాతిపదికం మొదలైన అంశాలను ఈ కమిటీ వివరంగా పరిశీలించింది.

ప్రపంచ వ్యాప్తంగా యువజనులలో ముఖ్యంగా యూనివర్సిటీ విద్యార్థులలో అశాంతి చెలరేగి వున్నదని ఈ నివేదిక తెలిపింది భారత దేశంలోని యూనివర్సిటీలలో ఉన్న అశాంతి ప్రపంచ వ్యాప్తి అశాంతిలోని భాగమేనని అయితే కొన్ని ముఖ్యాంశాలలోనూ, స్వభావంలోనూ ఎన్నో దేశాలలో యువజన అశాంతికి మన దేశంలో అశాంతి భిన్నంగా ఉన్నది అని ఈ నివేదిక గమనించింది.

విద్యావ్యవస్థ వెలుపలనున్న సామాజిక, రాజకీయ పరిస్థితులు, కొంతవరకు మూనివర్సిటీలలోఉన్న ఎస్థితి ప్రస్తుత అశాంతికి మూలకారణాలని ఈ నివేదిక చెప్పింది.

ప్రస్తుత సమాజంపై విద్యార్థులలో నున్న వ్యాప్తిగానున్న అసంతృప్తిని ముఖ్యంగా విద్యాసంస్థలపై ఉన్న అసంతృప్తిని విద్యావ్యవస్థలోఎల. వెలుపల ఉన్న కొన్ని శక్తులు విడదీయరానివిగా అవకాశం ఉంది. ప్రాంతీయ భాషా సంబంధ మతతత్వ అందోళనలకు ఇదే కారణం అని నివేదిక భావించింది.

లక్ష్యం లేని విద్యావిధానం

ప్రస్తుత విద్యావిధానానికి నిర్దిష్టలక్ష్యం గానీ ప్రయోజనంగానీ లేదు.

"విశ్వవిద్యాలయాల ఉన్నతస్థాయి నిర్ణయాలను అందరూ ప్రశ్నిస్తున్నారు. అనేకమంది ఉపాధ్యాయులు, విద్యార్థులు, సమాజం, జీవితానికి సంబంధించిన సమస్యలతో కూడిన విద్యావిధానం ఉండాలని కోరుతున్నారు. అందువల్ల పరిశోధనలోనూ, కోర్సులు తీయలోనూ, పరీక్ష విధానంలోనూ దోంతా పద్ధతులలోనూ మార్పుకావాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కూడుకులను అమలుగావించి విద్యా విధానంలేకపోవడంవల్లనే విద్యార్థులలో

(మిగతా 5వ పేజీలో)

కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ చర్చలు

న్యూఢిల్లీ, జూలై 4

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గ నాలుగు రోజుల సమావేశం యిక్కడ ప్రారంభం అయింది. అక్టోబర్‌లో ఎన్నికలలో జరగనున్న పార్టీ మహాసభ రాజకీయ తీర్మాన ముసాయిదాను యీసమావేశం ఖరారు చేస్తుంది.

కార్యవర్గం. కేరళ పశ్చిమబెంగాల్ రాష్ట్రాలలోని రాజకీయ పరిస్థితిని చర్చించుతుంది. పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాలు సరఫరా చేస్తున్న దృష్ట్యా ఏర్పడిన పరిస్థితిని కూడా పరిశీలిస్తుంది.

అచ్యుతమేనన్ మంత్రివర్గానికి ఎలాంటి ప్రమాదంలేదని, కాపనవళలో కావాల్సిన మెజారిటీ వుందని కేరళ కమ్యూనిస్టు నాయకులు తెలిపారు.

జూలై చివరలో కేరళలో మార్క్సిస్టులు పాల్గొనబడనున్న "అందోళన"ను ఎదుర్కొనడానికి సంబంధించి ఫ్యూహాన్ని కార్యవర్గం రచించుతుంది.

పశ్చిమబెంగాల్ యివ్వకపోతే అడవులు జాతీయరణమన్న న్యాయస్థానాలు కొట్టివేస్తాయి కాబట్టి జాతీయకరణకు సంబంధించి వాస్తవమైన చర్యలు తీసుకోవాలని మార్క్సిస్టులు అందోళన చేయబోతున్నారు.

రాజమండ్రిలో తక్షణమే చౌక డిపోలు తెరవాలి

తూర్పుగోదావరిజిల్లాకలెక్టరుకు కమ్యూనిస్టు, యువజన నాయకుల మెమొరాండం

రాజమండ్రి, జూలై 4

పెరుగుతున్న అహార ధాన్యాల ధరలను అరికట్టి రాజమండ్రి పట్టణంలో వెంటనే చౌక డిపోలు తెరవాలని, తూర్పు గోదావరి జిల్లా నుండి యితర రాష్ట్రాలకు చేసే బియ్యం ఎగుమతులను ఆపుచేసి పిట్టలంక కోటిపల్లి పట్టణ కమ్యూనిస్టు సమితి, యువజన సంఘం తరపున జిల్లా కలెక్టరు శ్రీ మాలకొండయ్యకు మెమొరాండం సమర్పించారు.

ఈ మెమొరాండం యిచ్చినవారిలో కొనసభ్యులు శ్రీ చిట్టూరి ప్రభాకరరావు, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎ. వి. రమణయ్య, సహాయకార్యదర్శి శ్రీ వానపల్లి వీరాస్వామి, పట్టణ యువజన సంఘ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు కొమ్మూరి అప్పారావు, ముద్దుర్తి ఏడుకొండలు కందాల కలికిమూర్తి, గార్లపాటి ముత్యంరాజు వున్నారు.

ఈ విషయమై తగినచర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు అన్నారు.

బందరు పట్టణ కమ్యూనిస్టుసమితి డిమాండ్

రోజు రోజుకూ పెరుగుతున్న బియ్యం ధరలను తగ్గించాలని చౌకడిపోల్ద్వారా కిలో 80 పైసలకు సప్లయి చేయాలని డిమాండ్ చేస్తూ బందరు పట్టణ కమ్యూనిస్టు సమితి తీర్మానించింది.

బందరు పట్టణ కమ్యూనిస్టు సమితి సమావేశం శ్రీ పామర్తి సుబ్బారావు అధ్యక్షతన ఇటీవల జరిగింది.

నెల రోజుల క్రితం కిలో 75 నుండి 80 పైసలు ధర వున్న బియ్యం నేడు 110 పైసల నుండి 125 పైసలకు పెరిగింది. ఈ పెరుగుదలను వెంటనే అరికట్టాలని, ప్రభుత్వం వెంటనే చౌకడిపోలు తెరచి బియ్యం గిడ్డంగుల నుండి సప్లయిచేసి కిలో 80 పైసలకు అమ్మాలని తీర్మానంలో కోరారు.

ఆహారధాన్యాల ఎగుమతులు నిలుపుదల చేయాలి

ఆహారధాన్యాల ఎగుమతులను నిలుపుదల చేసి, రోజురోజుకూ పెరుగుతున్న ధరలను అదుపులో పెట్టాలని తూర్పు గోదావరిజిల్లా రైతుసంఘ కార్యదర్శి శ్రీ రెడ్డి కొండలరావు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు.

ఈ అవకాశాన్ని ధాన్యంవర్తకులు, మిల్లు యజమానులు ఉపయోగించుకొంటున్నారని, ప్రస్తుతం 77 కె. జి. ఇస్తా వెంబర్ డెల్టాలో రు. 62 లు, కాకినాడలో రు. 58 లు అమ్ముతున్నారని, ఈ హెచ్చు ధర పెట్టగలవారు మిల్లర్లు, ధాన్య వర్తకులు మాత్రమేనని ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

అందువల్ల యిప్పటికే ఎక్కువ ధాన్యం యితరప్రాంతాలకు ఎగుమతికావడివున్నందున మిగిలిన ధాన్యాన్నయినా జిల్లా అవసరాల దృష్ట్యా ఎగుమతి కాకుండా నిలుపు చేయాలని, ప్రభుత్వం గతంలో ప్రకటించి వున్న రేట్లకు మించి అమ్మబడకుండా ధరలు అదుపు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని శ్రీ కొండలరావు తమ ప్రకటనలో కోరారు.

పాకిస్తాన్ నిరాధార ఆరోపణలు

న్యూఢిల్లీ, జూలై 4

తూర్పుబెంగాల్ ప్రాంతాలపై భారత్ విమానదాడులు చేసిందని వాకి చేసిన ఆరోపణలు నిరాధారమైనవని ఇక్కడి అధికార వర్గాలు తెలియచేశాయి.

అటువంటి పనిన జరిగినట్లు తమకు తెలియలేదని అధికారులు పేర్కొన్నారు. పాక్ గగనతలాన్ని అతిక్రమించడాన్ని రక్షణశాఖ వైమానిక దళానికి గట్టి ఆదేశాలు యిచ్చిన విషయాన్ని అధికారులు ఉటంకించారు.

పాక్ ఆరోపణ

ప్రస్తుతం ఇస్లామాబాద్‌లో వున్న జాతీయ హైకమిషనర్‌ను విదేశాంగ కార్యాలయానికి పిలిపించి విమాన దాడులపై తీవ్ర నిరసనను తెలియచేయటం జరిగిందని పాక్ రేడియో తెలిపింది.

అటువంటి పనిన సంఘటనలను నివారించనట్లయితే ఉపఖండంలో పరిస్థితి విషమిస్తుందని హైకమిషనర్‌కు తెలియచేయటం జరిగిందని రేడియో పేర్కొన్నది.

దినాజ్‌పూర్ వద్ద నాలుగు విమానాలు ఒక సైనిక హెలికాప్టర్ పాకిస్తాన్ భూభాగంలోకి దూసుకొని వచ్చి అమర్‌ఖానావద్ద దాడులు చేశాయని రేడియో తెలిపింది.

అంతర్ దేశీయ జలమార్గాలకై రు.3.27 కోట్లవ్యయం

న్యూఢిల్లీ, జూలై 4

వాణిజ్య ప్రయోజనాలకు అంతర్ దేశీయ జలమార్గాలను వినియోగించేందుకు కేంద్ర ప్రభుత్వం రు. 3.27 కోట్లను మంజూరు చేసింది.

ఆంధ్రప్రదేశ్, కేరళ, గోవా, ఒరిస్సాలలో యీ పథకాలను అమలు పరుస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి, కృష్ణాడెల్టా కాల్వలలో లాంచీలు, పాన్పులను యీ పథకం క్రింద కడతారు.

అమెరికా యుద్ధ విమానాలకై పాక్ యాచన

వాషింగ్టన్, జూలై 4

గూఢచారి పర్యటన జరిపే బి. 57 యుద్ధ విమానాలు ఎగిరేందుకు అమెరికాను పాకిస్తాన్ కోరింది.

పాకిస్తాన్ తన్నిజ్ఞప్తిని జూన్ 9వ తేదీన చేసిందని దౌత్యవర్గాలు తెలియచేశాయి.

మార్చి 26 వ తేదీ తరువాత పాకిస్తాన్‌కు అమెరికా అయుధాల అమ్మకాలు నిలిపివేయటం జరిగింది ఏప్రిల్ ప్రారంభంలో విదేశాంగశాఖ ప్రకటించింది అయినప్పటికీ పాకిస్తాన్ అధ్యక్షులు యాహ్యాఖాన్ అధ్యక్షులగా యీ విజ్ఞప్తి చేశారు.

విమానాలకై పాకిస్తాన్ విజ్ఞప్తి చేసినట్లు విదేశాంగశాఖ అధికారులు ధృవీకరించారు. పాకిస్తాన్‌కు సైనిక సహాయాన్ని మొత్తంగా నిలిపివేస్తున్నదనుటలకు యీ విజ్ఞప్తిని ఎరిపించలేమన్నారు.

పాకిస్తాన్ అభ్యర్థనపై పెంటగాన్ అధికారులు వ్యాఖ్యానించలేదు. బి-57 విమానాలను దాడులకు వినియోగించేందుకు, గూఢచారి పర్యటనలు జరిపేందుకు ఉపయోగించవచ్చును.

సముద్రపు కోత నిరోధక పథకం

కేరళలో

తిరువనంతపురం, జూలై 3

వచ్చే మూడు సంవత్సరాలలో కేరళలో సముద్రపు కోతను నిరోధించేందుకుగాను కేరళ ప్రభుత్వం ఒక నివేదికను రూపొందించింది.

ఈ నివేదికను కేంద్ర ప్రభుత్వ అంగీకారానికిగాను కేరళ వర్క్స్ మంత్రి శ్రీ టి. కె. దివాకరన్ సమర్పిస్తారు.

ఈ నివేదిక సమర్పించేందుకు గాను శ్రీ దివాకరన్ యీ నెల 6 వ తేదీన న్యూఢిల్లీ బయలుదేరి వెళతారు. ఈ పథకానికి 10 కోట్ల రూపాయలు ఖర్చవుతుంది.

పోచంపాడు ప్రాజెక్టుకు రు. 29 కోట్ల రుణం

ప్రపంచ బ్యాంక్ సాయం

హైదరాబాద్, జూలై 4

పోచంపాడు ప్రాజెక్టుకు రు 29.24 కోట్లు రుణం యివ్వడానికి ప్రపంచబ్యాంకు అంగీకరించింది. ఈ నెల 1 వ తేదీ నుండి ప్రారంభమయే సంవత్సరాల కాలంలో ఈ రుణం యిస్తారు.

నిన్న ప్రాజెక్టు ప్రాంతంలో పెద్దెత్తున అక్విడక్ట్ ప్రారంభోత్సవ సందర్భంగా ప్రాజెక్టు లీడ్ ఇంజినీర్ శ్రీ పి. టి. రెడ్డి ఈ విషయం వెల్లడించారు.

ప్రపంచ బ్యాంకుతో చేసుకున్న ఒప్పందం మేరకు ప్రాజెక్టుమొదటిదశలో అంపిస్తున్న 2.28 లక్షల హెక్టార్లలో లక్ష హెక్టార్లకు దూరికి నీటి పారుదల సౌకర్యం కలిగిందనీ ప్రతిపాదించబడింది.

పోచంపాడు రిజర్వాయర్ నీరు గోదావరి దక్షిణ కాల్వలోకి ఒకరోజు ముందుగానే వదిలారు. అక్విడక్ట్ దీనిపైనే నిర్మించబడింది. నీటి పారుదల మంత్రి శ్రీసిద్దారెడ్డి నీరు వదిలిన అనంతరం ప్రసంగించారు. కాల్వ నీరు వినియోగించుకోవలసిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు.

మద్య విక్రయంలో అగ్రస్థానం వహిస్తున్న రాంచీ జిల్లా

రాంచీ, జూలై 4

బీహారు మొత్తంలో మద్యం ఉత్పత్తిలోను, అమ్మకాలను రాంచీ జిల్లా ప్రథమ స్థానాన్ని నిలబెట్టుకుంటున్నది.

జిల్లాలో జరిగిన 20 శాతం పెరిగిన మద్యంపై పన్నే ఆదాయం మొత్తం 200 శాతం పెరిగింది.

అధికారుల లెక్కల ప్రకారం 1960 61 లో రాంచీ జిల్లాలో ఎక్సైజ్ ఆదాయం రు51 వేలు వుండగా, 1970-71 లో లక్ష 50 వేల రూపాయలకు చేరుకున్నది. 1961 లో నాటు సారాయి విక్రయ కాలకు 123 వుండగా 1971 నాటికిగూడ యీ సంఖ్య పెరగలేదు. అయితే విదేశీ మద్యాన్ని అమ్మేషాపులు 24 నుండి 37 కు పెరిగాయి.

ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ

ఖమ్మం, జూలై 3

ఖమ్మంజిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ జూలై 10, 11 తేదీలలో కొత్తగూడెంలో జరుగుతుందని కార్యదర్శి శ్రీ పి. నాగేశ్వరరావు తెలియజేస్తున్నారు. గతంలో ప్రకటించినట్లు పండితాపురంలో జరగదు. రాష్ట్ర సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, శ్రీ గిరి ప్రసాదరావు. రాష్ట్ర సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ యస్. ఆర్. దాసరి మహాసభలో రాష్ట్ర సమితి తరపున పాల్గొంటారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమావేశం

సుఖాడియాకు ఆహ్వానం

న్యూఢిల్లీ, జూలై 4

కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశానికై రాజస్థాన్ ముఖ్యమంత్రి శ్రీ శంకర్‌లాల్ సుఖాడియాను లాంఛనప్రాయంగా ఆహ్వానం పంపారు.

శ్రీ సుఖాడియా రాజీనామా నిర్ణయాన్ని ఈ సమావేశం పరిశీలిస్తుంది. రాష్ట్ర శాసనసభపార్టీ సభ్యులకాక ఇతరు లెవరైనా సుఖాడియా అనంతరం నియమించే సమస్యను కూడా సమావేశం పరిశీలిస్తుంది.

ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ

ఖమ్మం, జూలై 3

ఖమ్మంజిల్లా కమ్యూనిస్టుపార్టీ మహాసభ జూలై 10, 11 తేదీలలో కొత్తగూడెంలో జరుగుతుందని కార్యదర్శి శ్రీ పి. నాగేశ్వరరావు తెలియజేస్తున్నారు. గతంలో ప్రకటించినట్లు పండితాపురంలో జరగదు. రాష్ట్ర సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ తమ్మారెడ్డి సత్యనారాయణ, శ్రీ గిరి ప్రసాదరావు. రాష్ట్ర సమితి కార్యవర్గ సభ్యులు శ్రీ యస్. ఆర్. దాసరి మహాసభలో రాష్ట్ర సమితి తరపున పాల్గొంటారు.

బందరు పట్టణ కమ్యూనిస్టుసమితి డిమాండ్

రోజు రోజుకూ పెరుగుతున్న బియ్యం ధరలను తగ్గించాలని చౌకడిపోల్ద్వారా కిలో 80 పైసలకు సప్లయి చేయాలని డిమాండ్ చేస్తూ బందరు పట్టణ కమ్యూనిస్టు సమితి తీర్మానించింది.

బందరు పట్టణ కమ్యూనిస్టు సమితి సమావేశం శ్రీ పామర్తి సుబ్బారావు అధ్యక్షతన ఇటీవల జరిగింది.

నెల రోజుల క్రితం కిలో 75 నుండి 80 పైసలు ధర వున్న బియ్యం నేడు 110 పైసల నుండి 125 పైసలకు పెరిగింది. ఈ పెరుగుదలను వెంటనే అరికట్టాలని, ప్రభుత్వం వెంటనే చౌకడిపోలు తెరచి బియ్యం గిడ్డంగుల నుండి సప్లయిచేసి కిలో 80 పైసలకు అమ్మాలని తీర్మానంలో కోరారు.

పి. యఫ్. బకాయి దార్లపై తీవ్రచర్యలు

ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, జూలై 4

జీవితాన్ని నిరించే ప్రొవిజనులను మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్ చట్టాన్ని సవరించాలని ప్రభుత్వం భావిస్తున్నది.

చట్టాన్ని సవరించేందుకు కొన్ని ప్రతిపాదనలను ప్రస్తుతం పరిశీలిస్తున్నది.

ప్రావిడెంట్‌ఫండ్ బకాయిలు వెల్లించవలసినవారి సంఖ్య పెరిగిపోతున్నందువలన ప్రభుత్వం అందోళన చెందుతున్నది. మొత్తం ప్రావిడెంట్‌ఫండ్ బకాయిలు ప్రస్తుతం రు. 15 కోట్లు పైగా వున్నాయి.

బకాయిలు చెల్లించనివారిని శిక్షించటం యిప్పుడిగా వున్నది. ఎందుకంటే ఈ కేసులపై యజమానులు కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకుంటున్నారు. కొన్ని సందర్భాలలో బకాయిల వసూలుకు ఉద్యోగులు, యజమానుల సహాయాన్ని కూడా తీసుకోవడం జరుగుతున్నది.

లైబీరియా నౌక మునక

మద్రాసు, జూలై 4

లైబీరియా నౌక బంగాళాఖాతంలో ఈ రోజు మునిగిపోయింది.

నౌక ఇంజన్ గదిలో రంధ్రం ఏర్పడి నీరు లోపలికి రావటంతో ఈ ఘటన జరిగింది. నాగపట్నం సమీపంలో నౌక మునిగినట్లు ఇక్కడకు దగ్గరలోవున్న తిరుపోట్టియూర్ వైర్‌లెస్ కేంద్రానికి అందిన సమాచారం తెలుపుతున్నది.

ఈ నౌక విశాఖపట్నం వెళ్ళవలసి వున్నది. నౌకలోని నిల్వలిని మద్రాసుకు వస్తున్న బ్రిటన్‌నౌక "బిల్మా" రక్షించింది.

షాయిల్ సంరక్షణ

అదనపు క్రొత్తదనానికి!



అల్యూమినియం ఫాయిల్ తో లోపల చుట్టబడిన తాజ్‌మహల్ సిగరెట్లు అదనపు క్రొత్తదనం ఇస్తాయి, అదనపు ధర లేకుండానే.

తాజ్ మహల్
సిగరెట్లు

GT (TM)-953 TEL

అమెరికా ఉపాధ్యక్షునిరాకకు నిరసనగా జులై 6న ప్రదర్శన

బొంబాయి రవాణా కార్మికులచే

బొంబాయి, జులై 3

అమెరికా ఉపాధ్యక్షులు స్పిరోఅగ్న్యూ జులై 6 న లేదీన యిక్కడికి వచ్చినపుడు, బొంబాయి నిమానాశ్రయంవద్ద పట్టణ రవాణా కార్మికులు బ్రహ్మాండమైన నిరసన ప్రదర్శన చేయగలరని అఖిలభారత రేవు కార్మికుల సమాఖ్య అధ్యక్షులు శ్రీ యస్. ఆర్. కులకర్ణి నేడిక్కడ తెలియజేశారు.

స్పిరో అగ్న్యూ న్యూఢిల్లీ వెళుతూ జులై 6 న బొంబాయి వాగలరని తెలుస్తున్నది.

స్పిరో అగ్న్యూ భారత పర్యటనను గురించి తమకు ఏ విధంగానూ సమాచారం అందిందీ, శ్రీ కులకర్ణి తెలియ చేయలేదు. తన నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం అగ్న్యూను కలుసుకొని మెమోరాండాన్ని అందచేయగలదని ఆయన తెలియజేశారు.

పాకిస్తాన్‌కు అమెరికా అయుధ సరఫరా వల్ల భారత ప్రజల అసంతృప్తిని పెల్లుడి చేసే నిమిత్తం దేశవ్యాపితంగానల 3 లక్షల మంది రవాణా కార్మికులు జులై 6 న "అమెరికా వ్యతిరేక దినాన్ని పాటించగలరని శ్రీ కులకర్ణి తెలియ జేశారు.

బొంబాయి తదితర నగరాలలో అమెరికా కాన్సులేట్లు రేపు జరుపుతున్న అమెరికా స్వాతంత్ర్య దినోత్సవాన్ని బహిష్కరించ వలసిందిగా భారత ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు.

స్వాతంత్ర్య దినోత్సవాలకు హాజరు కావలసిందిగా తనకు ఎంపిన ఆహ్వానాన్ని తిరస్కరించానని ఆయన తెలియజేశారు.

దక్షిణ వియత్నాంలో కిసింగర్ చర్చలు

సైగాన్, జులై 3

ఇండో చైనాలో సైనిక పరిస్థితి, దక్షిణ వియత్నాంనుండి అమెరికా సైనికుల ఉపసంహరణ మొదలయిన నేపథ్యంలో అధ్యక్షులు నిక్సన్ ప్రత్యేక ప్రతినిధి హెన్రీ కిసింగర్ నేడిక్కడ అమెరికా సైనికాధికారులతో చర్చించారు.

మూడు రోజులపాటు పర్యటించేందుకు వచ్చిన కిసింగర్ లాహోర్‌లోని అమెరికా జి యం. గడ్డి. దక్షిణ వియత్నాంలోని అమెరికా సైన్యాల కమాండర్ జనరల్ క్రిటన్ అబ్రమ్స్ తదితరులతో రాజీ సంప్రతింపులు జరిపారు.

తరువాత దక్షిణ వియత్నాంలో అమెరికా రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ దక్షిణ వియత్నాం రాజకీయ అర్థిక, పరిస్థితులపై కిసింగర్‌తో చర్చించారు.

తెలుగు, కర్ణాటక సంగీతంలో కోత

హైదరాబాద్ రేడియో ప్రసార కార్యక్రమంలో

హైదరాబాద్, జులై 1

ఆలిండియారేడియో హైదరాబాద్ నుండి తెలుగు, కర్ణాటక సంగీత కార్యక్రమం తగ్గించిన విషయమై ఆంధ్రప్రదేశ్ ఆకాశవాణి శ్రోతల సంఘం తరఫున ముఖ్యమంత్రికి, సమాచారమంత్రికి మెమోరాండం సమర్పించబడింది.

మెమోరాండం సమర్పించిన వారిలో శాసనమండలిసభ్యులు శ్రీవి. పి. రాఘవాచారి, శ్రీ జి. వి. రామారావు, శ్రీ టి. ఎస్. మూర్తి వున్నారు. వీరు ముఖ్యమంత్రిని కలుసుకొని హైదరాబాద్ కేంద్రం చైతన్యవంతమైన తమ శ్రోతల సంఘం తరఫున ముఖ్యమంత్రికి, సమాచారమంత్రికి మెమోరాండం సమర్పించబడింది.

మెమోరాండం సమర్పించిన వారిలో శాసనమండలిసభ్యులు శ్రీవి. పి. రాఘవాచారి, శ్రీ జి. వి. రామారావు, శ్రీ టి. ఎస్. మూర్తి వున్నారు. వీరు ముఖ్యమంత్రిని కలుసుకొని హైదరాబాద్ కేంద్రం చైతన్యవంతమైన తమ శ్రోతల సంఘం తరఫున ముఖ్యమంత్రికి, సమాచారమంత్రికి మెమోరాండం సమర్పించబడింది.

అయిలవరం చేనేత కార్మికులకు సాయం

విజయవాడ, జులై 3

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకా అయిలవరంలో అగ్నిదాధికులైన చేనేత కార్మికులకు వుచితంగా వంటకం చేసేందుకు 30 మగ్గాలను ఆంధ్ర చేనేత సహకార సంఘం అందజేసింది. అయిలవరం చేనేత సహకార సొసైటీకి చేనేత డైరెక్టరు శ్రీ పి. శివరామ్ ఆదేశం మేరకు ఇవి పంపబడ్డాయి.

మరొక 38 మగ్గాలు రోజుతో సహా యంత్రంపంపబడతాయనిసొసైటీఅధ్యక్షులుశ్రీడి. రామకృష్ణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మగ్గాల విలువ రు. 5 వేలు వుంటుంది.

ఉక్కు కొరత నివారణకు చర్యలు

బూదియానా, జులై 3

దేశంలో ఉక్కుకొరతను ఎదుర్కొనేందుకు, పంపిణీని పట్టుదిటం చేసేందుకు కేంద్రప్రభుత్వ దీర్ఘ స్వల్పకాల చర్యలను తీసుకుంటున్నది.

ప్రభుత్వం 40 ఎలక్ట్రిక్ ఫర్నేస్‌లను లైసెన్సులిచ్చింది దీనివలన ఉక్కు ఉత్పత్తి 5 లక్షల టన్నులు పెరిగే అవకాశం వున్నదని ఉక్కు, ఇనుము కంట్రోలర్ శ్రీ యస్. యస్. పెద్దు తెలియ చేశారు.

నిన్న పార్లమెంటు పత్రికా సమావేశంలో ప్రసంగిస్తూ కూడా కొత్త ఉక్కుకర్మాగార నిర్మాణం త్వరితం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని అన్నారు.

బిలాయి పరిస్తరణ కూడ కొనసాగుతుంది

బ్రిటన్ ప్రభుత్వానికి శ్రీ కనోరియా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 3

భారత బ్రిటన్లు 1939 లో చేసుకున్న ఒప్పందాన్ని రద్దుచేస్తామని బ్రిటన్ ఇచ్చిన నోటీసును ఉపసంహరించు కోవలసిందిగా భారత వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీయస్. యస్. కనోరియా నేడు బ్రిటిష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బ్రిటన్ తీసుకున్న ఈ నిర్ణయంవల్ల తీవ్ర పరిణామాలు ఎదురుకాయని, ఉభయ దేశాల మధ్యనున్న ఆర్థిక, వ్యాపార సంబంధాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని ఆయన నేడొక ప్రకటనలో పేర్కొన్నారు.

పట్టణ ఆస్తులపై పరిమితి వ్యవహారాల కమిటీ పర్యటన

హైదరాబాద్, జులై 2

పట్టణ ఆస్తులపై పరిమితి వ్యవహారాల కమిటీ, దీనిపై ప్రజల అభిప్రాయాలను, సాక్ష్యాలను సేకరించేందుకుగాను ఇంతకు ముందు ప్రకటించినట్లు కాక, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఈ క్రింది విధంగా పర్యటిస్తుంది

విశాఖపట్నం, శ్రీకాకుళం, తూర్పు గోదావరిజిల్లాల ప్రజల అభిప్రాయాలను విశాఖపట్నం కలెక్టర్ ఆఫీసులో ఈ నెల 5,6,7 తేదీలలో ఈ కమిటి తీసుకుంటుంది.

కృష్ణ, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ఈ కమిటికి తమ అభిప్రాయాలను తెలియ చేయదలచిన వారు విజయవాడలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఈ నెల 8, 9 తేదీలలో ఇవ్వవచ్చు.

ఈ కమిటికి నూతనలను, సాక్ష్యాలను ఇవ్వదలచిన వ్యక్తులు, సంస్థలు కమిటీ పర్యటన తేదీలలో జరిగిన మార్పును గమనించి పై తేదీలలో లభ్యమయ్యే ప్రాంతాల వ్యక్తులు సంస్థలు నూతనలివ్వవచ్చు.

దీనికి సంబంధించి ప్రశ్నాపత్రాలు అవసరమైనవారు కమిటీ నుంచి పొందవచ్చు. కొన్ని పత్రాలు విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలోనూ, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనూ లభ్యమవుతాయి.

అమలాపురం సమితి అధికారుల దుశ్చర్య

నలుగురు టీచర్ల సస్పెన్షన్

అంబాజీపేట, జులై 3

ఉద్యోగుల, ఉపాధ్యాయుల సమ్మె సందర్భంగా అమలాపురంలో అరెస్టు అయిన నలుగురు ఉపాధ్యాయులు బెయిలుపై విడుదల అయ్యారు. సమ్మె విరమణ ననుసరించి 7 వ తేదీన డ్యూటీలో చేరడం జరిగింది. సమ్మె విరమణ ఒప్పందాన్ని అనుసరించి ఉద్యోగుల సమ్మె కాలంలో తీసుకోబడ్డ చర్యలన్నీ రద్దుకావలసివుంది.

కాని అమలాపురం సమితి అధికారులు మాత్రం పై నలుగురు టీచర్లను, గత నెల 10 వ తేదీనుండి సస్పెన్షన్‌లో వుంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు.

అందుపై ఉపాధ్యాయులు అమలాపురం ఎన్సిఎస్ డిస్ట్రిక్ట్‌మున్సిఫ్ కోర్టులో అపీలు చేయగా సమితి ఉత్తర్వులపై ఇంజంక్షన్ జారీచేస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది.

గూండాయిజాన్ని తిప్పి కొట్టేందుకు కమ్యూనిస్టు పార్టీ సభ్యుల దీక్ష

—జయ్యారం గ్రామంలో

జయ్యారం, జులై 3

వరంగల్‌జిల్లా జయ్యారంలో జరుగుతున్న గూండాయిజాన్ని త్రిప్పి కొట్టాలని గ్రామ కమ్యూనిస్టులు తీర్మానించింది.

ఈ రాత్రి సమావేశం జరిగింది. సభా అధ్యక్షతన శ్రీ జి. నర్సయ్య అధ్యక్షత జరిగింది. సభా వేళానికి 40 మంది సభ్యులు హాజరయ్యారు. గ్రామంలో జరుగుతున్న గుండాయిజాన్ని తిప్పి కొట్టేందుకు సభ్యులంతా దీక్ష వహించారు.

గ్రామంలో జరుగుతున్న గూండాయిజాన్ని ఖండిస్తూ జిల్లా కమ్యూనిస్టు సమితి సభ్యులు శ్రీ సింగు నర్సయ్య మాట్లాడారు.

గుంటూరు జిలా సహకార సంస్థల కార్యకర్తల సమావేశం

గుంటూరు, జులై 3

గుంటూరు జిల్లా మార్కెటింగ్ సొసైటీ మద్రాసు పర్టిలైజర్సు లిమిటెడ్‌వారి ఆధ్వర్యాన జిల్లా సహకార సంస్థల కార్యకర్తలు, యస్, యఫ్ కాంపెక్సు డీలర్ల ప్రథమ సమావేశం గత నెల 21 వ తేదీ ఇబ్బట జరిగింది.

సమావేశానికి సొసైటీ అధ్యక్షులు శ్రీ గణపా రామస్వామి అధ్యక్షత వహించారు.

మద్రాసు ఫర్టిలైజర్సు కంపెనీ ఫీల్డు ఆఫీసర్ శ్రీ చెన్నకేశవరావు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కార్యకర్తలను, డీలర్లను స్వాగతం చేస్తారు.

స్పెషల్ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ నారాయణస్వామి సమావేశాన్ని ప్రారంభిస్తూ ఎరువుల దోకు ఎజెన్సీ సహకార సంస్థల కిచ్చినందున రైతులు రసాయనిక ఎరువులు కంట్రోలు ధరకు ఇచ్చుటకు అవకాశాలు అధికంగా వుంటాయని అన్నారు.

వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ డి. రామిరెడ్డి ప్రసంగిస్తూ రైతులు తమ భూముల సారాన్ని పరీక్ష చేయించి, ఎరువులు సరైన పాళ్ళలో వాడాలని అన్నారు.

శ్రీ డి. సీతారామ్ మాట్లాడుతూ ఏ భూములకు ఏ పాళ్ళలో ఎరువులు చేయాలో వివరిస్తూ పేపరు చదివారు.

మద్రాసు ఫర్టిలైజర్సు లిమిటెడ్‌కు చెందిన శ్రీ బి. కృష్ణశర్మ యమ్ యస్. కాంప్లెక్సు ఎరువులను గురించి వివరించారు. ఇంకా పలువురు ప్రసంగించారు.

గుంటూరులో పేనీనటుడు సత్యనారాయణకు సన్మానం

గుంటూరు, జులై 3

ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ వారు సినిమానటుడు శ్రీ సత్యనారాయణకు గత నెల 28 తేదీ సన్మానం చేశారు. ఈ సందర్భంలో సన్మాన పత్రం, మెమెంటోలు బహూకరించారు.

ఈ సన్మానసభకు శ్రీ ఆర్. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. చలనచిత్రాలలో పేనోటంతోపాటు పద్యాలుకూడా వుండాలని సభాధ్యక్షులు అన్నారు.

ఈ సందర్భంలో శ్రీ సత్యనారాయణ సన్మాన సందర్భంగా ఆంధ్ర ఫిల్మ్ ప్రమోటర్సు అసోసియేషన్ ప్రచురించిన సన్మాన సంచికను విడుదల చేశారు.

విశాలాంధ్ర విలేకరి శ్రీ గుమ్మడిపుటుంబరావుమాట్లాడుతూ సినిమాల్లో నటించడంకష్టమైందనీ, యిందులు నాకు కేతికత ఎరిక్షాసం నిత్య ఎరిశోధన కృషి అవసరమని చెప్పారు.

శ్రీ సత్యనారాయణ తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు. (వి. వి.)

లావోస్‌పై దురాక్రమణకు ఎల్స్‌వర్త్ బంకర్ ప్రోద్బలం

రహస్య పత్రాలలో వెల్లడి

(మిస్సోయిర్) సెంట్‌లూయిస్, జులై 4

లావోస్‌లో రహస్యంగా సైనిక చర్యకు జరపాలని సైగాన్‌లోని అమెరికా రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ 1967 ప్రారంభంలోనే చెప్పారని సెంట్ లూయిస్ పోస్ట్‌డిస్పాచ్ తెలిపింది.

పెంటగన్ రహస్య పత్రాల వివరాలను అదివారం పత్రికలో ప్రచురించారు.

1967 జులై 7 న సైగాన్లో సమీపంలో రక్షణమంత్రి రాబర్ట్‌మెక్ నమారాయిస్తూ పై విషయం చెప్పారని రహస్య పత్రాలలో తెలియ చేయబడింది.

"దక్షిణ వియత్నాంలో వికి ఉత్తర వియత్నాం దారులు దారులు" పోవడాన్ని ప్రత్యేకంగా లావోస్‌ద్వారా పోవడాన్ని నిరోధించాలని ఆయన తెలిపారు.

సుబ్రహ్మణ్యంచే 4 : పణాళిక పరిశీలన

హైదరాబాద్, జులై 4

ప్రణాళిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం 4 వ పంచవర్ష ప్రణాళికను పరిశీలించడం ప్రారంభించారు.

మొదటి దశలో ఈ ప్రణాళిక మొదటి రెండు సంవత్సరాలలోని అభివృద్ధి మిగిలిన 3 సంవత్సరాలలో రాబోయే అవకాశాలు, ఎదురుకున్న ఇబ్బందులు, చదరపు కేటాయింపు విధానం, లక్ష్యాల అమలు పరాన్ని బట్టి పథకం చేయడం మొదలయిన అంశాలను పరిశీలిస్తారు.

వచ్చే కొద్దివారాల్లో ఈ అధ్యయనం పూర్తికాగానే శ్రీ సుబ్రహ్మణ్యం రాష్ట్ర ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులతో చర్చలు ప్రారంభిస్తారు

అప్పటికిఎదురైన ఇబ్బందులతోనుగంపుతై ప్రణాళిక సంక్షిప్త నిపాదనలు చేస్తుంది. కేంద్రప్రభుత్వ పరిశీలనప్రతి. లోటుపాట్లు గుర్తించి సమగ్రాత్మకమైన నివేదిక అందచేస్తుంది

గుంటూరుకు మునిసిపల్ ఉన్నత అధికార కమిటీ రాక

గుంటూరు, జులై 4

గుంటూరు మున్సిపల్ ఉన్నతాధికార కమిటీవచ్చింది. శ్రీ సి. నరసింహం అధ్యక్షతనగల ఈ కమిటీలో మరో 7గురు సభ్యులు వున్నారు.

ఈ రోజుఉదయం మున్సిపల్ కౌన్సిలు కొంతమంది విడివిడిగా ఉన్నతాధికార కమిటిని కలుసుకొని మెమోరాండాలను అందచేశారు.

కమ్యూనిస్టు కౌన్సిలర్ శ్రీ కోట వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్ శ్రీ బందా కోటేశ్వరరావులు కూడా మెమోరాండాలను అందచేశారు.

సాయంత్రం ఈ కమిటీ, మునిసిపాలిటీ చైర్మన్ శ్రీ చేబోలు హనుమయ్యతోకలసి పట్టణంలోని కొన్ని ప్రాంతాలను, మునిసిపాలిటీ ఆధ్వర్యానగల పాఠశాలలను పరిశీలించింది

రేపు ఉదయం 9 జిల్లాలను సందర్శించిన మునిసిపల్ చైర్మన్ల సమావేశం జరగనున్నది

పెట్రోలు కు డబ్బు చెల్లించలేని దుస్థితి

పెట్రోలు లేకపోవడంతో పట్టణ మునిసిపాలిటీకి చెందిన 14 లారీలు మొన్న నిలిచిపోయాయి. పెట్రోలు బంకులకు పట్టణ మునిసిపాలిటీకి చెందిన పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంటు యింజనీరింగ్ డిపార్టుమెంటు దాదాపు 13 వేలు బకాయి పడివున్నట్లు అందువల్ల బంకుయజమాని పెట్రోలు పోయడానికి నిరాకరించినట్లు తెలుస్తున్నది.

ఈ 14 లారీలు పట్టణ పారిశుద్ధ్య కార్యక్రమాలకు వినియోగించేవి.

గిరిజన విద్యాభివృద్ధికి రు. 2.39 లక్షలు

పశ్చిమపట్నం జులై 3

పశ్చిమజిల్లాలోని ఎజెన్సీ ప్రాంతంలో ఒక అప్పర్ ప్రైమరీస్కూల్ రెండు ఆశ్రమ పాఠశాలలు, నాలు వాతమిక పాఠశాలలు, ఉపాధ్యాయుల నివాసాలకు నిమిత్తం, 2 లక్షల 39 వేల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది జిల్లాకలెక్టరు శ్రీ ఎస్.ఎన్ ఆరంట ఇటీవల ఇక్కడ తెలియజేశారు.

అరకు రోయ బాలికల వసతి గృహ నిర్మాణానికిగాను 17 వేల రూపాయలు కొక్కిరాయి ఆశ్రమ స్కూలు నిర్మాణానికి గాను 22 వేల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసినట్లుకూడా ఆయన తెల్పారు.

ఉత్పత్తుల పెరుగుదల

రక్షణ పరికరాల ఉత్పత్తి ఫ్యాక్టరీలలో

న్యూఢిల్లీ, జులై 4

రక్షణ పరికరాల ఉత్పత్తి ఫ్యాక్టరీలలో 1970-71 సంవత్సరంలో ఉత్పత్తి చేయబడిన వస్తువుల విలువ రు 121.6 కోట్లు వుంటుందని అంచనా వేయబడింది.

అయితేనేమి, మందు గుండు సామాగ్రి, వాహనాలు తయారు చేసే ఫ్యాక్టరీలలో ఉత్పత్తి విలువ 100 కోట్ల రూపాయలకు చేరుకుంది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 14 కోట్ల రూపాయలు ఎక్కువ పట్టలు ఇతర వస్తువులు తయారుచేసే ఫ్యాక్టరీలలో ఉత్పత్తి విలువ రు 20 కోట్లు వుంటుంది

బ్రహ్మపుత్ర వరదలు

షిల్లాంగ్, జులై 4

16 కొట్టకొట్టాలు మునుగుతున్న దారి వద్దాలవల (బ్రహ్మపుత్ర దాని పుపనదులు వరదలు వచ్చాయి వరదలవల్ల ఎల్లవు ప్రాంతాలలోని జనము, పశువులు మునిగి పోయాయని అధికార వార్తల ద్వారా తెలుస్తున్నది

ఎగువ అస్సాంలోని ఎల్లవు ప్రాంతాలలో పంటా కార్యక్రమాలు దెబ్బతిన్నాయని తెలుస్తున్నది

దిబ్రుగఢ్ పట్టణంలోని ఎల్లవు ప్రాంతాలలో మోకాటి లోతువరకు వరదనీరు వుంది. ప్రభుత్వ కార్యాలయాల అవరణలన్నీ వరదనీటితో నిండిపోయి వున్నాయి

యాహ్యాఖాన్ ప్రతిపాదనపై విమర్శ

పశ్చిమ జర్మనీ ఎం. పి.

కలకత్తా, జులై 3

తూర్పు బెంగాల్ సమస్యపై ఇటీవల జనరల్ యాహ్యాఖాన్ చేసిన ప్రతిపాదన ఆ సమస్యను పరిష్కరించడానికి అనువైనదిగా లేనట్లు తాను భావిస్తున్నానని పశ్చిమ జర్మనీ పార్లమెంటు సభ్యుడు డాక్టర్ జెయిన్ విగెన్‌స్టీన్ నేడిక్కడ పత్రికా సమావేశంలో అన్నారు.

తూర్పు బెంగాల్‌లోని ప్రజా ప్రతినిధులను అధికారాన్ని అప్పగించాలని తమదేశ ప్రజలు అభిప్రాయపడుతున్నారని ఆయన తెలిపారు.

అక్కడ ఇప్పుడు మార్చి ఎన్నికలు జరపవలసిన అవసరమేమిటో తమకు బోధపడడం లేదని పశ్చిమజర్మనీ పార్లమెంట్ సభ్యుడు అన్నారు.

భారత్‌లోని బంగ్లాదేశ్ శరణార్థులు తిరిగి వెళ్ళడానికి తగిన రాజకీయ పరిస్థితులను సృష్టించడం అన్నది అన్ని ప్రపంచదేశాలకు చెందిన బాధ్యతగని ఆయన అన్నారు.

రోజూ చేలాదిమంది శరణార్థులు ఎల్లవు బెంగాల్‌లోకి వస్తున్న దృశ్యాన్ని తాము కళ్లారా చూశామని కూడా ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వంపై కేరళ పత్తిడి

తిరువనంతపురం, జులై 3

కావేరి జలాలవాదకర్నాటక, కేరళ, మైసూరు తమిళనాడు మధ్యనున్న వివాదాన్ని అంతర్రాష్ట్ర జలాల వివాదం చట్టం క్రింద ఒక ట్రిబ్యూనల్‌కు నివేదించాలని కేరళ ప్రభుత్వం కేంద్రంపై పత్తిడి తెస్తుందని రాష్ట్రపర్యాటక మంత్రి శ్రీ టి. కె. దివాకరన్ నేడిక్కడ చెప్పారు

శ్రీ దివాకరన్ నేడిక్కడ ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ, చర్చలద్వారా ఈ వివాదంపై ఒక సామరస్య పూర్వక ఒప్పందం కుదుర్చుకోవాలని తమఅభిప్రాయమున్నదు. అయితే కేంద్ర అరిగేషన్ మంత్రి ఎటువంటి సహకారం తీసుకరాలేదని ఆయన అన్నారు. దీనిని ట్రిబ్యూనలకు నివేదించడం తప్ప వేరే మార్గంలేదని ఆయనన్నారు.

కావేరీ సమస్యపై చర్చలు

తమిళనాడు మంత్రులచే

న్యూఢిల్లీ, జులై 3

కావేరి నదీ జలాల సమస్యపై తమిళనాడు పరిశ్రమలమంత్రి శ్రీయస్. మాధవన్, పబ్లిక్ వర్క్సు శాఖమంత్రి, శ్రీ సాదిక్ పాషాలు యీ రోజు కేంద్ర ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ కె యల్. రావుతో సుదీర్ఘ చర్చలు జరిపారు.

వివాదాన్ని వెంటనే పరిష్కరించడవలసిందిగా శ్రీ కె. యల్ రావును వారు విజ్ఞప్తి చేశారు

మైసూరు శాసనసభ ఎన్నికలు పూర్తి అయ్యేవరకు నేదీ మాట్లాడుకుంటే వివాదాన్ని కేంద్రం ట్రిబ్యూనలకు నివేదించాలని వారు సూచించినట్లు తెలుస్తున్నది.

కావేరిపై ఎటువంటి కొత్త పథకాలు ప్రారంభించరాదని కేంద్రం మైసూరుకు తెలియచేయాలని శ్రీ రావును వారు కోరారు. అటువంటి పథకాలు ప్రారంభిస్తే పరిస్కారానికి అడ్డంకం ఏర్పడవచ్చునని పేర్కొన్నారు.

మూడు గంటలపాటు జరిగిన చర్చల అనంతరం విలేకరులకు వివరాలు తెలిపేందుకు వారు నిరాకరించారు.

ట్రిబ్యునల్ నివేదనకు పాటిల్ వ్యతిరేకత

బెంగుళూరు, జులై 3

కావేరీ-నదీజలాల సమస్యను ట్రిబ్యునల్‌కు నివేదించే కేంద్ర ప్రభుత్వ ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని మైసూరు సిండికేట్ అధ్యక్షులు శ్రీ వీరేంద్రపాటిల్ నేడిక్కడ అన్నారు.

ట్రిబ్యునల్ కు నివేదించిన మైసూరు ప్రయోజనాలను దెబ్బతీస్తుందని ఒకప్రకటన చేస్తూ శ్రీ పాటిల్ అన్నారు కావేరీసమస్యను ట్రిబ్యునల్‌కు నివేదించేందుకు తమిళనాడు నాయకులు కేంద్రంపై వత్తిడి చేస్తున్నారని వీర్కొన్నారు

రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా మాను వున్నప్పుడు తీసుకొన్న వైఖరిని గవర్నరు ఆమోదించారని అన్నారు.

ప్రధాన మంత్రితో కేరళ కాంగ్రెసు నాయకుల చర్చలు; 6 వ తేదీన

కొచ్చిన్, జులై 4

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నుండి పచ్చిన ఆదేశాలను పురస్కరించుకుని కేరళ ఎపిసి కాంగ్రెసు కమిటీ కార్యదర్శి శ్రీ ఎ కె ఆంటోని, లెజిస్లేచర్ పార్టి నాయకుడు శ్రీ కె. కరుణాకరన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ చాండీలు యీ నెల ఆరవ తేదీన ఢిల్లీ వెళతారు.

మాస్కోలో వైద్య చికిత్స పూర్తి చేయించుకుని తిరిగి వచ్చిన ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్ ఢిల్లీ వస్తున్నందువలన రాష్ట్ర కాంగ్రెసు నాయకులు ఢిల్లీ పర్యటనకు రాజకీయ ప్రాముఖ్యత వున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

కేరళ మంత్రి ఢిల్లీ పయనం

జులై 6 న

తిరువనంతపురం, జులై 3

కావేరీనదీ జలాల సమస్యపై కేంద్ర మంత్రులతో చర్చలు జరిపే నిమిత్తం కేరళ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ టి. కె దివాకరన్ జులై 6 న ఢిల్లీ వెళ్ళనున్నారు.

ఆయన మూడురోజులపాటు ఢిల్లీలో వుండి జులై 9 న ఇక్కడికి వస్తారు.

మద్రాసు పౌరుల సంతాపం

మద్రాసు, జులై 3

సోవియట్ వ్యోమగాముల మృతికి సంతాపం తెలిపేందుకు వందలాది మంది మద్రాసు పౌరులు సోవియట్ రాయబార కార్యాలయానికి వెళ్తున్నారు.

గురువారం నుండి రాయబార కార్యాలయంలో తెరచివున్న 'సంతాప పుస్తకం'లో వారు సంతకాలు చేసి వెళ్తున్నారు.

కార్యాలయంలోని కౌన్సిల్ జనరల్‌ను కలుసుకుని సంతాపం తెలిపిన ప్రముఖులలో తమిళనాడు కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ కళ్యాణ సుందరం, కమ్యూనిస్టు శాసన సభ్యుడు శ్రీ కె టి. కె తంగమణి, శ్రీ ఎ. కె. సుబ్బయ్యలు ఉన్నారు.

వందలమైళ్ల ప్రాంతంలో విముక్తిసేనల ఆధిపత్యం

పాక్ సైనిక కేంద్రాలపై గెరిల్లా దాడులు

షిల్లాంగ్, జులై 3

తూర్పు బెంగాల్ సరిహద్దు రాడుపూర్ కొన్నివందల మైళ్ళ ప్రాంతంలో విముక్తి సేన ఆధిపత్యం సంపాదించింది ఈ విముక్తి ప్రాంతంనుండి పాక్ సైనిక కేంద్రాలపై గెరిల్లాలు నిరంతరం దాడులు సాగిస్తున్నారు

త్యాం. మెహాయాం సరిహద్దుల ప్రక్కన తూర్పుబెంగాల్లో 620 మైళ్ళ పొడవునున్న ప్రాంతంలో పాకిస్తాన్ గస్తీ కేంద్రాలు ధ్వంసం చేయబడమో స్వాధీనమవడమో జరిగింది. ఈ ప్రాంతాల్లో విముక్తిసేన దాడికి తట్టుకోలేని పాక్ సైన్యం లోయలి ప్రాంతాలకు ఉపసంహరించుకోక తప్పలేదు

పాక్ సరిహద్దును బంద్ చేయాలని పాక్ సైన్యం చేసిన యత్నాలన్నీ భగ్నమైనాయి.

పాలకు ఉత్తర ప్రాంతంలోని మధుపూరి అడవుల్లో విముక్తిసేన స్థావరం ఏర్పరచుకుంది. అక్కడినుండి మైమెన్‌సింగ్ జిల్లా. టాంగెల్ తదితర ప్రాంతాలపై గెరిల్లాదాడులు ఉధృతంగా సాగిస్తున్నారు. ఇక్కడి ఇన్పుటికే 4 పోలీసు స్టేషన్లను స్వాధీనం చేసుకొన్నారు

గత 15 రోజుల్లో సిల్హెట్, మైమెన్‌సింగ్ జిల్లాల్లో గెరిల్లాల మెరుపుదాడుల సంఖ్య పెరిగింది.

రైలు, రోడ్డు వంతెనలను గణనీయమైన సంఖ్యలో పేల్చివేశారు అనేక మైళ్ళ పొడవున రైలు పట్టాలను పెరికివేశారు. అరు మోటారు లాంచీలను ముంచివేశారు. 20 కి పైగా సైనిక వాహనాలను ధ్వంసం చేశారు.

విముక్తిసేన పురోగమనంతో మైమెన్‌సింగ్ ఎజిలాస్ స్వాధీనమయ్యే అవకాశం కనిపించింది. ఇది చూచి కంగారు పడిన అధికార్లు మరిన్ని సైనిక దళాలను అక్కడికి రప్పించారు

విపరీతమయిన క్రమకు గురిపడుతున్న పాక్ సైనికులో నానాటికీ యుద్ధంలో ఆసక్తి సన్నగిల్లుతూండడం అధికార్లను ఆందోళన కలిగిస్తున్నది.

ఇక పౌర పరిపాలన వంటి దాన్నయితే పూర్తిగా ఎప్పుడో సైనికాధికార్లు నిలుపుచేయగా.

ఎక్కడ చూచినా ప్రభుత్వ కార్యాలయాలన్నీ నామమాత్రంగానే మిగిలాయి. ఇక్కడి నిల్వందికి జీతాలేదు.

యాహ్యాఖాన్ ఎన్నికలు జరిపిస్తానని ఇంగ్లాండ్‌లో పాక్ సైనికులు "మూడగ్గ" విధానాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. గ్రామాలు తగలబెట్టడం విద్యార్థుల్ని, గ్రామీణ ప్రజల్ని చంపడం. లూటీలు, మానభంగాలు నిత్యకృత్యాలే అయినాయి.

యుద్ధావసరాలకు బెంచీలు తవ్వడానికి గ్రామీణ ప్రజల్ని బలవంతగా వాడుకుంటున్నారు. ఇలాంటి కొన్ని పనులకు దేశద్రోహుల్ని కూడా వదలడంలేదు.

యాహ్యాఖాన్‌తో రాజీ ప్రశ్న లేదు

ముస్తాక్ అహ్మద్

లండన్, జులై 3

ఎంతో యాహ్యాఖాన్‌తో రాజీ పడే సమస్యే లేదని ఇంగ్లాండ్‌లో పాకిస్తాన్ ప్రతినిధి శ్రీ ముస్తాక్ అహ్మద్ స్పష్టీకరించారు.

కలకత్తాలో అయిన రాయబారి విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో యీ విషయం తెలిపారు. అవామీలీగ్ సంస్థావకుల్లో ముస్తాక్ అహ్మద్ ఒకడు జూన్ 28 న యాహ్యాఖాన్ రేడియో ప్రసంగానికి తమ ప్రభుత్వం చెవిదేమీ లేదన్నారు.

వర్షాకాలంలో తమకు విజయంరాగలదన్న విశ్వాసం ప్రకటించారాయన.

పారిశ్రామిక భద్రతా దళాల నియామకం

న్యూఢిల్లీ, జులై 3

ప్రభుత్వ రంగంలోని 13 సంస్థలలో కేంద్ర పారిశ్రామిక భద్రతా దళాలు వున్నాయి

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలను రక్షించే పేరుతో యీ సంఖ్యను 969 లో ఎక్కువ చేయటం జరిగింది. దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీలో ప్రథమంగా యీ దళాన్ని యమించారు

విజయవాడ రజకుల సహకార సొసైటీ జనరల్ బాడీ

విజయవాడ, జులై 1

విజయవాడ పట్టణ రజక జనసేవా కోఆపరేటివ్ సొసైటి జనరల్‌బాడీ సమావేశం ఇటీవల జరిగింది. శ్రీ గజ్జలకొండ నాగయ్య అధ్యక్షతనహరించారు.

సొసైటి అభివృద్ధి కార్యక్రమాలగూర్చి సహకార పద్ధతిపై లాండ్రీ ఏర్పాటుగురించి యీ సమావేశంలో చలువుపు ప్రసంగించారు.

1971.72 స

తిరుమల-తిరుపతి దేవస్థానంలో

కార్మికులకివ్వాల్సిన డబ్బుతో ట్రాన్స్‌పోర్టుఉద్యోగి పరారీ

(విశాలాంధ్ర విలేకరి)

తిరుపతి, జూలై 4

తిరుమల - తిరుపతి దేవస్థానం ట్రాన్స్‌పోర్టుశాఖలోని డిప్యూటీ మేనేజర్ శ్రీ ఆర్. రామకృష్ణ మే 5 న రవాణా కార్మికులకు చెల్లించవలసిన రు. 1235-33 తీసుకొని పరారయినట్లు దేవస్థానం ధర్మకర్తల సంఘ సమావేశంలో వెల్లడైంది.

ఈ విషయాన్ని ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ధర్మకర్తల సంఘం ముందుంచి అతనిపై తీసుకోవలసిన చర్యను నిర్ణయించాల్సిందిగా ప్రతిపాదించారు.

అతనిపై వెంటనే క్రిమినల్, సివిల్ చర్యలు తీసుకోవాలని ధర్మకర్తల సంఘం తీర్మానించింది.

దేవస్థానం ధర్మకర్తల సంఘ సమావేశం జూన్ 28, 29 తేదీలలో చైర్మన్ శ్రీ డి. రంగరాజు అధ్యక్షతన జరిగింది.

దేవస్థానం వారు అలిపిరినందు మూడవ బస్సు స్టాండు నిర్మించి, యాత్రికులకు ప్రత్యేక సౌకర్యం కలిగించేవారకు వివిధ స్టేషన్లనుండి తిరుమల కొండకు నేరుగా టిక్కెట్లు ఇవ్వవద్దని రైల్వేఅధికారులకు ధర్మకర్తల సంఘం విజ్ఞప్తి చేసింది.

ప్రస్తుతం దేవస్థానానికి చెందిన వివిధ రకాల బంగారం మొత్తం 1007 కేజీల రిజర్వ్ బ్యాంకులో దాచివుంచినట్లు దేవస్థానపు అధికారులు యీ సమావేశంలో వివరించారు.

హైదరాబాదునందు ప్రతిఏటా నిర్వహించబడుతున్న పార్శ్వామిక ప్రదర్శనలో తిరుపతి దేవస్థానం తరపున ఒక మండపం నిర్మానానికి రు. 45 వేలు మంజూరుచేస్తూ తీర్మానించారు.

దేవస్థానపురవాణాసిబ్బంది యూనిఫారం కుట్టుకూలికి రు. 12 వేలు యిచ్చేందుకు ఆమోదించారు. రవాణా సిబ్బందికి చలి దుస్తులు యిచ్చేందుకు తీర్మానించారు.

23 తరగతుల ఉద్యోగులకు స్టాఫ్ క్వార్టర్సు నిర్మించేందుకు రు. 81 090 ల అప్పును ధర్మకర్తల సంఘం ఆమోదించింది.

శ్రీ పురుషోత్తమరెడ్డిని దేవస్థానపు కంట్రాక్టర్లు జాబితానుండి తొలగించవలసిందిగా ఎగ్జిక్యూటివ్ అధికారి చేసిన ప్రతిపాదనను ఆమోదించారు.

11 బేలంట్, 10 జెండా బస్సులు కొనుగోలుకు కావలసిన మొత్తాన్ని సరఫరాచేశారు.

ప్రఖ్యాత దర్శక, నిర్మాత శ్రీ పి. పుల్లయ్య షష్టిపూర్తి సందర్భంగా ఆయనకు పూలదండలు వేస్తున్న శ్రీమతి కాంతకుమారి. కిరణ్‌జేకన్.

బంగ్లాదేశ్ ప్రజల యెడల సానుభూతి

పౌరిలి సమితి తీర్మానం

పౌరిలి, జూలై 4

బంగ్లాదేశ్ ప్రజలు ఎదుర్కొంటున్న కష్టనష్టాలకు సానుభూతి తెలుపుతూ ఒంగోలు జిల్లా పౌరిలి పంచాయతీ సమితి ఒక తీర్మానం ఆమోదించింది.

జూన్ నెల 22వ తేదీన జరిగిన పౌరిలిసమితి సర్వసభ్య సమావేశానికి అధ్యక్షులు శ్రీ కాకి రెడ్డి అధ్యక్షత వహించారు. కొందరు సమ్మెలు బంగ్లాదేశ్ సహాయ నిధికి రు. 50 విరాళం యిచ్చారు.

ప్రస్తుతం పౌరిలి సమితిలో కరువు పరిస్థితులు ఎదుర్కొనుటకు ఏర్పాటు చేసబడిన 14 ఉచిత ఆహార కేంద్రాలను, కరువు పనులను పంట తిరిగి చేతికి వచ్చే వరకు కొనసాగించవలసినదిగా జిల్లా కలెక్టర్ను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ సమావేశం ఒక తీర్మానం ఆమోదించింది.

వ్యవసాయానికి అవసరమైన విద్యుత్ రేట్లను పెంచిన యెడల వ్యవసాయాభివృద్ధికి దెబ్బ తగులుతుందని అందువలన కరెంటు రేట్లను పెంచకుండా తగ్గింపు రేట్లనే వుంచవలసినదిగా మరో తీర్మానంలో కోరారు.

ఒంగోలు జిల్లా రచయితల సంఘ కార్యవర్గం ఎన్నిక

ఒంగోలు, జూలై 2

ఒంగోలు జిల్లా రచయితల మహాసభ ఇటీవల ఒంగోలులో జరిగినప్పుడు క్రింది కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీ తల్లావజ్ఝల శివశంకరస్వామి గౌరవాధ్యక్షులుగా, శ్రీ భరతుల మూర్తిగారు కార్యదర్శి. శ్రీ కోట సుబ్రహ్మణ్యశాస్త్రి గౌరవ ఉపాధ్యక్షులుగా, శ్రీ దిరిశెల వెంకటరమణారెడ్డి అధ్యక్షులుగా, శ్రీ ఎం. వి ఎస్. శర్మ శ్రీ బ్రహ్మానందం రంగాచార్యులు ఉపాధ్యక్షులుగా, శ్రీ నాగాభైరవ కోటేశ్వరరావు కార్యదర్శిగా, శ్రీ ఈమని దయానంద, శ్రీమతి పవని నిర్మల ప్రభావతి సహాయ కార్యదర్శులుగా శ్రీ వీరేపల్లి వెంకటేశ్వర్లు కోశాధికారిగా ఎన్నికైనారు. శ్రీ పరుచూరి అశ్వనీకుమార్ శ్రీ ఎ. వి. సుబ్బారావు మరి 15 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. వైద్యానాథ వేమిశెట్టి ఇద్దరు సభ్యులు ఎన్నికైనారు. (వి. వి)

చెన్నూరు కళా నికేతన్ నాటికల పోటీల ఫలితాలు

చెన్నూరు, జూలై 4

నెల్లూరు జిల్లా, చెన్నూరు కళానికేతన్ వారు నిర్వహించిన నాటికల పోటీలు జూన్ నెల 11 12,13 తేదీలలో జరిగాయి.

ఈ సందర్భంగా శ్రీ కాళంగి నాథశాస్త్రి అధ్యక్షతన సభ జరిగింది. నిధి నలుగురు శ్రీ మక్కొనుల కృష్ణమూర్తి సభను ప్రారంభించారు. శ్రీ పూనాల నీలకంఠశాస్త్రి ప్రసంగించారు.

శ్రీ వరకవి కార్యదర్శి వివేదికను చదువుతారు.

జూన్ నెల 13వ తేదీన జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభకు శ్రీ ఎస్. దశరథరామిరెడ్డి అధ్యక్షత వహించారు.

జిల్లా మున్సిఫ్ శ్రీ కె. వి. రామమోహనరావు విశేషఅతిథి ఇరువురు అందజేశారు.

ఉత్తమ ప్రదర్శనగా విజేత అర్హత నెల్లూరు వారి 'భాష', ఉత్తమ ద్వితీయ ప్రదర్శనగా పద్మశ్రీ అవార్డు గ్రహీత పద్మశ్రీ ఎస్. దశరథరామిరెడ్డి అధ్యక్షత వహించారు.

ఉత్తమ నటులుగా భాష నాటికలో జాతీయ పురస్కారం శ్రీ ఎ ప్రకాశ్‌రావుకు, ఉత్తమ నటిగా 'భాష' నాటికలో చిట్టి పాత్రధారి జి కుమారి నిర్మల, ఉత్తమ హాస్యనటుడుగా 'తప్పెవిధి' నాటికలో వామనమూర్తి పాత్రధారి శ్రీ కె. కె రావు, ఉత్తమ సహాయనటులుగా తప్పెవిధిలో రంగారావు పాత్రధారి శ్రీ టి రామమూర్తి ఉత్తమ రచయితగా శ్రీ కె. గోవింద రావుకు బహుమతులు లభించాయి.

మరో 9 మందికి ప్రత్యేక బహుమతులివ్వబడ్డాయి.

దొంగనోట్ల ముఠా జిత్తులమారితనం

పెద్దాపురం, జూలై 4

పెద్దాపురం తాలూకా పండ్రేడు రామవరం కాపుకట్టులు శ్రీ ఎ సూర్యం, కె. పెద్ద. మరొకరు దొంగనోట్లు తయారుచేయడం ముఠాలో సంబంధాలు పెట్టుకొన్నారు. వారితో బేరాలు సాగించి రు. 5 వేలు మంచి నోట్లకు రు. 25,000 లు దొంగనోట్లు ఇచ్చునకు పరం కుదిరింది.

రాజమండ్రి నుండి జీపులో కొందరు పోలీసు డ్రెస్సు వేసుకొని ఒక దోపు కాపుకాయుచుండిరి. మరి కొంత మందిజూన్ నెల 16 వ తేదీ నల్లచెరువు సత్రం వద్దకు రాత్రి 12 గంటలకు రు. 5 వేలు తెచ్చి, శ్రీ సూర్యం వద్దకెళ్లారు, ముఠాకు యిచ్చారు. వెంటనే నకిలీ పోలీసు ముఠా వీరిని పట్టుకొనుటకు వచ్చి డబ్బు కాజేయ్యాలని ప్రయత్నించేసారు. కాని వీరునిజమైన పోలీసులకానిపోలీసులుగా ముఠా అని తెలిసిపోయింది. వెంటనే కొందరు కర్రలతో సిద్ధంగా వుండి తన్నుటకు పూనుకొనగా పుచ్చుకొన్న డబ్బు ఇచ్చివేసి, మళ్ళగట్ల వెంట పరుగులు తీశారు.

నకిలీ పోలీసులు వేసుకొనివచ్చిన 'జీపు' రంగం పేటలోనే విడిచి పెట్టి పారిపోయారు.

ఈ విధంగా ఇదివరకే ఒకరాని యొక్కడ జరిగినట్లు తెలుస్తున్నది. ప్రభుత్వం యిటువంటి ముఠాల మోసాలనుండి ప్రజలను కాపాడవలసినదిగా ప్రజలు కోరుతున్నారు.

గోపీకృష్ణకే 39 వ పాలిరక్తదాన

ఒంగోలు, జూలై 4

ప్రదేశ్ మెడికల్, ప్రజారోగ్యశాఖ డైరక్టర్ డాక్టర్ కె. రమేష్‌రాయ్ సమక్షంలో శ్రీ పెళ్ళకూరు గోపీకృష్ణ జూన్ నెల 22 న ఒంగోలు కేంద్ర ఆస్పత్రిలో కొత్తగా నెలకొల్పబడిన బ్లడ్ బ్యాంకులో 39 వ రక్తదానం చేశారు.

డాక్టర్ రమేష్‌రాయ్ శ్రీ గోపీకృష్ణ త్యాగాన్ని కొనియాడారు.

ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ కేంద్రం స్వాధీనానికై విజ్ఞప్తి

పారిశ్రామికాభివృద్ధి మంత్రికి శ్రీ యం. వి. భద్రం లేఖ

న్యూఢిల్లీ, జూలై 3

మచిలీపట్టణంలోని ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీని వెంటనే కేంద్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, సంక్షోభంలో వున్న కంపెనీని, సిబ్బందిని కాపాడవలసిందిగా కోరుతూ కేంద్ర పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ మొయినుల్‌హక్ చౌదరికి జూన్ 27 న తేదీన రాజ్యసభలోని కమ్యూనిస్టుపక్ష సభ్యులు శ్రీ ఎం. వి భద్రం ఒక లేఖ రాశారు

అందులో ఇంకా ఇలా తెలియజేశారు:

ఆంధ్ర సైంటిఫిక్ కంపెనీ దక్షిణభారతదేశ అవసరమైన అత్యంత అధునాతనమైన ఎరికారాలను ఉత్పత్తి చేస్తున్నదనుట మీకు తెలుసు. ఆ కంపెనీ పరిస్థితుల్లో పరిశీలన జరిపేందుకు పారిశ్రామికాభివృద్ధి చట్టం క్రింద మీరు ఒక కమిటీని నియమించారు. కమిటీ నివేదిక కూడా ఈపాటికి మీకు అందివుండుంటుంది అని భావిస్తున్నాం.

ఆ కంపెనీలో ఏర్పడిన సంక్షోభాన్ని ఎదుర్కొనడానికి మేనేజ్‌మెంటుకు ఉద్యోగులు ఎంతో సహకారం అందించారు. ప్రస్తుతం అక్కడి ఉద్యోగులు రు. 10,000 రు 15/- లు దాటుకుని జీతాలు పెరిగితే తమ సౌకర్యాలు తీసుకుంటున్నారు. ఈమధ్యనే దీర్ఘకాలం కొనసాగారు.

అందుచేత వెంటనే దైకంపెనీని స్వాధీనంచేసుకుని, పరిశీలించు, ఉద్యోగులను కాపాడవలసిందిగా కోరుతున్నాను.

వ్యవసాయ వస్తువులకు గిట్టుబాటు ధరలు

మార్కెటు అవశ్యకత

(4 వ పేజీ తరువాయి)

అన్ని వ్యవసాయ పంటలకు గిట్టుబాటైన ధరలు నిర్ణయించాలి. మధ్య దళారులు సుత్తకంపెనీలు, వడ్డీ వ్యాపారులు రైతులను కొనుగోలుదార్లను దోపిడీకుండా ముఖ్యమైన వ్యవసాయ పంటలు లాభ వ్యాపారాన్ని ప్రభుత్వం ఆధీనంలోకి పంట కొనుగోలుకు తగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. పంటను అవసరమయితే గోదాములలో నిల్వ చేసి, తనకు కావాల్సిన వాణిజ్య బ్యాంకుల నుండి పరపతి పొందే సౌకర్యాన్ని కలిగించాలి. పట్టణాలు పురుగులాంటి పంటకు స్థిరమైన విదేశీ మార్కెటును సంపాదించాలి. అర్థగత్తడ, ఉల్లిగడ్డ, ద్రాక్ష మొదలగు పంటలు నిల్వచేయుటానికి తగిన శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలి.

అన్ని మార్కెటు కేంద్రాలలోనూ ఆయా పంటలకు తగిన గోదాములు నిర్మించాలి. అన్ని మార్కెటు కేంద్రాలకు మూ వాణిజ్యబ్యాంకుల శాఖలు తెరచి, రైతాంగానికి పరపతి యిచ్చేటట్లు చూడటం అవసరం.

వ్యవసాయ పంటల ధరవరలను గురించి ఈనెల 11 నుంచి 14 వరకు విజయవాడ రాష్ట్రస్థాయిలో జరిగిన అఖిలభారత కిసాన్ కమిటీ సమావేశంలో చర్చించడం జరిగింది. రైతు సంఘాలు ధరవరల సమస్యపై తీవ్రమైన ఆందోళనచేసి, ప్రభుత్వం సకాలంలో కదలి పైన సూచించిన కనీస చర్యలను తీసుకొనేటట్లు చూడాలని ఆశించిందట్టం జరిగింది జిల్లా తాలూకా రైతు సంఘాలు, రైతు కూలీలు ఈ అదేశాన్ని పాటిస్తూ తీవ్రమైన ఆందోళనకు పూనుకొంటాయని ఆశిస్తాం.

'సదవగాహన కల్గించేట్లుగా లేదు

శ్రీవి.శ్రీరామమూర్తి విమర్శ

విజయవాడ, జూలై 4

ఉద్యోగుల కోర్కెలపై రాష్ట్ర మంత్రి మండలి చేసిన నిర్ణయాలు, ప్రభుత్వం తరపున చేయుచుండిన పత్రికా ప్రకటన స్వరూపం మరింతదెబ్బతినేటట్లుగానే, సదవగాహన కల్గించే ట్లుగానే లేదని, గిల్టిడోకోల్డ్ ప్రయత్నములో భాగంగా మాత్రమే వుందని ఆంధ్ర ప్రదేశ్ టీచర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. శ్రీరామమూర్తి ఒకప్రకటనలో విమర్శించారు.

ఆ ప్రకటనలో యింకా ఇలా వుంది:

దేవస్థానానికి తిరుమలకే పేరు వాడుకోవడం జరుగుతూవుంది. కనుక అట్టి వారిని శిక్షించవలసిందిగా పోలీసు అధికారులను కోరాము. ఈ విషయంలో ప్రజలు మోసపోవద్దు.

పెద్దబ్రహ్మదేవంలో నాటిక పోటీలు

పెద్దబ్రహ్మదేవం, జూలై 4

తూర్పు గోదావరిజిల్లా, కాకినాడ తాలూకా పెద బ్రహ్మదేవం గ్రామంలో ఆగస్టు 25 నుండి పెద్దెంబరు 1 వ తేదీవరకు స్థానిక యూత్ క్లబ్ వారి నవ్వుల వార్షిక నాటిక పోటీలు నిర్వహింపబడతాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ప్రాంతాల నాటక సమూహాలు యిందులో పాల్గొనవచ్చును.

ఉత్తమ ప్రదర్శనకు రు. 500 నగదు ద్వితీయ ఉత్తమ ప్రదర్శనకు రు. 250 బహుమతి చేసే రజత షీల్డు బహూకరించబడ్డాయి.

ఈ పోటీలలో పాల్గొనదలచిన వారు జూలై 25 వ తేదీలోగా శ్రీ యం వెళ్ళంరాజు కార్యదర్శి, పెద్దబ్రహ్మదేవంకు వ్రాసి దరఖాస్తులు పొందవచ్చును.

విజయవాడ టెలిగ్రాఫ్ రిక్రియేషన్ క్లబ్బు నూతన కార్యవర్గం

విజయవాడ, జూలై 4

విజయవాడ టెలిగ్రాఫ్ రిక్రియేషన్ క్లబ్బు వార్షిక సర్వసభ్య సమావేశం జూన్ నెల 27 వ తేదీన జరిగింది.

1971-74 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా శ్రీ పి. ఎస్. ఆర్. అంజనేయులు, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎల్. నరసింహం ప్రధాన కార్యదర్శిగా శ్రీ వి. నరసింహారావు. సంయుక్త కార్యదర్శిగా శ్రీ పి. ఎస్. ఆర్. ఎ. వి. ఆర్ శేషగిరిరావు, సహాయ కార్యదర్శులుగా శ్రీ సి. ఆర్. కృష్ణమూర్తి, శ్రీ కె. నారాయణరావు, కోశాధికారిగా శ్రీ ఎల్. సుబ్బారావు ఎన్నుకోబడ్డారు.

పరుచూరులో బాలాజీదాసు వర్గం ఓటమి

ఐ. ఎల్. టి. డి. వర్కుస్ కమిటీ ఎన్నికల్లో

పరుచూరు, జూలై 4

పరుచూరు ఐ. ఎల్. టి. డి. కంపెనీలో గత నెల 24 వ తేదీ వర్కర్స్ కమిటీ నియోజకవర్గాంటిస్ వలనో సంఘ వికి ఎన్నికలు జరిగాయి.

వర్కర్సు యూనియన్ అభ్యర్థులు శ్రీలు స్థానాలకు శ్రీమతులు గేరా సరోజిని, బోలా రాజమ్మ 62 ఓట్ల మెజారిటీతో ఫెడరేషన్ అభ్యర్థులను ఓడించారు. కంపెనీ లేబరు ఆఫీసరు శ్రీ యస్. వెంకటాద్రి యీ ఎన్నికలను నిర్వహించారు.

వర్కర్సు యూనియన్‌కు 507 ఓట్లు రాగా శ్రీ బాలాజీదాస్ (గూడు (ఫెడరేషన్) వారికి 447 ఓట్లు వచ్చాయి.

శ్రీ బాలాజీదాస్, శ్రీ అంబటి అంజనేయులు, శ్రీ శివాలపాటి అంజనేయులు, యీ ఎన్నికలలో యూనియన్ అభ్యర్థులను ఓడించుటకు అనేక రకాల అనీతి చర్యలను సాగించారు. చివరకు దౌర్జన్యం చేయాలని సమ్మెం చేశారు. కాని పరుచూరు ఐ. యస్. టి డి కంపెనీ కార్మికులు ఫెడరేషన్ వారి ఎత్తుగడలను చిత్తుచేసి ఎన్నికలతో వర్కర్సు యూనియన్ అభ్యర్థులను గెలిపించారు.

పొదిలి సమితిలో కరువు పనులు

కలెక్టర్‌చే పరిశీలన

పొదిలి, జూలై 4

ఒంగోలుజిల్లా పొదిలి సమితిలో యున్నపుడు తీవ్రంగా ఎర్పడిన కరువు పరిస్థితులను ఎదుర్కొనుటకును జిల్లాకలెక్టరు శ్రీ కె. ఉండ్రయ్య రెండు లక్షల రూపాయలు వివిధ పనులకు కేటాయించారు. రోడు వేయుటకు, చెరువుల, మరమ్మత్తులకు యీ మొత్తం కేటాయించబడింది.

గత నెల 24 వ తేదీ జిల్లాకలెక్టర్ సమితిలోని కెల్లంపల్లి, అయినాపల్లి గ్రామ పాలెం రోడ్లు పనులను, కాటూరివారి పాలెం చెరువు పనులను పర్యవేక్షించారు.

ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ వెంబడి ఒంగోలు సబ్ కలెక్టర్, మార్కాపురం, ఆర్. డి. ఓ. పొదిలిసమితి ప్రెసిడెంటు శ్రీ యస్. కాశిరెడ్డి తదితరులు వున్నారు.

గత నెల 25 వ తేదీ జిల్లా కలెక్టర్, కందుకూరులో ఆర్. డి. ఓ. పొదిలిలో శివపురంలో ఆహార కార్యక్రమం క్రింద నడుపబడుతున్న కేంద్రాన్ని, పెదారిక్లు, చిలారిక్లు, గ్రామాలలో నిర్వహిస్తున్న ఉచిత ఆహార కేంద్రాలను పరిశీలించారు.

ఆకివీడునుండి ఏలూరుకు ఆర్.టి.సి. బస్సు అవశ్యకత

ఆకివీడు, జూలై 4

ఆకివీడు పంచాయతీసమావేశం సర్పంచ్ శ్రీ వీరమల్లు రామకృష్ణారావు అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ జి. రామారావు ఆకివీడునుండి ఏలూరుకు ఆర్. టి. సి. బస్సు అవశ్యకతను గురించి సూచించగా సభ్యులంతా ఏకగ్రీవంగా ఆయన సూచనను ఆమోదించారు.

సర్పంచ్ శ్రీ వీరమల్లు రామకృష్ణారావు పత్రికలవారితో మాట్లాడుతూ జిల్లా ముఖ్య కేంద్రమైన ఏలూరు పట్టణం నుండి ఆర్. టి. సి. బస్సు యింతవరకు లేకపోవడం దురదృష్టకరమని. ఆర్ టి సి. ఉన్నతాధికారులు వెంటనే బస్సులేసే ఏర్పాటు చేయాలని కోరారు.

ఆకివీడు ప్రాంతంలో కంటి వ్యాధి

ఆకివీడు, జూలై 4

గత నెల రోజులుగా పశ్చిమగోదావరి కంటి వ్యాధి ఈ ప్రాంతంలో యిప్పుడు మరీ ఎక్కువగా వుంది. కళ్ళ ఎర్రగా తయారై, వాపిపోయి, కళ్ళ నుండి విపరీతంగా నీళ్ళు కారడం ఈ వ్యాధి లక్షణం.

పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సుకై విజ్ఞప్తి

రాజమండ్రి విద్యార్థి, యువజనసమాఖ్య తీర్మానం

రాజమండ్రి, జూలై 4

రాజమండ్రి ప్రభుత్వ కళాశాలలో యీ సంవత్సరం పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సును ప్రవేశపెట్టాలని ఆంధ్ర యూనివర్శిటీవారిని, ప్రభుత్వాన్ని కోరుతూ స్థానిక విద్యార్థి, యువజన సమాఖ్య సమావేశం తీర్మానం చేసింది.

ఈ సమావేశం గతనెల 26 వ తేదీన శ్రీ కొర్లి శంకరరావు అధ్యక్షతన జరిగింది.

రాజమండ్రి విద్యార్థి యువజనసమాఖ్యకు శ్రీ చిట్టూరి స్టాల్మీ బాబును కన్వీనరుగా ఎన్నుకున్నారు.

రాష్ట్ర కళాశాల విద్యార్థులకు కూడా క్యాంటీన్ సౌకర్యాలు కలుగజేయాలని, తదితర సమస్యలపై మరికొన్ని తీర్మానాలు చేశారు.

రేడియో

మంగళవారం జూలై 6

శక 1893 ★ ఆషాఢ 15

విజయవాడ

357.1 మీ. [840 కిలోహెర్జ్.]

ఉదయం : 6.00 సంగీతారంభం, భక్తి రసం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని. కృష్ణ కర్ణామృతం, కనకదాసు కీర్తనలు; 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి; 6.50 పొలంపనులు; 7.00 తె. వా: 7.15 లఘువిన్యాసం; 7.30 వాద్య బృందం; 7.45 సంగీత శిక్షణ. జూనియర్లకు; 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 చదలవాడ సత్యనారాయణ- వయోలిన్; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం : 11.45 ఉన్నత పాఠశాలలకు; 12.05 వాద్య బృందం; 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వనితా వాణి; 1.30 అం. వా: 1.40 పనిపిపంటలు; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన; 2.01 విరాళ సంగీతము; 2.10 హైస్కూళ్ళకు; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5.30 చదలవాడ సత్యనారాయణ-వయోలిన్; 5.55 స్థానిక ప్రకటనలు; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 పురాణ కాలక్షేపం; 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం; 6.30 కల్పలత; 7.00 తె. వా: 7.15 పంట నీడలు; 7.45 యువరాణి; 8.45 హిం. వా: 9.00 అం. వా: 9.15 సంగీత కచేరీ-హైదరాబాదు మంతిరేలే; 10.30 అం. వా: 10.35 జన గణమన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. [740 కిలోహెర్జ్]

ఉదయం : 6.00 వందేమాతరం; 6.10 భక్తిరంజని; 6.40 సూక్తిముక్తావళి; 6.50 స్తుతిమాల; 7.00 తె. వా: 7.15 ఎమ్. ఎస్. మహాదేవన్; 7.30 చిత్రసీమ; 7.45 భగవద్గీతను గురించి స్వామి చిన్మయానంద గారి ఉపన్యాసం; 8.00 హిం. వా: 8.15 అం. వా: 8.30 విజయవాడ వరకు; 9.00 వాతావరణ సూచన; ప్రసారసమాప్తి.

మధ్యాహ్నం: 11.45 ఉన్నత పాఠశాలలకు విద్యాసంబంధ పాఠం. 8 వ తరగతి; 12.05 చిత్రసీమ; 12.20 హిందీ పాఠం; 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 వనితావాణి (ఎ.రేలే.); 1.30 అం: వా: 1.40 చిత్రసీమ; 1.50 తె. వా. 2.00 వాతావరణసూచన, లలిత సంగీతం; 2.10 హైస్కూళ్ళకు; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5.30 హసన్ మహమ్మద్ స్వరమండల్; 6.55 ప్రసార విశేషాలు; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 ఉ. వా, (హైదరాబాద్, కడపటి మూత్రమే); 6.25 వ్యవసాయదారులకు వార్తాప్రసారం; 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి; 7.00 తె.వా: 7.15 వ్యవసాయం, గృహ నిర్వహణ; 7.30 ఎమ్ ఎస్. మహాదేవన్; 8.00 పరిణామక్రమం; 8.15 రేడియో న్యూస్‌రీల్; 8.30 విరాళ సంగీతం; 8.35 ఈ రోజు పార్లమెంటులో; 8.45 చిత్రసీమ; 9.00 అం. వా: 9.15 షేక్ హెస్సేన్ సాహెబ్ క్లారినెట్; 10.30 అం.వా: 10.35 వాతావరణ సూచన, జన గణమన, సమాప్తి.

హైదరాబాద్ - (బి)

217.4 మీ. [1380 కిలోహెర్జ్]

ఉదయం : 6.00 వందేమాతరం; 6.10 భక్తిసంగీత్; 6.35 హిం. వా: 6.40 అం: వా: 6.45 సుసంతా వట్నాయక్; 7.15 యువవాణి ఉర్దూలో కార్యక్రమం; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం : 2.00 హసన్ మహమ్మద్ కాష్టాతరంగ్; 2.10 ఉ. వా: 2.20 హసన్ మహమ్మద్. కాష్టాతరంగ్; 2.30 తీల కార్యక్రమం. (హిందీ); 3.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5.30 యువవాణి; 8.15 దక్షిణ్ సాహిత్య బౌర్ ఉర్దూ వికాస్; (వసంగం (హిందీ); 8.30 సుగం సంగీత్. 8.45 హిం. వా: 9.00 పర్మ్‌గానే; 9.15 ఉ. వా: 9.30 ఉర్దూలో కార్యక్రమం; 10.30 జన గణ మన - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ (900 కి.హె.)

పా॥ 5.30 నుండి రాత్రి 10.35 వరకు

విశాఖపట్నం

322.6 మీ॥ [930 కిలో హెర్జ్.]

పా॥ 5.30 నుండి రాత్రి 11.05 వరకు

మద్రాసు - (బి)

211.3 మీ. [1420 కిలోహెర్జ్.]

ఉదయం : 6.50 వందేమాతరం, మంగళధ్వని; 6.55 నేటి కార్యక్రమ వివరణ; 7.00 తె. వా: 7.15 సంగీతమంజరి; 7.30 వాద్య సంగీతం; 8.00 హిం: వా: 8.15 అం. వా, 8.30 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 1.00 పాశ్చాత్య సంగీతం. 1.30 అం. వా: 1.40 వాద్య గోష్ఠి 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం : 5.30 పాశ్చాత్యసంగీతం; 6.00 అం. వా: 6.05 కార్యక్రమ వివరణ; 6.30 భక్తిగీత రచనలు; 7.00 తె.వా: 7.15 ఇలయ భారతం; 8.15 రేడియో న్యూస్‌రీల్; 8.25 ఇతరప్రాంత సంగీతం; 8.35 ఈ రోజు పార్లమెంటులో; 8.45 హిం. వా: 9.00 అం వా: 9.15 స్పాట్ లైట్; 9.30 పాశ్చాత్య సంగీతం; (యువ సంపద); 10.00 పాశ్చాత్యసంగీతం; 11.00 వాతావరణ సూచన, జనగణమన - ప్రసార సమాప్తి.

బిమ్మం ఆసుపత్రి సూపర్నెంటు దుశ్చర్యలు

యూనియన్ నాయకుల అక్రమ బదలీ

బిమ్మం, జూలై 4

బిమ్మం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంటు తన అక్రమ చర్యలను కప్పిపుచ్చుకొనుటకు యూనియన్ నాయకులను బదలీచేసి తన విజయాన్ని కొనసాగించాలనే ప్రయత్నంలో వున్నాడు.

ఈ ఆసుపత్రిలో అనేక సంవత్సరాలుగా తమ విధులు సక్రమంగా నెరవేర్చుతున్న వని వారలపై పగబట్టి పనివారిలో వున్న ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకుతలపడుతున్నాడు.

రోగుల విషయంలో కూడా ఎంతో నిర్లక్ష్యం ప్రదర్శించడంజరుగుతూవుంది. సూపరింటెండెంట్ అక్రమంగా వారిని పోలీసో మందుకు బయటకు పంపిన టిటి పాలో కాపీకోసమో పత్రికల్లో ప్రచురించిన డిపార్టుమెంటు ఇరువైపులా ఎలాంటి చర్య తీసుకోలేదు. పైగా సూపరింటెండెంటుఇచ్చిన తప్పుడుసలహాపై ఆధారపడి వైద్యశాఖ డైరెక్టర్ యూనియన్ నాయకులను అక్రమంగా బదిలీచేస్తున్నారు.

దీర్ఘకాలంగా సాగిన సమ్మె తర్వాత ప్రభాతంగా నడుస్తున్న అస్పత్రి కార్యకలాపాలతో అంతరాయం కలిగించే విధంగా తిరిగి యూనియన్ నాయకులు శ్రీ కె. విద్యయ్య, జిల్లా యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ బయాంగార్లకు బదలీ ఉత్తర్వులు తెప్పించి వారికి గంటల్లోనే బయటకు పంపించాలనే సూపరింటెండెంటు క్షుద్ర బుద్ధికి పాల్పడినారికి అస్పత్రి ఉద్యోగులే తగిన సమాధానం చెప్పారు.

తమ నాయకుల బదిలీలను వెంటనే ఆపుచేయించాలని అస్పత్రి ఉద్యోగులు తిరిగి ఆందోళన సాగిస్తున్నారు. (వి. వి)

పారిశ్రామిక సంబంధాల బిల్లును ఉపసంహరించాలి

విజయవాడ, జూలై 4

కార్మిక సంఘం హక్కులను హరించే ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సంబంధాల బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ స్థానిక ఆంధ్రా సిమెంటు కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్ వార్షిక సర్వసభ్య సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశం జూన్ 28 వ తేదీన శ్రీ ఎస్.వి. సుబ్బరాజు అధ్యక్షతన జరిగింది.

కార్మిక మంత్రి అవలంబిస్తున్న వైఖరిని సభానవభ ఖండించింది.

ఇంగ్లాండ్ బోనస్‌ను బలవదస్తూ వారికి అన్నివిధాల సహాయ సహకారాలిచ్చిందిగా యీ సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

నూతన సంవత్సరానికి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా శ్రీ ఎస్. వి. సుబ్బరాజు, ఉపాధ్యక్షులుగా శ్రీ వై. సుబ్బారావు, డి. నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ వి. నరసింహారావు. సంయుక్త కార్యదర్శిగా శ్రీ పి. ఎస్. ఆర్. ఎ. వి. ఆర్ శేషగిరిరావు, సహాయ కార్యదర్శులుగా శ్రీ సి. ఆర్. కృష్ణమూర్తి, శ్రీ కె. నారాయణరావు, కోశాధికారిగా శ్రీ ఎల్. సుబ్బారావు ఎన్నుకోబడ్డారు.

విజయవాడ కలెక్టరేట్ కార్యాలయంలో పట్టణ ఆస్తులపై పరిమితి విధింపు కమిటీ

విశాలాంధ్ర

1971 జూలై 5 సోమవారం

మేకవన్నె పులులు

"భూసంస్కరణలను గురించి నాకు కొన్ని అభిప్రాయాలున్నాయి. కాని అవి చెప్ప వీలు లేదు"

అభిప్రాయ స్వేచ్ఛను వినియోగించుకునే అవకాశం లేకుండా ఇంతగా బాధపడుతున్న దెవరు? ఇంకెవరు మన రాష్ట్ర రెవెన్యూ మంత్రి తిమ్మారెడ్డిగారు.

పొన్నూరులో శ్రీ బుచ్చినాయుడు వర్ధంతి సభ సందర్భంగా ఇక పట్టలేక పై మాటలను తిమ్మారెడ్డిగారు కక్కివేశారు.

తిమ్మారెడ్డిగారి అభిప్రాయా లేవో మనకు తెలియనివి కావు.

భూసంస్కరణల మాటే గిట్టక స్వతంత్రపార్టీ సిద్ధాంత వారసత్వం వీరిది. ఆ పార్టీలో ఉంటే మంత్రిపదవుల అవకాశం లేదని గుర్తించి, కాంగ్రెసుపార్టీలో చేరి మంత్రి పదవిని నిర్వహిస్తున్న వారు.

ఎరువుల కుంభకోణంలో వీరికి జోక్యమున్నదని లోకం కోడై కూస్తున్నా పదవిని మాత్రం వీరు వదలరు. వదలమని చెప్పే దమ్ములు కాంగ్రెసు నాయకత్వానికి లేవు. ప్రభుత్వ ధనాన్ని స్వంత ధనంగా వాడుకొనడంలో వీరు సిద్ధహస్తులు. పశ్చిమగోదావరి జిల్లా బాపిరాజు గూడెంలో ప్రభుత్వ భూములను తమఇష్టులకు దఖలుపరచడంలోనూ, తిరుపతి దేవస్థానంఖర్చు కింద పద్దు రాయించి, తమ కుమార్తె వివాహానికి లక్షలు ఖర్చు పెట్టించటంలోనూ వీరికి ఎట్టి సంకోచాలు లేవు.

ఇట్టివారు రెవిన్యూ మంత్రిగా ఉండబట్టే మన రాష్ట్రంలో భూసంస్కరణలచట్టం బూటకంగా తయారైంది. గరిష్ఠ పరిమితిని కుటుంబ ప్రాతిపదికపైగాక వ్యక్తి ప్రాతిపదికపై నిర్ణయించి, ఒక్కొక్క వ్యక్తి మొదటితరగతిఐతే 27 ఎకరాలు, చివరి తరగతిఐతే 324 ఎకరాలు తన అధీనంలోఉంచుకునేందుకువీలుకలిగించబడ్డది. చెరుకు ఫ్యాక్టరీలని, పచ్చికబయళ్ళని, పండ్ల తోటలని, దేవస్థానం భూములని రకరకాల మినహాయింపులుయివ్వటం జరిగింది.

ఇందుకు వ్యతిరేకంగా ప్రజాసేకం, వామపక్ష పార్టీలు తీవ్ర ఆందోళన చేశాయి కేంద్రప్రభుత్వం సైతం, ఈ మినహాయింపులు రద్దుచేయాలని, గరిష్ఠ పరిమితి తగ్గించాలని పదే పదే విజ్ఞప్తులు చేసింది వీటన్నిటి ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం. దేవాదాయ ధర్మాదాయ భూములు, కాఫీ, తేయాకు వంటి తోటల విషయంలోనూ తప్ప మిగతా మినహాయింపులను తొలగించింది.

సహజంగానే తిమ్మారెడ్డిగారికి ఈమాత్రం సౌకర్యం రైతాంగానికి కలిగించటం కూడా ఇష్టంలేదు. కనుకనే తమ వ్యతిరేకతను పొన్నూరుసభలో వ్యక్తం చేశారు.

మన రాష్ట్రంలోని చట్టంలో కీలకమైన మార్పులు ఇంకా చేయవలసే ఉన్నది. వ్యక్తి ప్రాతిపదిక స్థానే కుటుంబ ప్రాతిపదిక, గరిష్ఠ పరిమితి మాగాణి ఐతే 15 నుండి 25 మెట్ట ఐతే 30 నుండి 50 ఎకరాలుగా నిర్ణయించటం, దేవస్థానం భూముల మినహాయింపు రద్దుచేయడం జరగవలసిఉంది

ఈ సంస్కరణలు జరగకుండా అడ్డుకునేందుకు రాష్ట్రంలోని భూస్వామ్యవర్గాలు చేయవలసినంతా చేస్తున్నాయి. వారి ప్రతినిధులుగా తిమ్మారెడ్డిలాంటివారు, మంత్రివర్గంలో తిష్ట వేసి, అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తున్నారు.

ఇలాంటి 'మేకవన్నె పులులను మంత్రివర్గంలో పెట్టుకుని తామేమో భూసంస్కరణలు అమలు జరుపుతామని, సాంఘిక న్యాయం సమకూరుస్తామని కాంగ్రెసు నాయకులు చెప్పే మాటలు ఎవరినీ మోసగించలేవు. కాంగ్రెసు నాయకత్వానికేమైనా చిత్తశుద్ధి ఉంటే శ్రీ తిమ్మారెడ్డి లాంటివారిని మంత్రి పదవినుండి బర్తరఫ్ చేయడం ప్రథమ కర్తవ్యం.

వ్యవసాయ వస్తువులకు గిట్టుబాటు ధరలు, స్థిరమైన మార్కెట్లు అవసరం

శ్రీ వై. వి. కృష్ణారావు

ఆరు గాలం రెక్కలు ముక్కలు చేసుకొని, ఎంతో పెట్టుబడిపెట్టి పండించిన పంటకు తీరా సరైన ధర లేకపోతే రైతు హతాశుడై పోతాడు. తన పంటకు గిట్టుబాటైన ధర ముట్టకపోతే రైతాంగంలో అధికోత్పత్తి చేయాలనే ఉత్సాహంగాని అధిక పెట్టుబడులు పెట్టి, అధిక రాబడి నిత్తనాలను, అధునాతన సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించి వ్యవసాయం సాగించాలనే ఎట్టుదలగాని వుండదు. అతివృష్టి, అనావృష్టి, తెగుళ్ళు, మొదలగు ప్రమాదాలకు తట్టుకొని నిలబడగల ఆర్థికశక్తి రైతాంగంలో కొరవడుతోంది.

వ్యవసాయ పంటలకు గిట్టుబాటైన ధరలు, స్థిరమైన మార్కెటు సౌకర్యాలు రైతు అధికోత్పత్తి చేయడానికిగాని, అసలు వ్యవసాయం కొనసాగించడానికిగాని అతి ముఖ్యమైన అంశాలు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించినట్లు ప్రకటనలు చేస్తున్నా, ఆచరణచూస్తే అట్టి అవగాహన చాలా పాక్షికమైనదని, వస్తు సమగ్రమైనది కాదని తేట తెల్లమవుతుంది.

అనేక వ్యవసాయ సరుకులకు ప్రభుత్వ "వ్యవసాయ ధరల కమిషన్" గిట్టుబాటైన ధరలు నిర్ణయించటం జరగలేదు. కొన్ని ఆహార పదార్థాలకు అదుకొనే ధరలనే పేరుతో కనిష్ఠ ధరలను నిర్ణయిస్తున్నారు. కొన్ని వాణిజ్య పంటలకు "ఫ్లోర్" ధరలను మాత్రం నిర్ణయిస్తున్నారు. మరికొన్నింటికి ఏ ధరలు నిర్ణయించడటంలేదు. ధర నిర్ణయం రైతుకు గిట్టుబాటైన ధరలు ముట్టజెప్పాలనే లక్ష్యంతో జరుగుటలేదు. ధరలు నిర్ణయించిన కొన్ని పంటల విషయంలో ఆ సరుకు అమ్ముకొనే సరైన మార్కెటింగ్ సౌకర్యాలు వున్నాయా, లేదా అనే విషయంగాని, కనీసం తాము నిర్ణయించిన ధర అయినా రైతుకు ముడుతున్నదా, లేదా అని చూడటంగాని, జరుగుటలేదు. పరిణామం మధ్య దళారుల దోపిడీ యథావిధిగా కొనసాగుతూనే వుంది. వ్యాపారసంబంధ ఉత్పత్తి రైతును ఒక జూదంగా తయారాయింది. ఒకనాడున్న ధర మరొక రోజు వుండదు. ఒక ఏడాది కొంత గిట్టుబాటుగా వుందని, అశపడి రైతు ఆ పంటను పండిస్తే, తీరా పంట చేతికొచ్చేటప్పటికి ధర అమాంతం పడిపోతుంది. పంట పండించిన రైతాంగం దిగాలు తీయడం జరుగుతోంది.

గుత్తకంపెనీల, చట్టా వ్యాపారుల నిలువుదోపిడీ

వ్యవసాయ పంటల మార్కెటు పైన, విదేశీవ్యాపారంపైన, ఈ నాటికి కొద్ది స్వదేశీ, విదేశ గుత్తకంపెనీలకున్న పట్టు చెక్కు చెదరలేదు. మధ్య దళారులు, చట్టా వ్యాపారులు, గుత్తకంపెనీలు, అటు ఉత్పత్తి దారులైన రైతాంగాన్ని, ఇటు కొనుగోలు దార్లను నిలువు దోపిడీచేసి, వందలు, వేల కోట్ల రూపాయల సార్జిస్తున్నారు.

కడపజిల్లాలో గత ఏడాది వసుపుకు క్వింటాల్‌కు రు. 300 లు దరవుంది. ఈ ధర అభిస్తుందనే ఆశలో రైతు పంట పండించాడు అదనంగా మరి కొంత ఎక్కువ విస్తీర్ణంలో కూడా ఈ పంట పండించడం వల్ల దాదాపు 25 రోజుల క్రితం జరిగిన కళాకాణి, చంద్రికాణి అనే యువతుల హత్యపై నిమ్మకు నీరెత్తినట్లు మిన్నకున్న పోలీసుల, ప్రభుత్వ వైఖరిని నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య ఒక ప్రకటనలో ఖండించారు.

ఈ హత్యమెనుక దాగివున్న రహస్యాన్ని వెంటనే బహిర్గతం చేసేందుకు గట్టిగా కృషిచేయాలని, బహిరంగ వివారణ జరిపించేందుకు ప్రజలు తీవ్ర ఆందోళన చేయాలని అయన విజ్ఞప్తి చేశారు.

అయన ప్రకటనలో యింకా యిలా వుంది.

ఇంతవరకు యీ దారుణ రహస్యాన్ని రవి పెట్టుటకు పోలీసులాయిమాత్రం శ్రద్ధతీసుకోలేదు. పత్రికలు, ప్రజల, ఆందోళనవల్ల ఇందుకారణిపేట పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు మనోహరం సస్పెండు చేయబడ్డాడు. అయినా యీ విషయంలో పూర్తి విజ్ఞాన్ని బయటకు లాగడానికి, నేరస్థులను శిక్షించడానికి పోలీసులాశగాని, ప్రభుత్వంగానీ చేయనున్నట్లు శ్రద్ధ మాత్రమూలేదు. కళాకాణి అస్థిపంజరం దొరకలేదని, చంద్రికాణి భౌతిక కాయ మింతవరకు కనుగొనబడలేదు. నేరస్థులను బయట పెట్టుటకు పోలీసులు జంకుతున్నారని ప్రజల్లో గాఢమైన అనుమానం ప్రబలివున్నది. కళాకాణి శవాన్ని జూన్ 7 న ఇందుకూరుపేట పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు మనోహరం పొదా దొరికిందట్లేదు. పోస్టుమార్టం జరిపించలేదు. హడావిడిగా పంచాయితీ జరిపించి పూడ్చిపెట్టించారు. శాసు డ్యూటీలో లేకుండా జూన్ 5, 6 తేదీలలో సెలవులో వున్నట్లు కథ అల్లి కబేళాలు. తనిపోయిన యువతులు తమవాని క్లెయిం చేసినట్లు చెప్పబడుతున్న సుబ్బారావు అను వ్యక్తిని అరెస్టు చేయలేదు. అసలు యీ సుబ్బారావు అను వ్యక్తిని మనోహరుపై సృష్టించినట్లు యిప్పటికే స్పష్టంగా తేలిపోయింది. మైసాడుమిల్ లో బాలెట్సుబంగారాబ్ మెన్‌ను నయితం యింగరపరచి అరెస్టు చేయలేదు. ఈ పోలీసు సబ్ యిన్‌స్పెక్టర్ మనోహరాన్ని అరెస్టుచేసి విజారణ కనుగొనుటకు ప్రయత్నిస్తే పూర్తి రహస్యం వెల్లడి కాగలదని ప్రజలు భావిస్తున్నారు. అయితే ఆ ప్రయత్నానికి పూనుకుంటే కొందరు పోలీసు వున్నతాధికార్లకు, పెద్ద భూస్వాముల విద్దలకు యీ హత్యలకు గల సంబంధం బయట పడుతుందని పోలీసులు ఆ పర్యకు పూనుకోలేదని జనవాక్యంగావున్నది. ఏమయినప్పటికి యింతటి దారుణ హత్య యిటీవల కాలంలోయెన్నడూ జరగలేదు.

చిరుతానూరు రైల్వే స్టేషన్ ప్రారంభం

తిరుపతి, జూలై 4

తిరుపతికి 2 మైళ్ళ దూరంలో తిరుపతి రేణిగుంట రైల్వే స్టేషన్ల మధ్య నూతనంగా నిర్మించిన చిరుతానూరు రైల్వే స్టేషన్‌కు ఈ నెల 27 వ తేదీ శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రారంభోత్సవం చేశారు.

దక్షిణ రైల్వే సూపరింటెండెంటు శ్రీ వేంకటరామన్ వ్రసంగిస్తూ ప్రస్తుతానికి ఒక మీటర్‌గేజ్ ప్యాసింజరు, ఒక బ్రాడ్ గేజ్ ప్యాసింజరు యీ స్టేషనులో నిలుస్తాయని చెప్పారు.

అక్టోబరు నుంచి మరొక ప్యాసింజరు కూడా నిలుచుటకు తగు సర్దుబాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

ఈ రైలు స్టేషన్ వలన శ్రీ వేంకటాచలపతి నూలు మిల్లు కార్మికులు సుమారు 700 మంది, మోపెడ్ స్కూటర్ ఫ్యాక్టరీ కార్మికులు 200 మంది, రెడ్‌హిల్స్ రోడ్ అవరేటేవ్ కాలనీ యందు కాపురమున్న 100 కుటుంబాలకు, రెండుమైళ్ళ దూరంలో వున్న రెండు మూడు చిన్న పల్లెలకు యీ స్టేషన్ బాగా ఉపయోగపడుతుంది

మెదక్‌జిల్లా సెంట్రల్ బ్యాంకు సిబ్బంది సంఘ సమావేశం

సంగారెడ్డి, జూలై 4

మెదక్ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఉద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం జూన్ నెల 20వ తేదీ ఇక్కడ జరిగింది. శ్రీ లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ వై. బలరాం నివేదిక సమర్పించారు. శ్రీ పి. ఈశ్వరయ్య (కోశాధికారి) జమాఖర్చుల వివరాలను చదివి వినిపించారు.

1971-72 సంవత్సరానికి క్రింది కార్యవర్గం ఎన్నికైనది.

కె. లక్ష్మీనారాయణ అధ్యక్షులుగా, శ్రీ జి. రాములు ఉపాధ్యక్షులుగా, శ్రీ వై. బలరాం కార్యదర్శిగా, శ్రీ కె. సదానందం ఉపకార్యదర్శిగా, శ్రీ ఎ. ఈశ్వరయ్య కోశాధికారిగా ఎన్నికైనారు.

బందరు మున్సిపాల్టీలో అవినీతి అక్రమ చర్యలు

(విశాలాంధ్ర విలేకరి)

బందరు, జూలై 4

బందరు మున్సిపాల్టీలో బందగొండి విధానం, బంధుప్రీతి, పక్షపాతం రోజురోజుకూ మితిమీరి పోతున్నది.

రాజర్షిపేట నెంబరులో బందరు కోటకు వెళ్ళే రోడ్డుమీద రోడ్డు అక్రమించిన బంగారు వ్యాపారి శ్రీ వెంకటేశ్వరరావు ప్లాను కూడా సక్రమంగా సమర్పించకుండా ఒక మేడ నిర్మించాడు. మున్సిపల్ స్థలం అక్రమించడమేగాక యీ మేడ నిర్మాణం వలన రాకపోకలకు కూడా చాలా ఆటంకం కలుగుతున్నది.

ప్రభుత్వోద్యోగులు సమ్మె చేస్తున్న కాలములో మున్సిపల్ అధికారులను, మున్సిపాల్టీలో అధికారపార్టీని ఈవ్యక్తి లొంబరచుకొని పెద్ద మొత్తంగా డబ్బు ఇచ్చి భవనం త్వరగా నిర్మించినట్లు తెలుస్తూంది.

బస్సుస్టాండు వద్ద శ్రీ గోవిందరావు అనే ఒక పెద్ద హోటలీ యజమాని రోడ్డు అక్రమించి ఒక పెద్ద భవనం నిర్మించాడు. ఈ భవనం నిర్మాణంలో కూడా టౌన్ ప్లానింగు నిబంధనలు అమలు జరుపలేదు. వీరు అధికారపార్టీకిముడుపులుచెల్లించినట్లు తెలుస్తూంది.

పేటల లోపల మూలమూల గుడిసెలు వేసుకుంటూవుంటే కేసులు పెట్టే టౌన్ ప్లానింగు డిపార్టుమెంటు యీ సంపన్నులపై ఏంచేస్తున్నట్లు? ఈ విషయంలో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

నిర్మించే రోడ్లలో కంకర చాలా తక్కువ వేస్తున్నట్లు చెప్పబడుతున్నది. ఇంజనీరును, సూపర్ వైజర్లను బదిలీ చేయకుండా యక్కడే వుంచేందుకు అధికారపార్టీ ఎప్పటికప్పుడు తన ఎలుకబడిని ఉపయోగించుకుంటున్నది.

ఈ మధ్య పెద్దబజారులో చేపలమార్కెట్టు లోనికి వెళ్ళే బజారులో మున్సిపాల్టీ వారు కట్టించిన గేటు యస్. బీడీవారి లారీ వెళ్లగా పడిపోయింది. విద్యుత్ శాఖలో పనిచేయు ఒక వుద్యోగి మృతిచెందాడు. ఇరువురికి గాయాలు తగిలాయి. ఈ గేటు నిర్మాణం పునాది పట్టిలలుసులో లోతు త్రవ్వకుండా పైపైననే కట్టినారు. దిమ్మలలో ఇనుప చువ్వలులేవు.

ఈ గేటు కట్టిన కంట్రాక్టరు, ఎస్టిమేషన్స్ తయారుచేసి కట్టించిన ఇంజనీరు ఇరువురూ యిందుకు దాయ్యులు.

మున్సిపల్ పరిపాలనపై ప్రభుత్వం ఒక ఉన్నతాధికారులచే కమిటీ వేయించి విచారణ జరిపించాలని కమ్యూనిస్టు నాయకులు శ్రీ యం. శ్రీహరిరావు కోరుతున్నారు.

నెల్లూరులో యువతుల హత్యపై

పోలీసుల మౌనంలోని అంతర్యం ఏమిటి?

బహిరంగ విచారణ జరిపించాలని నెలూరు జిల్లాకమ్యూనిసుసమితి కార్యదర్శిడిమాండ్

నెల్లూరు, జూలై 4

నెల్లూరు పటణంలో 25 రోజుల క్రితం జరిగిన కళాకాణి, చంద్రికాణి అనే యువతుల హత్యపై నిమ్మకు నీరెత్తినట్లు మిన్నకున్న పోలీసుల, ప్రభుత్వ వైఖరిని నెల్లూరు జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ పి. రామకోటయ్య ఒక ప్రకటనలో ఖండించారు.

ఈ హత్యమెనుక దాగివున్న రహస్యాన్ని వెంటనే బహిర్గతం చేసేందుకు గట్టిగా కృషిచేయాలని, బహిరంగ వివారణ జరిపించేందుకు ప్రజలు తీవ్ర ఆందోళన చేయాలని అయన విజ్ఞప్తి చేశారు.

అయన ప్రకటనలో యింకా యిలా వుంది.

ఇంతవరకు యీ దారుణ రహస్యాన్ని రవి పెట్టుటకు పోలీసులాయిమాత్రం శ్రద్ధతీసుకోలేదు. పత్రికలు, ప్రజల, ఆందోళనవల్ల ఇందుకారణిపేట పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు మనోహరం సస్పెండు చేయబడ్డాడు. అయినా యీ విషయంలో పూర్తి విజ్ఞాన్ని బయటకు లాగడానికి, నేరస్థులను శిక్షించడానికి పోలీసులాశగాని, ప్రభుత్వంగానీ చేయనున్నట్లు శ్రద్ధ మాత్రమూలేదు. కళాకాణి అస్థిపంజరం దొరకలేదని, చంద్రికాణి భౌతిక కాయ మింతవరకు కనుగొనబడలేదు. నేరస్థులను బయట పెట్టుటకు పోలీసులు జంకుతున్నారని ప్రజల్లో గాఢమైన అనుమానం ప్రబలివున్నది. కళాకాణి శవాన్ని జూన్ 7 న ఇందుకూరుపేట పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు మనోహరం పొదా దొరికిందట్లేదు. పోస్టుమార్టం జరిపించలేదు. హడావిడిగా పంచాయితీ జరిపించి పూడ్చిపెట్టించారు. శాసు డ్యూటీలో లేకుండా జూన్ 5, 6 తేదీలలో సెలవులో వున్నట్లు కథ అల్లి కబేళాలు. తనిపోయిన యువతులు తమవాని క్లెయిం చేసినట్లు చెప్పబడుతున్న సుబ్బారావు అను వ్యక్తిని అరెస్టు చేయలేదు. అసలు యీ సుబ్బారావు అను వ్యక్తిని మనోహరుపై సృష్టించినట్లు యిప్పటికే స్పష్టంగా తేలిపోయింది. మైసాడుమిల్ లో బాలెట్సుబంగారాబ్ మెన్‌ను నయితం యింగరపరచి అరెస్టు చేయలేదు. ఈ పోలీసు సబ్ యిన్‌స్పెక్టర్ మనోహరాన్ని అరెస్టుచేసి విజారణ కనుగొనుటకు ప్రయత్నిస్తే పూర్తి రహస్యం వెల్లడి కాగలదని ప్రజలు భావిస్తున్నారు. అయితే ఆ ప్రయత్నానికి పూనుకుంటే కొందరు పోలీసు వున్నతాధికార్లకు, పెద్ద భూస్వాముల విద్దలకు యీ హత్యలకు గల సంబంధం బయట పడుతుందని పోలీసులు ఆ పర్యకు పూనుకోలేదని జనవాక్యంగావున్నది. ఏమయినప్పటికి యింతటి దారుణ హత్య యిటీవల కాలంలోయెన్నడూ జరగలేదు.

భూస్వామి కొమ్ము కాస్తున్న గ్రామాధికార్లు

—కొడవలి గ్రామంలో

పిఠాపురం, జూలై 1

తూర్పు గోదావరిజిల్లా పిఠాపురంతాలూకా కొడవలి గ్రామానికి చెందిన చెరువు గర్భంలోని తుమ్మచెట్లను 1400 ఎకరాల భూమిగల భూస్వామి శ్రీ కొయ్య చెల్లయ్య గ్రామాధికారులను లొబర్చుకొని కొట్టి వేసుకొంటున్నట్లు తెలియవచ్చింది. పోరంబోకులోని కాటి యాను కూడా కొట్టి వేస్తున్నట్లు తెలుస్తున్నది.

ఎన్నో ఏళ్ళుగా పేద వ్యవసాయకార్మికులు సాగుచేసుకొంటున్న బంజరు భూములలో కూడా కాటియాసును సాగుదాన్లు కొట్టుకో నివ్వకుండా గ్రామాధికార్లు అడ్డుపడుతూ భూస్వామి కొమ్ముకాస్తున్నారు.

ఈ భూస్వామి గ్రామ వ్యవసాయ కార్మికులపై కక్షతో నివిలా దాదాలు వేసి కోర్టుకుపట్టుగా తిప్పుతున్నారు. చెరువు గర్భంలో తాను నరికి వేయించుకున్న తుమ్మచెట్లను వ్యవసాయ కార్మికులే కొట్టివేసినట్లు కేసులు బనాయిస్తున్నారు.

ఈ విషయమై భూస్వామిపై తగిన చర్య తీసుకోవలసిందిగా కోరుతూ కాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ మొగిలి సూర్యారావు, తాలూకా వ్యవసాయకార్మిక సంఘ సహాయ కార్యదర్శి శ్రీ ధర్మానందరావు, కొడవలి గ్రామ వ్యవసాయకార్మిక సంఘ కార్యదర్శి శ్రీ పాలిక కామరాజు డిప్యూటీ తహశీల్దారుకు మెమొరాండం యిచ్చారు.

విచారణ జరిపి న్యాయం చేస్తానని ఆయన హామీ యిచ్చారు.

అధ్వాన్నంగా తయారైన తిరువూరు-రాజవరం రోడ్డు

సత్వరమరమ్మతులకై డిమాండ్

తిరువూరు, జూలై 1

తిరువూరు - రాజవరం రోడ్డు యిటీవల కురిసిన వర్షాల వల్ల గండ్లు పడి, మోకాలు లోతుగుంటలతో మరింత అధ్వాన్నంగా తయారైంది.

గత 5 సంవత్సరాలుగా ఈ రోడ్డు అధ్వాన్నస్థితిని ప్రభుత్వానికి, జిల్లా పరిషత్ అధికారుల దృష్టికి తెచ్చినప్పటికీ నిష్ప్రయోజనమైంది.

గత సంవత్సరం నవంబరులో ఆర్. టి. సి. కార్మికులు విసుగెత్తి ఆ రూట్‌లో బస్సులు నిలుపుచేసి ప్రయాణీకుల సౌకర్యం కొసం తిరువూరు, నల్లాడ, వైరాలమీదుగా బస్సు సర్వీసులు నుపలించాయి. చివరకు రాజకీయ పక్షాల వత్తిడికి తిరువూరు ఉప ఎన్నిక దృష్ట్యా తిరిగి ఆ రూట్‌లో అనేక ప్రయాసల కార్పి సర్వీసులు కొనసాగించాయి. కాని రోడ్డు మరింత అధ్వాన్న స్థితికి చేరుకున్నది.

ఈ రోడ్డు జిల్లా పరిషత్‌నుండి పబ్లిక్ వర్క్స్‌శాఖకు బదిలీ చేయబడి సంవత్సరం గడిచింది. కానీ వారిచేతనుపుకి రోడ్డు బదిలీ చేసుకోవటంతో ఏర్పడిన సాంకేతిక వివాదం కారణంగా అటు పరిషత్‌వారుగానీ, యిటు పి.డబ్ల్యు.డి.వారుగానీ ఈ రోడ్డు మరమ్మతులకు పూనుకునే ఆశలేదు.

బస్సు ఈరూట్‌కువస్తే గమ్యంచేరి తిరిగి డిపోకు జేరుతుందనే ఆశగాని, నమ్మకంగాని లేదు. దీనివల్ల కార్పొరేషన్‌కు గణనీయమైన నష్టం సంభవించిందికూడా.

అరిక వర్షాల వల్ల తిరిగి ఈ రూట్‌లో ఆర్. టి. సి. బస్సుసర్వీసులు నిలుపుచేయవలసిన పరిస్థితి ఎర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా పరిషత్‌కు, పి. డబ్ల్యు. డి. వారికి మధ్య ఎర్పడిన వివాదాన్ని పరిష్కరించి సత్వరం అత్యవసర మరమ్మత్తులకు పూనుకోవలసిందిగా ఎ. పి. ఎస్. ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ కృష్ణా బ్రాంచి సహాయకార్యదర్శి శ్రీ ఎ. వెంకయ్య ఒకప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

మంగళగిరి ప్రాంతీయ నాయీబ్రాహ్మణుల సంఘ సమావేశం

మంగళగిరి, జూలై 2

మంగళగిరి ప్రాంతీయ నాయీ బ్రాహ్మణ క్షౌర వృత్తిదార్ల, వాయిద్య కళాకారుల సంయుక్త సమావేశం జూన్ 21 వ తేదీన ఇక్కడ జరిగింది. డాక్టర్ అడ్డేపల్లి వీరరాపు మయ్య అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు శ్రీయుతులు దాలిపర్తి శేషయ్య, శ్రీ పకుర్తి రాజారావు ప్రసంగించారు.

శ్రీ అడ్డేపల్లి ఏడుకొండలు, శ్రీ మున్నంగి సుబ్బారావు స్థానిక నాయీ బ్రాహ్మణుల సమస్యల గురించి మాట్లాడారు.

జిల్లా స్థాయిలో కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేయాలని. యీ సొసైటీద్వారా నాయీ బ్రాహ్మణులకు వృత్తి పరికరాలు వాయిద్యకారులు పరికరాలు యిప్పించేందుకు కృషి చేయాలని యీ సమావేశం తీర్మానించింది.

యి 28 వేల ఆదాయం వచ్చే ప్రతి దేవాలయం, మంగళ వాయిద్య బృందాన్ని ఏర్పాటు చేయాలనే, ప్రభుత్వ తీర్మానాన్ని సమావేశం హర్షించింది.

ప్రముఖ నాదస్వర కళాకారుల సంగీత కచ్చేరీతో సమావేశం ముగిసింది.

వీరనాయకంపాలెంలో కుట్టుమిషన్ కేంద్రం

మంగళగిరి, జూలై 2

మంగళగిరి సమితిలోని చేకూరు శివారు వీరనాయకపాలెంలో మహిళలకు బట్టిక కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా సమితి బి. డి. వో. శ్రీ మోహనరావు ప్రభుత్వం పేదలకు చేస్తున్న సహాయ కార్యక్రమాలను గురించి వివరించారు.

శ్రీ సంక్షేమాధికారిణి కుమారి టి. ఆర్. శకుంతల ఎస్.సి. [illegible] శ్రీ [illegible] గురించి మాట్లాడారు.

గాజులదిన్నె ప్రాజెక్టుకు రు. 96 లక్షలు అంచనా

లోక్‌సభలో శ్రీ ఈశ్వరరెడ్డి ప్రశ్నకు మంత్రి సమాధానం

న్యూఢిల్లీ, జూలై 3

కర్నూలు జిల్లాలోని గాజులదిన్నె ప్రాజెక్టుకు రు. 96.36 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేసినట్లు యీప్రాజెక్టువల్ల సుమారు 12,500 ఎకరాలకు నీటిపారుదల సౌకర్యాలు కలుగుతాయనీ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రణాళికలో దీన్ని చేర్చవచ్చునని లోక్‌సభ కమ్యూనిస్టు పక్ష సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి ప్రశ్నకు డిప్యూటీ ఇరిగేషన్ మంత్రి తెలిపారు. దట్టు ప్రణాళికాంతానికి ఈ పథకం పూర్తి అవుతుందనీ తెలిపారు.

నాగార్జునసాగర్ డామ్ ఇది వరకే పూర్తి అయిందనీ, అయితే సుమారు రు. 9.66 లక్షల ఎకరాల భూమికి ఇరిగేషన్ సౌకర్యాలు కల్గించే కాలువల నిర్మాణంలో కొంత భాగం పూర్తి అయిందనీ మరో ప్రశ్నకు సమాధానం చెప్పారు.

నాల్గవ ప్రణాళికాంతానికి సాగర్ కాలువలద్వారా సుమారు 20.54 లక్షల ఎకరాల భూమికి ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించేందుకు వీలుగా, కాలువల విస్తరణ కార్యక్రమం పూర్తి చెయ్యబడుతుందనీ మంత్రి చెప్పారు.

1960 లో నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు రు 91.12 కోట్లు అంచనాను ప్రణాళికా సంఘం ఆమోదించింది. 1969 జూన్‌లో ప్రణాళికా సంఘం రు. 169.64 కోట్లకు ఆ అంచనాను పునర్నిర్ణయించింది. అంచనాలను తిరిగి నిర్ణయించే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనలో వున్నట్లు తెలుస్తోంది.

1971 మార్చి 31 వ తేదీ వరకు అయిన ప్రాజెక్టు వ్యయం రు. 168.28 కోట్లు అని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ సహాయంలో భాగంగా 1969 మార్చి వరకు ప్రాజెక్టు నిర్మాణానికి రుణాలను ప్రత్యేకంగా విడుదల చెయ్యడం జరిగింది.

1955 నుండి 1958 మార్చి 31 వరకు 4½ శాతం, తర్వాత 3 శాతం వడ్డీ వసూలు చేయబడుతూందని అన్నారు.

తుంగభద్ర ఎగువకాలువ పథకం

1967 జనవరిలో తుంగభద్ర ఎగువకాలువ పథకాన్ని (రెండవదశ)కి ప్రణాళికా సంఘం రు. 11.89 కోట్లు అంచనాలను ఆమోదించింది. ఆ పథకానికి పునర్నిర్ణయించ బడిన వ్యయం రు. 16 కోట్లు అని రాష్ట్ర ప్రభుత్వం నుండి తెలియవస్తోంది. ఇంత వరకు పునర్నిర్ణయించిన అంచనాలను రాష్ట్ర ప్రభుత్వం పంపలేదు.

రాష్ట్ర పథకాలలోను పెట్టుబడులలోను భాగంగా వార్షిక ప్రణాళికలకు అనుగుణంగా ఇరిగేషన్ ప్రాజెక్టులను రూపొందించవలసివుంది. ఈ ప్రాజెక్టులకురాష్ట్రప్రభుత్వం 1968-69 వరకు రు. 218.96 లక్షలు, 1969-70లో రు.182.35 లక్షలు 1970-71లో రు. 196.84 లక్షలు పెట్టుబడి పెట్టింది. 1971-72 సంవత్సరానికి రు 200 లక్షలు ప్రతిపాదించబడిందని మంత్రి చెప్పారు.

మంగళగిరి ప్రాంతీయ నాయీబ్రాహ్మణుల సంఘ సమావేశం

మంగళగిరి, జూలై 2

మంగళగిరి ప్రాంతీయ నాయీ బ్రాహ్మణ క్షౌర వృత్తిదార్ల, వాయిద్య కళాకారుల సంయుక్త సమావేశం జూన్ 21 వ తేదీన ఇక్కడ జరిగింది. డాక్టర్ అడ్డేపల్లి వీరరాపు మయ్య అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు శ్రీయుతులు దాలిపర్తి శేషయ్య, శ్రీ పకుర్తి రాజారావు ప్రసంగించారు.

శ్రీ అడ్డేపల్లి ఏడుకొండలు, శ్రీ మున్నంగి సుబ్బారావు స్థానిక నాయీ బ్రాహ్మణుల సమస్యల గురించి మాట్లాడారు.

జిల్లా స్థాయిలో కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేయాలని. యీ సొసైటీద్వారా నాయీ బ్రాహ్మణులకు వృత్తి పరికరాలు వాయిద్యకారులు పరికరాలు యిప్పించేందుకు కృషి చేయాలని యీ సమావేశం తీర్మానించింది.

యి 28 వేల ఆదాయం వచ్చే ప్రతి దేవాలయం, మంగళ వాయిద్య బృందాన్ని ఏర్పాటు చేయాలనే, ప్రభుత్వ తీర్మానాన్ని సమావేశం హర్షించింది.

ప్రముఖ నాదస్వర కళాకారుల సంగీత కచ్చేరీతో సమావేశం ముగిసింది.

వీరనాయకంపాలెంలో కుట్టుమిషన్ కేంద్రం

మంగళగిరి, జూలై 2

మంగళగిరి సమితిలోని చేకూరు శివారు వీరనాయకపాలెంలో మహిళలకు బట్టిక కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్న సందర్భంగా సమితి బి. డి. వో. శ్రీ మోహనరావు ప్రభుత్వం పేదలకు చేస్తున్న సహాయ కార్

సిల్హెట్, మైమెనసింగ్‌లలో విముక్తి సేనల విజృంభణ

300 మంది పాక్ సైనికులు హతం

షిల్లాంగ్, జులై 3

వర్షాకాలం ప్రారంభమైనప్పటి నుంచి బంగ్లాదేశ్ విముక్తి యోధులు పెక్కు రంగాలలో విజృంభిస్తున్నారని, ఇటీవల సిల్హెట్, మైమెన్‌సింగ్ జిల్లాలలో విముక్తియోధులు తీవ్రమైన గెరిల్లా దాడులు జరిపి దాదాపు 300 మంది పాక్ సైనికులను హతమార్చారని నేడిచ్చట అవామీలీగ్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

మరో 400 మంది పాక్ సైనికులు తీవ్రమైన గాయాలకు గురయ్యారని వారిచ్చటి సిల్హెట్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని ఆయన చెప్పారు.

మైమెన్‌సింగ్‌జిల్లా దక్షిణ ప్రాంతంలో ఉన్న నాలుగు పోలీసు స్టేషన్లను విముక్తి యోధులు స్వాధీనపరచుకున్నారు. బంగ్లాదేశ్‌లోని ఉత్తర ప్రాంతంలో దినదినానికి "విముక్తి ప్రాంతాల పరిధి" విస్తృతమవుతున్నది. అస్సాం, మేఘాలయ సరిహద్దులవైపు వున్న దాదాపు అన్ని సరిహద్దు కేంద్రాలూ విముక్తి సేనల వశమయ్యాయని అవామీలీగ్ ప్రతినిధి వివరించారు.

విముక్తి యోధుల ధాటికి తట్టుకోలేక పాక్ సేనలు కకావికలవుతున్నాయని వారి ధైర్యోత్సాహాలు క్షణక్షణానికి కృంగిపోతున్నాయని ఆయన తెల్పారు.

పాక్ సైనికులు తిరుగాడే ప్రాంతాల్లో విముక్తియోధులు బాంబులు దాచివారని, అవి ప్రేలి చాలమంది పాక్ సైనికులు మరణిస్తున్నారని ఆయన చెప్పారు

సిల్హెట్ జిల్లాలోని తేయాకు తోటలన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి

రంగపూర్ ప్రాంతంలో

రంగపూర్ రంగంలో పాక్ సైనికులు విముక్తిసేనల గెరిల్లా దాడులకు తట్టుకోలేక కోస్తాప్రాంతాల్లోని పొరస్థావరాలపై యుద్ధనౌకల మండి కాల్పులు జరుపుతున్నారు విముక్తియోధులుపాక్‌కు చెందిన కొన్ని నావలను స్వాధీనం చేసుకొన్నారని తెలియవచ్చింది.

ట్రక్కు ధ్వంసం

అగర్తలా, జులై 3

జూన్ 13 వ తేదీన పశ్చిమ పూర్ వద్ద విముక్తియోధులు ట్రక్కులో వెళుతున్న 8 మంది పాక్ సైనికులను హతం చేసి ట్రక్కును పూర్తిగా ధ్వంసం చేశారని నేడిచ్చటికి సరిహద్దులగుండా వచ్చినవారు తెలిపారు

రాజకీయ పరిష్కారమే ఏకైక మార్గం

బ్రిటన్ యం పి ఉద్ఘాటన

లండన్, జులై 3

రాజకీయ పరిష్కారం కనుగొనే వరకూ తూర్పు బెంగాల్‌లో మామూలు పరిస్థితినెలకొనడం జరగనేజరగదని ఇటీవలపాక్, భారత చేశాలలో పర్యటించిన బ్రిటిష్ పార్లమెంటు ప్రతినిధివర్గ నాయకుడు. బ్రిటన్ మాజీ మంత్రి అయిన అర్థరీ బాట్లీ నేడిచ్చట ఉద్ఘాటించారు.

తూర్పుబెంగాల్‌లోనూ, భారత్‌లో వి శరణార్థుల శిబిరాల్లోనూ పరిస్థితులు భయోత్పాదకరంగా ఉన్నట్లు తమ ప్రతినిధివర్గం అభిప్రాయపడుతున్నదని అయన పత్రికా ప్రకటనలో పేర్కొన్నాడు.

సైనికపర్యవ్యాపారాన్ని కనుగొనడానికి రావల్సిందిగా అనేకరాయబారులు ప్రయత్నించడంద్వారా "విషాదకరమైన తప్పిదం" చేశారని ఆ ప్రతినిధివర్గంలోని మరోసభ్యుడు ప్రెంటిస్ విమర్శించాడు.

"తూర్పు పాకిస్తాన్"మిలిటరీ గవర్నర్‌కు అర్థిక సాంఘిక, రాజకీయ విషయాలేమీ తెలియవని బాట్లీ తన ప్రకటనలో అంటించారు.

బంగ్లాదేశ్‌లో క్షామ పరిస్థితులు

న్యూఢిల్లీ, జులై 3

తూర్పు బెంగాల్‌లోని అనేక ప్రాంతాల్లో క్షామపరిస్థితులు ఏర్పడబోతున్నాయని, విచ్ఛిన్నమైన రవాణా సౌకర్యాలను పునరుద్ధరించకపోతే అక్కడ ఆహార కొరత తీవ్రమౌతుందని ఢాకాలోని 'న్యూయార్క్ టైమ్స్' విలేకరి ప్రకటించాడు.

తూర్పు బెంగాల్‌లో పర్యటించిన పెక్కు విదేశీ విలేకరుల కథనాన్ని ఆధారం చేసుకొని ఆయన పై విషయం తెలిపారు.

చిటగాంగ్, ఖుల్నా రేవులుపూర్తిగా ధ్వంసమైపోయాయి కాబట్టి రాగంరెండుమూడునెలల్లో అక్కడ తీవ్రమైన ఆహార కొరత ఏర్పడుతుందని న్యూయార్క్ టైమ్స్ విలేకరి తెలిపాడు. 60 లక్షల మంది శరణార్థులు భారత్‌కువెళ్ళినకారణంగా అక్కడ ఉత్పాదక కార్యక్రమాలన్నీ స్తంభించిపోయాయని కూడా ఆయన తెలిపాడు.

భారత సరిహద్దులపై పాక్ కాల్పులు

కలకత్తా, జులై 3

పశ్చిమదినాజ్‌పూర్ జిల్లా కుశాధవద్దగల భారత సరిహద్దు గస్తీ కేంద్రంపై పాక్ పాక్ సైనికులు నేడు మరణపాకులతో కాల్పులు జరిపారు.

భారత సరిహద్దు రక్షణదళాలు జరిగి కాల్పులు జరిపి, పాక్ సైనికులను తరిమివేశాయి.

కామిల్లాలో ఉద్రిక్త స్థితి

ఢాకా, జులై 2

త్రిపుర సెరిహద్దుకు దగ్గరగా ఉన్న బంగ్లాదేశ్‌లోని కొమిల్లా పట్టణంలో తీవ్ర ఉద్రిక్త స్థితి ఏర్పడింది అక్కడ కర్ఫ్యూ విధించారు. శాంతి అంతా ప్రేలుడు శబ్దాలు వినబడుతున్నాయి.

గత రెండు రోజులుగా పట్టణంలో విద్యుచ్ఛక్తిలేదు. విద్యుచ్ఛక్తి "బ్లాక్ అవుట్" పేలిపోవడమే దీనికికారణం. స్థానిక సైనిక కంటోన్‌మెంట్‌కు కేవలం 10 మీటర్ల దూరాన ఉన్న తీవ్రవాదులు అత్యంత నైపుణ్యంతో పేర్చివేశారు. ఈ ఘటనాస్థానాన్ని విముక్తి సేన గెరిల్లాలే సాధించి వుంటారని స్థానిక ప్రజలందరూ అనుకుంటున్నారు.

అటుప్రక్క జనరల్ యాహ్యాఖాన్ రేడియోలో ప్రసంగిస్తుండగా దానికి యుద్ధరంగంలోనే ప్రత్యక్ష సమాధానమా అన్నట్లు కొమిల్లా పట్టణం బ్రహ్మాండమైన ప్రేలుళ్ళతో దద్దరిల్లి పోయిందని అక్కడి నుండి వచ్చినవారు చెప్పారు.

కొన్ని బాంబులు విమానాశ్రయం నుండి వచ్చాయని భావిస్తున్నారు. ఇక్కడ పాక్ సైన్యం, విముక్తి సేనకు జరిగిన భీషణ సమరంలో ఈ విమానాశ్రయం అనుపాట్లు చేతులు మారింది. గతరాత్రి 10 గ్రెనేడ్ల వంటి ప్రేలుడు శబ్దాలు ఇప్పటికీ వినిపించాయి

డెన్మార్క్ పాయింతో కొమిల్లాలో నిర్మించిన బ్రహ్మాండమైన సహకార పరిశ్రమకు ఇక భవిష్యత్ లేకపోతే కనబడుతోందని పి. టి. ఐ తెలియచేస్తూ, ఎందుకంటే గతవారం ఈ పరిశ్రమను చెందిన ఒక కారును పట్టణగల్ల గెరిల్లాలు కాల్చివేశారు.

7 సంవత్సరాల క్రితం డెన్మార్క్ ఇక్కడ ఈ పరిశ్రమను స్థాపించింది. ఇప్పటికి ఇక్కడ 60 లక్షల క్రోనర్లు (డెన్మార్క్ నాణాలు) అంటే 60 లక్షల రూపాయలు పెట్టించారు గత వారం ఇక్కడి డెన్మార్క్ సలహాదారు మాతృదేశానికి వెళ్ళిపోయారు. తూర్పు బెంగాల్ మొత్తానికి గ్రామీణ అభివృద్ధికి కీలకమైనది ఈ పరిశ్రమ అని చెప్పబడుతోంది. ఇక్కడ 73 టన్నుల బంగాళా దుంపలు వండుతాయి. ఇప్పుడీ ఉత్పత్తి అంతా స్తంభించిపోతున్నారు.

శరణార్థుల రాకతో విషమించిన ఆర్థిక పరిస్థితి

శ్రీ కూపర్ ప్రసంగం

హైదరాబాద్, జులై 3

భారత్‌కు చేరిన 80 లక్షలమంది బంగ్లాదేశ్ శరణార్థులవల్ల ఆర్థిక పరిస్థితి విషమిస్తుందని, దవ్యోల్బణ పరిస్థితి ఏర్పడుతుందని స్వతంత్రపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. సి. కూపర్ నేడిక్కడ అన్నారు

ఆంధ్రప్రదేశ్ వాణిజ్య మండలి సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తూ శ్రీ కూపర్ పైవిధంగా అన్నారు. శరణార్థులు కొంత కాలంపాటు మన దేశంలో వుంటారని. వీరికి సంవత్సరానికి 500 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టవలసి వుంటుందని అన్నారు.

సంవత్సరానికి 250 కోట్ల రూపాయల వ్యయంతో దేశంలో రోడ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రారంభించాలని అయనకోరారు. ఇందువల్ల 20 లక్షల మందికి ఉపాధి కల్పించబడుతుందని అయనన్నారు.

దేశంలో ఆర్థిక ప్రగతిని సాధించేందుకు కంపెనీలపై పన్నులు విధించటానికి సంకోచించి ప్రభుత్వ విధానంలో సమూలమైన మార్పులు రావాలని శ్రీ కూపర్ అన్నారు.

బాటమ్లా లండన్‌రాత

లండన్, జులై 3

తూర్పు పాకిస్తాన్ మిలిటరీ గవర్నర్‌కు "నామార్థిక అర్థిక పరిస్థితుల గురించి ఏమీ తెలియనందున" శరణార్థుల సమస్య మరింత తీవ్రతర మయిందని బ్రిటిష్ పార్లమెంటరీ ప్రతినిధివర్గ నాయకులు ఆర్థరీ బాట్లీ నేడు అన్నారు.

పాకిస్తాన్: భారత్‌లో 10 రోజులపాటు పర్యటించిన అనంతరం అయన ఇక్కడికి తిరిగి వచ్చారు.

పాక్ సైన్యం తూర్పు పాకిస్తాన్ ప్రజలను బహిష్కరణా రహితంగా కాల్చివేయడం అను మూడామని ప్రతినిధివర్గ సభ్యులొకరు అన్నారు. రాజకీయ పరిష్కారం అవసరమన్నారాయన.

నేపాల్‌లో 150 మంది మృతి

భాట్మండు, జులై 2

నేపాల్‌లో వివిధ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాలవల్ల సంభవించిన వరదలవల్ల కొండచరియలు విరిగిపడటంవల్ల దాదాపు 150 మంది మరణించి ఉంటారని నేడిక్కడ పత్రికలు అందిన వార్తల వల్ల తెలుస్తోంది.

పశ్చిమ నేపాల్‌లోని ధడింగ్ జిల్లాలో దాదాపు 90 మంది మరణించారు.

భోసేపడి బాంబాదం వల్ల నేలాది ఎకరాల్లో పంట నాశనమయింది.

పేదలు ఆక్రమించిన యిళ్ళ స్థలాలకు పట్టాలివ్వాలి

కనిగిరి, జులై 1

కనిగిరి పట్టణంలో యిళ్ళులేని పేదలు ఆక్రమించిన స్థలాలకు వెంటనే పట్టాలివ్వాలని కోరుతూ పట్టణ యువజన సంఘ సర్వసభ్య సమావేశం తీర్మానించింది.

తాలూకా యువజనసంఘ కార్యదర్శి శ్రీ జి. వెంకటేశ్వరరెడ్డి రాజకీయ రిపోర్టిచ్చారు ప్రస్తుతం పట్టణంలోవున్న 125 సభ్యత్వంకాక మరో 25 సభ్యత్వం చేర్పించాలని కార్యక్రమం తీసుకున్నారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

అధ్యక్షులుగా శ్రీ పి. నాయుబ్ రసూల్. పి. వెంకటసుబ్బయ్య, కార్యదర్శులుగా శ్రీయుతులు యస్. అన్వర్ భాషా, యస్. నాయుబ్ రసూల్, సి. యస్. రావు మరో ముగ్గురు సభ్యులు ఎన్నికయ్యారు.

వ్యవసాయానికైనా వాడే విద్యుత్ రేటును ప్రభుత్వం మీటరుకు 12 నుండి 45 పైసలకు పెంచడాన్ని ఖండిస్తూ ప్రభుత్వం విద్యుత్ బోర్డు పునరాలోచించి పెంపుదలను వెంటనే ఉపసంహరించుకోవాలని. కనీస ఛార్జీని రు. 50 నుండి 20 కి తగ్గించాలని ఈసమావేశం డిమాండ్ చేసింది.

బెంగాల్లో ఒక జిలాకు సైన్యం

కలకత్తా జులై 3

బీర్భం జిల్లాలో పౌర వాంఛాధికారులకు తోడుగా సైనికులను నియమించడం జరిగింది. ఆ జిల్లాలోని ప్రతి పోలీసు స్టేషన్ లోనూ సైనికులను ఎప్పాటు చేశామని పశ్చిమ బెంగాల్ వ్యవహారాలను చూడటానికి నియమించిన కేంద్ర మంత్రి శ్రీసిద్ధార్థశంకర్ రే నేడిచ్చట వెల్లడించారు

గత కొద్దిరోజులుగా ఆ జిల్లాలో హత్యలు, తుపాకుల స్వాధీనంలాంటి అరాచకీయ సంఘటనలు విపరీతంగా జరుగుతున్న దృష్ట్యా సైన్యాలు తీసుకున్నామని ఆయన వివరించారు

పశ్చిమ బెంగాల్‌లో మామూలు పరిస్థితి నెలకొల్పడానికి కేంద్రం కృతనిశ్చయంతో వున్నదని-ఆయన చెప్పారు.

రాష్ట్రంలో శాంతిభద్రతలను నెలకొల్పడానికి ముఖ్యంగా హత్యా రాజకీయాలను నివారించడానికి తాము ప్రయత్నిస్తామని అందుకు రాజకీయపార్టీల సహకారాన్ని కోరుతామని శ్రీ రే అన్నారు.

లండన్ రాయల్ కామన్వెల్త్ సొసైటీపై పాక్ అక్కసు

న్యూఢిల్లీ, జులై 3

బంగ్లాదేశ్‌ను స్వతంత్ర దేశంగా గుర్తించాలని లండన్ రాయల్ కామన్వెల్త్ సొసైటీ తీవ్రంగా ప్రచారం చేస్తున్న కారణంగా పాక్ అక్కసు పట్టలేక, ఆ సొసైటికి ఉపాధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న పాక్ హైకమిషనర్‌ను తమ ఉపాధ్యక్ష పదవికి వదలుకోవలసిందిగా కోరింది. స్వయంగా పాక్ రేడియో ఈ విషయం నేడు వెల్లడించింది.

లండన్‌లోని తమ హైకమిషనర్ ఎదేవది అభ్యంతరాలు చెప్తుతున్నప్పటికీ బంగ్లాదేశ్‌కు అనుకూలంగా లండన్ రాయల్ కామన్వెల్త్ సొసైటి తీవ్ర ప్రచారం చేస్తున్నదని పాక్ రేడియో ప్రకటించింది

యస్. యస్. పి. కార్యకర్తల నిరసన ప్రదర్శన

కలకత్తా, జులై 3

పాక్ సైనిక నియంతృత్వ ప్రభుత్వానికి అమెరికా అయుధ సరఫరాను నిరసిస్తూ 500 మంది యస్, యస్. పి. కార్యకర్తలు ఇక్కడి అమెరికా రాయబార కార్యాలయం ముందు నేడు ప్రదర్శన జరిపారు.

తరువాత ప్రదర్శకులు రాయబార కార్యాలయం ప్రతినిధికి మెమోరాండాన్ని అందజేశారు. అమెరికా తన వాణిజ్య ప్రయోజనాలను కాపాడుకొనే నిమిత్తం పాకిస్తాన్‌కు అయుధాలను సరఫరా చేస్తున్నదని మెమోరాండం విమర్శించింది.

భారత ఉపఖండంలో ప్రజాస్వామ్యాన్ని నాశనంచేసే, బంగ్లాదేశ్‌ను విచ్ఛిన్నంచేసే దుష్టపథకాలను నిలిపివేయవలసిందిగా అమెరికా ప్రభుత్వాన్ని మెమోరాండం డిమాండ్ చేసింది.

సమ్మె కాలానికి వేతనాలు

ఇవ్వకూడదట

నెల్లూరు మున్సిపాలిటీకి ప్రభుత్వ అయాచిత సలహా

నెల్లూరు, జులై 3

ఇటీవల జరిగిన యస్.జి.వోల సమ్మెలో పాల్గొన్నసిబ్బందికి వేతనాలు యివ్వవద్దంటూ రాష్ట్ర ప్రభుత్వం నుండి నెల్లూరు మున్సిపాలిటీకి టెలిగ్రాఫిక్ ఉత్తర్వులు అందాయి.

సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులకు వేతనాలివ్వాలని మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయించింది. అయితే యీ నిర్ణయాన్ని అమలు పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కావాలి. సమ్మె కాలంలో వేతనాలు చెల్లించేందుకు రు. 12 లక్షలు వ్యయమవుతుంది.

కిసింగర్‌కు నల్లజెండాలు

ఢిల్లీకమ్యూనిస్టుశాఖచే

న్యూఢిల్లి, జులై 3

అమెరికా అధ్యక్షులు నిక్సన్ ప్రత్యేక దూత హెన్రి కిసింగర్ జులై 6న ఇక్కడికి వచ్చినపుడు ఆయనకు వ్యతిరేకంగా నల్లజెండాల ప్రదర్శన జరిపాలని ఢిల్లీ కమ్యూనిస్టు సమితి నిర్ణయించింది

కమ్యూనిస్టుపార్టీ ఢిల్లీ శాఖ కార్యదర్శి శ్రీ యం. ఏరూకి నేడొక ప్రకటనలో పై విషయాన్ని తెలియజేశారు. వియత్నాం హంతకుడైన కిసింగర్ బంగ్లాదేశ్ ప్రజల వాంఛలకు శత్రువని శ్రీఏరూకి తెలియజేశారు.

బంగ్లాదేశ్ ప్రజాస్వామ్యాన్ని, స్వాతంత్ర్యాన్ని అమానుషంగా హత్య చేయటానికి అధ్యక్షులు నిక్సన్, అయన ప్రభుత్వం పాకిస్తాన్ సైనిక మూకలు అయుధాలను సరఫరా చేస్తున్నది. ఇంత జరిగిన తరువాత హంతక వ్యాపారి అయిన కిసింగర్‌ను భారత ప్రభుత్వం, ప్రజలు చేయవలసిన సత్కారం, కిసింగర్ వెనక్కిపోవాలి" అని చెప్పటమే నన్నారు.

పంచాయతీ సమితులకు విధులు విడుదల చేయాలి

అందాజేపేట, జులై 1

ఉపాధ్యాయులు ఒకనెల అర్జితాన్ని చెల్లించేందుకు అవసరమైన నిధులను పంచాయితీ సమితులకు వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ ఫెడరేషన్ (రిపబ్లిక్), కార్యదర్శి శ్రీ చిక్కం నాగేశ్వరరావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయులకు ఒకనెల అర్జితాన్ని చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులలో ప్రత్యేకంగా పేర్కొనబడినప్పటికీ, సమితులు విద్యానిధులుగా పీ. సాధారణ నిధులుగానీ లేని కారణంగా అలా చేయడానికి తమ అశక్తతను తెలియజేస్తున్నాయని ఆ ప్రకటన పేర్కొన్నది.

అందువల్ల ప్రభుత్వం అవసరమైన నిధులు గైకొనాల్సిందిగా అయన కోరారు.

పబ్లిక్ అకౌంట్స్ కమిటీలపై చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 30

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఈ రోజు పార్లమెంటు పబ్లిక్ అకౌంట్స్ కమిటీతో చర్చలు జరిపింది. రాష్ట్రాలలో ఇటువంటి కమిటీలు ఎక్కువ పటిష్టవంతంగా పనిచేయటంపై ఈ చర్చలు జరిగాయి.

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో ప్రతిపక్ష నాయకులు శ్రీ రామారావు దారెడ్డి రాష్ట్ర అకౌంట్స్ కమిటీ అధ్యక్షుడు. అంచనాల కమిటీతో సమన్వయం చేసేందుకు లోక్‌సభ అనుసరించే విధానాలపై కూడా వారు చర్చించారు.

రాష్ట్ర శాసనసభలో శ్రీ రెడ్డి అధ్యక్షతన వున్న ఈ కమిటి, ఆడిట్ రిపోర్టులోనూ, ఆప్రోప్రియేషన్ అకౌంట్స్‌లను గల ముఖ్యమైన అంశాలను ఏ విధంగా పరిశీలించాలి అనే అంశంపై చర్చించి జరిపింది.

కమిటీ సిఫార్సులను సకాలంలో అమలు జరుపకపోతే తీసుకోవలసిన చర్యలు వున్నాడి అంశాలపై అకౌంట్స్ కమిటి, అంచనాల కమిటి సంయుక్త సమావేశం జరిపే విషయంకూడా చర్చించబడింది.

కో-ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఎన్నికలు

హైదరాబాద్, జూన్ 29

ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కరీంనగర్‌కు చెందిన శ్రీ వి. జగపతిరావు, నెల్లూరుకు చెందిన శ్రీ ఎ. భక్తవత్సలరెడ్డిలు నేడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఫెడరేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో యీ ఎన్నికలు జరిగాయి

కో-ఆపరేటివ్‌సొసైటీల డాయింట్ రిజిస్ట్రార్ శ్రీ అలీ అన్వార్ నిర్వహించారు,

విదేశీ యానాలపై పాక్ నిషేధం

కరాచీ, జులై 3

విదేశీ ప్రయాణాలను పాకిస్తాన్ ప్రభుత్వం నేడు నిషేధించింది.

వాణిజ్య అవసరాలకు తప్ప ఇతర విదేశీ యానాలను నిషేధించామనీ, విదేశీ మారకం అర్పరుపుండా ఉండేందుకు ఈ చర్య తీసికున్నామనీ ప్రభుత్వం ప్రకటించింది. ప్రత్యేక అంశాలపై విదేశాలలో అధ్యయనం చేయవలసిన విద్యార్థులను ఇతర దేశాల్లో ఉద్యోగాలు చేసేవారినీ అనుమతిస్తారు. వ్యాపార అవసరాలకై ఇతర దేశాలకు వెళ్ళవలసినవారు అధికారుల అనుమోదం పొందాలి.

శరణార్థులతోపాటు నేరస్తులరాక

కలకత్తా, జులై 3

అమాయక శరణార్థులతోపాటు అనేక మంది నేరస్తులుకూడా రావడంవల్ల పశ్చిమ బెంగాల్ సరిహద్దు ప్రాంతాలలో శాంతిభద్రత పరిస్థితి ఎప్పుడయినా దిగజారవచ్చని ఉన్నతాధికారులు నేడిక్కడ చెప్పారు.

నల్లజెండాలు

యుం పి.లో 12 చక్కెర మిల్లులు ప్రభుత్వ స్వాధీనం

లక్నో, జులై 3

ఉత్తరప్రదేశ్‌లో ప్రభుత్వ అధీనంలో వున్న చక్కెర కార్పొరేషన్ రాష్ట్రంలోని 12 చక్కెర మిల్లులను స్వాధీనం చేసుకుంది. ఇది వెంటనే అమలులోకి వస్తుంది. చక్కెర పరిశ్రమను సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సు క్రింద ఈ మిల్లులు స్వాధీనం చేసుకోవడినవని నేడిక్కడ పీడుదుల చేసిన అధికారి ప్రకటన తెలిపింది

స్వాధీనం చేసుకోబడిన 12 మిల్లులు ఉత్తరులు పెద్ద మొత్తంలో బకాయిలు చెల్లించవలసివుంది. కార్మికుల వేతనాలు, బోనస్‌లుకూడా అధికమొత్తంలో తమిమిల్లులు చెల్లించవలసి వుంది.

ఆదుగోలను సర్పంచ్ పోలీసుల స్వాధీనం

విజయవాడ జులై 3

గత నెల 12 వ తేదీ అర్ధరాత్రి అపహరింపబడిన అదుగోలను సర్పంచ్ శ్రీ ఎమ్. రామయ్యను పోలీసులు విచారణ ఇవ్వడం కనుగొన్నట్లు తెలియ వచ్చింది.

ఆయన లో పాటు మద్దాసు-హౌరా మెయిల్‌లో ప్రయాణం చేస్తున్న మరో ముగ్గురినికూడా పోలీసులు విజయవాడ రైల్వే స్టేషన్‌లో అరెస్టు చేసినట్లు తెలుస్తున్నది ప్రస్తుతం గుడివాడ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్ ఈ కేసుపై దర్యాప్తు జరుపుతున్నారు

నేపాల్‌లో పెట్టుబడి దారుల పతిడి

భాట్మండ్, జులై 3

భారత్-నేపాల్ నూతన వ్యాపార ఒప్పందంపై సంతకాలు జరగకుండా నేపాల్‌లోని గుత్తవ్యాపారులు ప్రభుత్వంపై వత్తిడి తెచ్చారని నేడు అనేక మంది నేపాలీ జాతీయ ఎంపాయతీ సభ్యులు విమర్శించారు.

నేపాల్‌రాజు ప్రసంగంపై చర్చలో పాల్గొంటూ ఈఒప్పందంసవరదుచుకోవలంటూ ప్రభుత్వం విపలమైతే ప్రజలు తిరుగుబాటులకు గురవుతారని వారన్నారు.

చైనా తదితర దేశాలనుంచి విలాస వస్తువులు ఇక్కడకు రావటాన్ని ప్రస్తావిస్తూ నేపాల్ జనాభాలో 90 శాతం పేదలు తులని. వారికి కావలసింది నిత్య జీవితావసరవస్తువులని, విలాస వస్తువులు కాదని అన్నారు.

చర్చలలో పాల్గొన్నవారి పేర్లు తెలియనాలేదు అయితే అధికార సమాచారంద్వారా ఈ చర్చలో 9 మంది సభ్యులు పాల్గొన్నారని తెలుస్తోంది.

ఈ ఒప్పందం కుదరకపోయినందువల్ల నేపాల్ 50 నుంచి 60 శాతం వరకు అంటే 16 కోట్లరూపాయల కస్టమ్స్‌డ్యూటీ నష్టపోయిందని ఒక సభ్యుడన్నాడు.

ఈ ఒప్పందం కుదరకపోయినందువల్ల గుత్త వ్యాపారులు మాత్రమే లాభపడ్డారని అయనన్నారు.

ఐ.ఎల్.టి.డి. వర్కర్స్ యూనియన్ చీరాల బ్రాంచి మహాసభ

చీరాల, జులై 3

ఐ. ఎల్. టి డి వర్కర్స్ యూనియన్ చీరాల బ్రాంచి వార్షికమహాసభ జూన్ 28 న శ్రీ కుందుర్తి నీలాంబరం అధ్యక్షతన జరిగింది

గత సంవత్సరం యూనియన్ కార్యకలాపాలపై కార్యదర్శి శ్రీ బొనిగల అప్రహాం వివరించారు.

రాష్ట్ర యూనియన్ ఉపాధ్యక్షులు శ్రీ పెడపల్లి శ్రీరాములు రాష్ట్ర యూనియన్ కార్యక్రమం, మేనేజిమెంటుకు, యూనియన్‌కు మధ్య జరిగిన ప్రస్తుత ఒప్పందం గురించి వివరించారు

తరవాతరం అధ్యక్షులుగా శ్రీ దొక్కా చినవెంకయ్య, కార్యదర్శిగా శ్రీ బొనిగల అప్రహాంలతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు

కో-ఆపరేటివ్ బ్యాంకు నూతన పాలక వర్గం

చీరాల ఐ ఎల్.టి.డి. కంపెనీ వర్కర్స్ కో-ఆపరేటివ్ బ్యాంకు నూతన పాలకవర్గ ఎన్నిక యిటీవల జరిగింది.

శ్రీ గొర్రెముచ్చు దేవదానం అధ్యక్షులుగా, శ్రీ దేవర వెంకటయ్య ఉపాధ్యక్షులుగా, శ్రీ సి. ఏసుపాదం కోశాధికారిగా మరో 7 గురు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు

పశువుల కొనుగోలుకు పాయం

గుంటూరు, జులై 3

సమాజంలోని బలహీన వర్గాలకు, సన్నకారు రైతులకు, పాడి పశువులను కొనుగోలు చేసుకొనే నిమిత్తం రు. 50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది

రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం నేడిక్కడ పై విషయాన్ని తెలియజేశారు.

ఇక్కడికి 30 మైళ్ళ దూరంలో గల రేపూరువద్ద పశువుల కేంద్రానికి ప్రారంభోత్సవంచేస్తూ అయన పై విషయాన్ని చెప్పారు.

నిరుద్యోగం

(1 వ పేజీ తరువాయి)

అశాంతి ప్రబలింది.

"యూనివర్శిటీలు విద్యాబోధన, పరిశోధన స్థాయిని పెంచడానికి ఎన్నడూ కృషి చేయలేదు కనీసం పాత కాలపు సిలబస్ కొద్దులతో నైనా ఈ మార్పులు చేసేందుకు ప్రయత్నించలేదు. ఈ కొద్దులు విద్యార్థుల పెరస్సును అభివృద్ధి చేసేందుకు గానీ, సామాజిక అవసరాలను తీర్చేందుకు గానీ ఎంత మాత్రం అనుగుణంగా లేవు.

ఉన్నత విద్య అభివృద్ధి సమస్యలను కమిటీ పరిశీలించింది. "తమ సామాజిక స్థాయిని సత్వరం పెంచాలని అత్యధిక సంఖ్యాకులయిన విద్యార్థులు కోరుకున్నారు" అని తెలిపింది.

విద్యార్థుల ప్రతిభ, విద్యార్హతల ప్రాతిపదికలపై కొన్ని యూనివర్శిటీలు అడ్మిషన్లను నిరోధిస్తున్నాయి సూచనలలో వెనుకబడిన వర్గాలను ఇది వర్తించదు అట్టి భారం తమపై మోపబడిందని వారు భావిస్తున్నారు

విద్యపై వ్యయం తగ్గుదల

సంవత్సరానికి 18 శాతం చొప్పున విద్యా విస్తృతి చెందుతున్న విద్యపై తలసరి వ్యయం హ్రాసం వాస్తవానికి పడిపోయిందని అ నివేదిక సృష్టీకరించింది

"అందువల్ల విద్యా సంస్కరణ పథకాలు నిలిచి పోయాయి దీని దుష్ప్రభావం విద్యార్థులపై పడింది.

విద్యార్థి-ఉపాధ్యాయుల నిష్పత్తి అసంతృప్తికరంగా తయారయ్యింది, దీనికి యూనివర్శిటీల లోపలా, బయటా విద్యార్థులు ఉపాధ్యాయులను సంబంధాలు లేకుండా పోయాయి ఇదే కారణం వల్ల అనేకవిద్యా పునర్వ్యవస్థీకరణ పథకాలు అమలు పరచబడలేదు

విద్యార్థులను నిందించలేము

ప్రయోగశాలలు, గ్రంథాలయం సౌకర్యాలు లేనపుడు, భవనాలు ఎందుకూ పనికిరానివి ఉన్నపుడు విద్యా ప్రమాణం గురించి విద్యార్థిని నిందించి లాభంలేదు. విద్యార్థులుందే పరిస్థితులు చాలచోట్ల అసంతృప్తికరంగా ఉన్నాయి. రగిలన్ని అవకాశాలుగానీ హాస్టళ్లగాని లేవు ఆరోగ్యకరమయిన శరీరాన్ని పెంపొందించుకొనడాని, విరామ సమయాన్ని వినియోగపరచుకోడానికి ఎట్టి అవకాశాలూ లేవు అని నివేదిక తెలిపింది

ఆర్థిక కేటాయింపుల లోటును ప్రస్తావించారు.

తగిన ఆర్థిక వనరుల లోటువలన తీవ్రమయిన ఇబ్బందులు వస్తున్నాయి. ఈ సమస్యకు ఉన్న కీలకమైన ప్రాముఖ్యత దృష్ట్యా మేమీ విషయాన్ని నొక్కి చెప్తున్నాం. ఆధునిక పద్ధతుల్లో యూనివర్శిటీలను నడపాలంటే ఆర్థిక సమస్య కీలకమయినది

బంగ్లాదేశ్ సమస్యకు రాజకీయ పరిష్కారం

తక్షణమే కనుగొనాలని హంగరీ ప్రధాని ఉద్ఘాటన

న్యూఢిల్లి, జులై 3

బంగ్లాదేశ్ సమస్యకు వెంటనే రాజకీయ పరిష్కారాన్ని కనుగొనాలని హంగరి ప్రధాని జెనో ఫాక్ ఉద్ఘాటించారు

ఆ సమస్యకు రాజకీయ పరిష్కారాన్ని కనుగొనడంద్వారా పాక్ ప్రయోజనలేకాక శాంతిని, వాంఛించే అన్ని ప్రభుత్వాల ప్రయోజనాలు కూడా సంరక్షింపబడతాయని అయన ఇటీవల హంగరీ పార్లమెంటులో ప్రసంగిస్తూ చెప్పారు

బంగ్లాదేశ్ పౌరులు కడగండ్లకు గురౌతున్నారన్న వార్తలు తమ ప్రభుత్వాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని హంగరీ ప్రధాని ఉద్ఘాటించారు.

భారతదేశానికి తంగోపనతండాలుగా వస్తున్న శరణార్థులను ఆపే ఉద్దేశంతో పాక్ మార్షల్ లా అధికారులు రాజకీయ పరిష్కారాన్ని కనుగొనడానికి తగిన చర్యలు తీసుకుంటారన్న ఆశాభావం తగ్గుతున్నదని అయన అన్నారు.

సోయుజ్ వీరుల మృతి పట్ల చౌ-ఎన్-లై సంతాపం

టోక్యో, జులై 4

సోవియట్ స్పేస్‌షిప్ సోయుజ్ వ్యోమగాములు మృతిపట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తంచేస్తూ చైనా ప్రధాన మంత్రి చ

రాజమండ్రి వాణిజ్యమండలి ఎన్నికలతేర వెనుకబాగోతం

పదవీకాంక్షతో ఇరువర్గాలపోటాపోటీ

(విశాలాంధ్ర విలేకరి)

రాజమండ్రి, జులై 4

నుమారు 20 రోజుల నుండి శాసనసభ ఎన్నికలను మించిన కోలాహలాన్ని, అలజడిని, కలిగించిన రాజమండ్రి వాణిజ్యమండలి ఎన్నికలు జూన్ 30 న పూర్తయ్యాయి. రాజమండ్రి వర్తకులోకం రెండు వర్గాలుగా పై నుండి క్రింది వరకు చీలిపోవటం మున్నెన్నడూ జరుగలేదు.

ఉభయవర్గాలు ఎన్నికనిర్మాణ చేసుకోవటమేగాక, తమతమ వర్గాలకు అనుకూలంగా వుండేవారిని పద్దులూ చేర్పించి ఓటు చేసే అర్హత కల్గించారు. చివరకు ఎన్నికల నిర్వహణకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయవలసివచ్చింది.

ఎన్నికలలో శ్రీఎస్.వి. వై. రెడ్డి అధ్యక్షులుగాను, గంపా బసవరాజు గౌరవ కార్యదర్శిగాను, ఎన్నిక కావటమే గాక, మొత్తం 18 స్థానాలను వీరివర్గమే గెలుచుకొన్నది.

మంత్రివర్యులు శ్రీ రామలింగారాజు, రామస్వామిల తోడ్పాటు, సలహాలు కూడా పాటించబడలేదు.

ఛాంబర్ ఎన్నికలలో ఉన్నన్నుమయిన అపేక్షకాపేక్షలు రాజమండ్రి వర్తకులోకాన్నే కాక, పట్టణాన్నే పట్టుకుపీడిస్తాయని ప్రజాభిప్రాయంగా వుంది.

ఇంత సంచలనాన్ని కలుగజేసిన యీ ఎన్నికల వెనుక రాజకీయాలు, వ్యక్తుల ఆశలు, ఆశయాలుగా వున్నాయి.

గత పార్లమెంటు ఎన్నికల పరిణామాల అనంతరం ఆంధ్రలో జరగనున్న ఎన్నికలు వస్తాయన్నవార్తలతో ఎవరికివారే కాంగ్రెస్ సీట్లు కోసం ఆశపడ్డారు. అందులో భాగంగానే శ్రీరాజమండ్రి పట్టణంలోని ఆశావహులు కాంగ్రెసు టిక్కెట్ కోసం ప్రయత్నాలు జేశారు.

ఆ నాటి ప్రయత్నాలే ఈ ఛాంబర్ ఎన్నికలలో పోటికి దీశాయ్యాయి.

ఛాంబర్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ రెడ్డి కాంగ్రెస్ టిక్కెట్టుకై ప్రయత్నాలు చేయటం కాంగ్రెసులోని మరోవర్గం వ్యతిరేకించింది. ఎక్కడో వెల్లూరుకుండి వ్యాపారానికి ఇక్కడకువచ్చి పెద్దహోటల్ వ్యాపారం. చిట్ఫండ్ వ్యాపారం నిర్వహిస్తూ పీకుటుంబ మున్ని ఎరి రాజకీయాలలోకి అపెయ్యి రాజకీయాలలోకి ప్రవేశించటం దనంతోనే గాని సిద్ధాంతంలోగ కావనేది వారి వాదన. శ్రీ రెడ్డి కుటుంబం అన్నర, అక్కంతా, అలంకార్ హోటల్స్ నిర్వహిస్తున్నది. దీనికితోడు వేల మీద చిట్ఫండు వ్యాపారం సాగిస్తున్నది.

ఇక శ్రీరెడ్డికి వ్యతిరేకంగా అధ్యక్షస్థానానికి పోటీచేసిన శ్రీ కొత్త సూర్యనారాయణ వెనుక యాయమించు కాంగ్రెస్ అంతా పిలబడింది. ఈ వర్గానికి జిల్లా కాంగ్రెస్ పద్యుడు శ్రీ మేదూరి సత్యనారాయణ సారథ్యం వహించారు.

గత పార్లమెంటు ఎన్నికల తర్వాత వెనుకబడిన కులానికి చెందిన వారు కనుక "కాంగ్రెస్ టికెట్టు తనకే వస్తుందని గంపెడాశతో ప్రయత్నం చేశారు. వీరి ప్రయత్నాలకు శ్రీ రెడ్డి ధనబలం అడ్డు వస్తుందనే భయం పీడించింది.

ఇంతేగాక అప్పటికి శ్రీ రెడ్డి ఛాంబర్ అధ్యక్షులుగా వుండటంవల్ల ఛాంబర్ వనరులనిని వుపయోగించి వర్తక సంస్థలచేత తనకు అనుకూలంగా సిఫారసులు చేయించుకొనేందుకు ప్రయత్నించాడు. కనుక 1972 ఎన్నికల నాటికి శ్రీ రెడ్డికి అటువంటి అవకాశం లేకుండా చేయాలని వీరు అభిప్రాయపడ్డారు.

పాలకవర్గం

అధ్యక్షులుగా శ్రీ ఎస్. వి. వై. రెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ బుర్లగడ్డ వెంకటస్వామి, శ్రీ బాలనాగు పెదవెంకబాబు, కార్యదర్శిగా శ్రీ గంపా బసవరాజు, సహాయ కార్యదర్శిగా శ్రీ అశోక్‌కుమార్ జైన్, డైరెక్టర్లుగా శ్రీ యు. టి. కోటంటి విశ్వేశ్వరరావు, గ్రంధి వెంకట సూర్యనారాయణమూర్తి, పరుచూరి వెంకటేశ్వర్లు, అల్లా సనిసింహమూర్తి, అంకం బుంధ్రరావు, కంటిపూడి సుబ్బారావు, పత్తుల సత్యనారాయణ, యాగం రాంబాబు, ఉప్పులపాటి గంగాధరం ఎన్నికయారు.

ట్రస్టు బోర్డుకు శ్రీయుతులు బూర్యాల విశ్వనాథం, దాలనాగు రామమోహనరావు, వల్లూరి రామారావు ఎన్నికయ్యారు.

ఉక్కు పరిశ్రమలో పాలు

శ్రీ కుమారమంగళం ప్రకటన

న్యూఢిల్లీ, జులై 2

ప్రభుత్వరంగ ఉక్కుకర్మాగారాల ఏర్పాటు విధానంలోగల లోపాలను తొలగించి, 1973-80 నాటికి, 1 కోటి 90 లక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తిని సాధించేందుకు ప్రభుత్వం అన్నివిధాలా తీసుకుంటున్నదని ఉక్కు గనులశాఖ మంత్రి శ్రీ మోహన్ కుమార్ మంగళం నేడు లోక్‌సభకు తెలియజేశారు.

ఉక్కుగనులశాఖ అనుబంధ సంస్థలపై లోక్‌సభలో జరిగిన చర్చకు ఆయన సమాధానమిస్తూ పై విధంగా తెలియజేశారు.

బొగ్గుగనులను జాతీయం చేయాలన్న డిమాండును ప్రస్తావిస్తూ లొకోలోకోలు వినియోగించే బొగ్గు వినియోగం ప్రాధాన్యతను ప్రభుత్వం గుర్తించినదని, వచ్చే పార్లమెంటు సమావేశంలోగా ప్రభుత్వం ఈ విషయంపై ఒక నిర్ణయం తీసుకోగలదని అన్నారు.

బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణం నిర్ణీతకాలంలో పూర్తికాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. 1971 డిసెంబరు నాటికి మొదట కొలిమి ఎనికి ప్రారంభించగలదని అయన తెలియజేశారు.

బొకారో ఉక్కు కర్మాగార నిర్మాణ వ్యయం రు. 620 కోట్లు నుండి రు. 758 కోట్లకు పెరిగిందని తెలియజేశారు.

ఉక్కు కర్మాగారాల నిర్మాణానికి అవసరమైన ఇటుకలను తయారు చేసే కర్మాగారాన్ని ప్రభుత్వ రంగంలో నెలకొల్పటం జరుగుతుందని తెలియజేశారు.

ఉక్కు కర్మాగారాలలో కార్మిక సంబంధాలను మెరుగుపరచటానికి అనేక చర్యలు తీసుకోవటం జరిగిందని చెప్పారు. గత సంవత్సరం ఏర్పాటు చేసిన సంయుక్త వేతన సంప్రదింపుల కమిటీ అన్ని ఉక్కు పరిశ్రమలకు సంబంధించిన సమస్యలను పరిశీలించగలదని తెలియజేశారు.

విభిన్న స్థాయిలలో కార్మిక, యాజమాన్యం ప్రతినిధులతో ఉక్కు కర్మాగారాల పుత్తి కమిటీలను ఏర్పాటు చేయనున్నామని, దీనిలో నిర్ణయాలను చేయటంలో కార్మిక ప్రతినిధులకు ప్రాతినిధ్యం లభించగలదని ఆయన తెలియజేశారు.

తూ.గో. జిల్లాలో డ్రైనేజి పథకాలు

కాకినాడ, జులై 2

తూర్పు గోదావరిజిల్లాలో ముప్పైగుంటల కాల్వల పథకానికి సంబంధించిన 100 విన్న, పెద్ద, మధ్యరకం మురుగుకాలవల కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. ఈ కార్యక్రమాలను పూర్తి చేయటానికి రు. 3 కోట్లు ఖర్చు అవుతుంది. 9 లక్షల ఎకరాలకు మురుగు నీటి బెడద తప్పుతుంది. రైతులు యకరానికి రు. 80 లు డ్రైనేజి పన్నుగా చెల్లించవలసి వుంటుంది.

కార్మిక నాయకుల సమావేశం

ఈ నెల 12 న ఢిల్లీలో

(విశాలాంధ్ర విలేకరి)

న్యూఢిల్లీ, జులై 2

ఈ నెలలో కార్మికమంత్రిత్వశాఖ ఆధ్వర్యాన ఎ. ఐ. టి. యు. సి., ఐ.ఎన్.టి.యు. సి., హింద్‌మజ్దూర్ సభల సంయుక్త సమావేశం జరగవచ్చునని తెలుస్తున్నది.

ఈ సమావేశంలో తర్చించేందుకు ఎ. ఐ. టి. యు. సి. విడిచిపెట్టిన కొన్ని ప్రతిపాదనలను రూపొందించనున్నది.

కార్మికవర్గం ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యపై విభిన్న ట్రేడ్‌యూనియన్‌లలో అల్పభాగానగల కమ్యూనిస్టు నాయకుల సమావేశం ఈనెల 12, 13, 14 తేదీలలో ఢిల్లీలో జరగనున్నది. ఈ సమావేశంలో తర్చించి కొన్ని ప్రతిపాదనలను రూపొందిస్తారు. ఆ ప్రతిపాదనలను కార్మిక మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన జరిగే కార్మిక నాయకుల సమావేశంలో ఎ. ఐ. టి. యు. సి. ప్రతినిధులు ప్రవేశపెడతారు.

ఒకే సంస్థలో వివిధ కార్మిక యూనియన్ల మధ్య పోటీలను నివారించడం తదితర సమస్యలపై ఈ సమావేశం చర్చిస్తుంది.

మేలో మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో సమ్మెహక్కును వదులుకోడానికి అన్ని కార్మిక యూనియన్లు తిరస్కరించిన విషయం పాఠకులకు విదితమే. ఒకే సంస్థలో ఎవరికివారే కార్మికులను ఒకే యూనియన్ ఉండాలన్న విషయంలో మార్గం కొంతమేరకు అంగీకారం పొందింది. ఈ నెలలో కార్మిక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయబోతున్న సమావేశంలో కార్మికులు తమ డిమాండ్లు నాటింపజేసుకొనేందుకు చేపట్టే విధానాల గురించి విభిన్న కార్మిక సంఘాలు ఒకే అంగీకారానికి వచ్చేటట్లు చేయాలని మంత్రిత్వశాఖ ఆశయం.

న్యూక్లోంబ్‌కు పింబులస్ పైజిల్

లండన్, జులై 3

ఆస్ట్రేలియాకు చెందిన డాన్ న్యూకోంబ్ మూడవసారి పింబులస్ ట్రెస్సిస్ పైజిలను సాధించుకొన్నాడు.

మూడుగంటలపాటు అత్యంత కీలకంగా జరిగిన ఫైనల్సులో న్యూకోంబ్ 6.3, 6.7 2.6, 6.4, 6.4 స్కోర్లతో అమెరికాకు చెందిన స్టాన్‌స్మిత్‌ను ఓడించి పైజిలను సాధించుకున్నాడు.

27 సంవత్సరాల న్యూకోంబ్ మొదటిసారిగా 1967 లో పైజిలను సాధించుకొన్నాడు. గత సంవత్సరం తిరిగి గెలుచుకొన్నాడు.

చివరి నిమిషంవరకు ఎవరు గెలుస్తారో అని ఆసక్తితో ఎదురుచూస్తున్న ప్రేక్షకులు న్యూకోంబ్ గెలవడంతోనే పెద్ద పెట్టున హర్షధ్వానాలు చేశారు.

మహిళల డబుల్సు

మహిళల డబుల్సు పైజిలను అమెరికాకు చెందిన విల్లాసిస్కింగ్, రోస్‌మేరీనేవర్స్‌లు గెలుచుకున్నారు.

వీరు 6.3, 6.2 స్కోర్లుతో సింగిల్సు పైజిలి హోల్డర్ ఈవాకి గూలాగాంగ్, మార్గరెట్ కోర్టులను ఓడించారు.

కింగ్, రోస్‌మేరీలు వరు సంవత్సరాలలో నాలుగుసార్లు ఈ పైజిలను గెల్చుకున్నారు.

2 వేల నుండికి 70 వేల మంది బందువులు

మానా (మధ్యప్రదేశ్), జులై 3

ఇక్కడ దారిపక్కనవుండే చిన్న గ్రామంలోని రెండు వేల మంది భారతీయులకు 70 వేల మంది కొత్త బందువులొచ్చారు. "మన్లా భూమి బెంగాల్ నుండి వచ్చారు" అని ఇక్కడి ఎర్కటిస్తున్న యు. యన్. టి. పలేకరికో ఒక గ్రామస్తుడు అన్నాడు.

ఇక బంగ్లాదేశ్ నుండి వచ్చిన యీ ప్రజలకు "మానా" అంటే భారతదేశమే. ఈ గ్రామం ప్రక్కన మానా భటాలో రాత్రికి రాత్రే తెల్లటి గుడారాలు పుట్టుగొచ్చుల్లా లేచాయి. చట్టర్‌ఘర్ హరిత క్షేత్రాలపుడ్డి పాస్ కరకుదాయ్‌వెళ్లకు సుదూరంగా నవజీవనం తొడకిని లాడుతోంది.

ఎక్కడ బెంగాలీ శిబిరాలుండి వచ్చిన వారితో ఇక్కడి ప్రాంతాలు నిండిపోవటంతో కొత్త స్థలాలకోసం వెదుకుతున్నారు. మానా బాటా కిలోమీటర్ల దగ్గరలోని నవగోడ్, కేంద్రి, కుదుల్‌లో కొత్తవి కడుతున్నారు. ఇప్పటికే మానా శిబిరంలో 80 వేలమంది ఉన్నారు. వీళ్ళు మార్చి 25 నైన్యం దీక్షత్వాపిక్కుంటి వచ్చారు. మొత్తం ఈ శిబిరాలన్నిటినీ కలుపుకుంటే మానా భారత్‌లో కల్లా పెద్ద శరణార్థుల శిబిరం.

ఈ ప్రాంతంలో భద్రత అవసరాలు చూడటానికి పోలీసులు వచ్చారు. శిబిరాల చుట్టూ మరిన్ని చెక్‌పోస్టులు ఎర్పరుస్తామని ఒక పోలీసు అధికారి చెప్పారు. ఇంత పెద్ద సంఖ్యలో "పరదేశానికి" చెందినవారు రావడం స్థానిక ప్రజలకు ఇబ్బందిగానే ఉంది.

రాయపూర్‌లో దరల పెరుగుదల గురించి అప్పుడే అక్కడక్కడ చెప్పుకుంటున్నారు. నగరంలో శాంతిభద్రతల పరిస్థితికి ప్రమాదం ఎర్పడనున్నట్లు కనిపిస్తోంది. కూరగాయల దరలు మూడింతలు పెరిగాయని ప్రజలు అంటున్నారు. కొన్ని దొంగతనాలు శరణార్థులకు-అపాయం జరుగుతున్నాయి. అయితే పోలీసుల దృష్టిలో ఇవి ఇంకా పెద్దవి కావు.

స్థానికంగా ఉండే పెద్ద వ్యాపారస్తులు అవకాశాన్ని వినియోగించుకో జూస్తున్నారు. నిజానికి దరలు పెరగడానికి శరణార్థులు కారణం కాదు. చేసిందంతా ఏ శ్రేణి శిబిరాల కాంట్రాక్టులు పంపాయించి పెద్ద ఎత్తున సరకు నిలవచేసి అధిక లాభాలు గుంజాలనుకుని వీరు తహ తహలాడుతున్నారు. అందుకే "శరణార్థుల్ని దేవుడు మా కోసంపంపాడు" అనికూడా వ్యాపారస్తులు అన్నారంటే ఆశ్చర్యం లేదు.

శరణార్థులకు రేషను కార్డులిచ్చారు. దీనితో వారు 12 రకాల సరకులను శిబిరంలోనే కొనుక్కోవచ్చు. మంచిరకం బియ్యం ఇస్తున్నారు. చేవలు తక్కువయినందున శరణార్థులకు ఇబ్బందిగా ఉంది. 12 ఏళ్ళలోపు పిల్లలకు పాలపొడి ఇస్తున్నారు.

మానా శిబిరాలన్నీ వీరితో పూర్తిగా నిండిపోవటంతో ఇక్కడికి రావలసిన రైళ్లను నిలిపేశారు. ప్రస్తుతం రెండు బోయింగ్ ఎ.12 విమానాలు మాత్రం ప్రతిరోజూ కలకత్తానుండి రాయపూర్‌కు రెండు ట్రిప్పుల్లో 700 మందిని చేరవేస్తున్నాయి. విమానాలనుండి కొత్తవారు దిగగానే బెంగాలీ యువకులు, స్కౌట్లు వారిని ఆహ్వానిస్తారు. వెంటనే కలరా టికాలు వేస్తారు. టికాలు నూనె మాదిగానేవల్ల దుగ్గిపెట్టడం ప్రారంభిస్తున్నారు. తగిన టీకాలు వేస్తేకాని లేకపోవటంతో రాత్రి మందికి రెండోసారి మూడోసారికూడా టీకాలు వేస్తున్నారు.

కొత్తగా వచ్చిన శరణార్థులకు మొదటి రెండు రోజులూ వండిన ఆహారమే పెడతారు. ఆ తర్వాత కమ్యూనిటీ వంటశాలలో వారే వండుకోవాలి.

ఒకప్రక్క ఇన్ని యిబ్బందులూ, హంతావుడి జరుగుతూవుంటే మరోప్రక్క శిబిరాలలో అనేకమంది పిల్లలు కొత్తగా పుట్టారు. ఇంకా ఎదురుతున్న పిల్లలున్నారు. వీరికి చదువు చెప్పాల్సివుంది. అదికాస్తా విద్యా సౌకర్యాల గురించి ఆలోచిస్తున్నారు.

ఈ శిబిరాలలో ఇప్పటికి 70 మంది చనిపోయారు. వీళ్ళందరూ కలరాతోనే చనిపోలేదు. 50 మందాకా అస్వస్థులు. 100 మందాకా తాత్కాలిక అస్వస్థత ఏర్పాటు చేశారు.

ఉగ్రవాదుల కుట్రకేసు విచారణ

హైదరాబాద్, జులై 2

ఉగ్రవాదుల కుట్రకేసు విచారణ జరుపుతున్న స్పెషల్ అడిషనల్ సెషన్స్‌జడ్జి శ్రీ కె. వెంకటరమణ కోర్టులో నేడు ముగుగు సంగ్రామసమితిలో ఇంజనీరింగ్ సూపర్‌వైజర్‌గా పనిచేసే శ్రీ జలాదుద్దీన్ ప్రాసిక్యూషన్ తరపున సాక్ష్యం చెప్పాడు.

ప్రభుత్వ న్యాయవాది శ్రీ జయదండ్రిరెడ్డి సాక్షిని పరీక్షచేశారు.

ముద్దాయిల న్యాయవాది శ్రీ రావి సుబ్బారావు క్రాసుపరీక్ష చేశారు.

మరో ప్రాసిక్యూషన్ సాక్షి షేక్ శ్రీయూనాద్‌అలీ దాదాపు సూరిరెడ్డి చెప్పిన విషయాలనే పునశ్చరణ చేశారు.

వాలాసి గ్రామానికి చెందిన మరో ప్రాసిక్యూషన్ సాక్షి చిల్లర భ్యాపారస్తుడు గంగరామయ్య సుమారు 2½ సంవత్సరాల క్రితం 16 మంది వ్యక్తులు తన యింటిలోకి ప్రవేశించి డబ్బు, దాన్యమెంట్లు, చిల్లర వస్తువులు తీసుకుపోయారు ఉంతాన్ని చెల్లించారు.

ఈ ప్రాసిక్యూషన్ సాక్షిని క్రాస్‌పరీక్ష చేసిన ముద్దాయిలు శ్రీ దేవులపల్లి వెంకటేశ్వరరావు, శ్రీ తరిమిలనాగిరెడ్డి సాక్షిమొక్క అస్థిర జీవితాన్ని బైటకు లాగడానికి ప్రయత్నించి ప్రాసిక్యూషన్‌వారు 'లొఫల్లతో' సాక్ష్యమిస్తున్నారన్నారు.

శ్రీ నాగిరెడ్డి సాక్షిని క్రాస్ పరీక్షచేస్తూ "నీవు తప్పకుండ నడతలు సమస్తున్నందువల్లనే గ్రామస్తులు నిన్ను కొట్టగా అందుకు ప్రతీకారంగా వారందరూ సత్కలిల్లని పోలీసులు ప్రయత్నచేశ పోలీసుల తరపున తప్పకుండ సాక్ష్యం చెబుతున్నావన్నారు.

సాక్షిని ముద్దాయి న్యాయవాది శ్రీ రావి సుబ్బారావుకూడా క్రాసు పరీక్ష చేశారు.

జులై 1 న విచారణ

ఉగ్రవాదుల కుట్ర కేసు విచారణ జరుపుతున్న స్పెషల్ అడిషనల్ సెషన్స్ కోర్టులో ఖమ్మంజిల్లా మాజీశ్యాంగం రేంజి ఫారెస్టుగార్డు చిన్న సాక్ష్యమిచ్చాడు. తాను ఫారెస్టుడు సుధాకరరావు 1969 సెప్టెంబరు 11 న ప్లాంటేషన్ పనులు పూర్తిచేసుకొని సుమారు 5 గంటలప్రాంతం మాజీశ్యాంగం తిరిగి వచ్చామని, తాము ఆ గ్రామంలోని ఉద్రయ్య యింట్లో వంట చేసుకొంటుండగా శ్రీ సుధాకరరావు ఆ యింటికి 10, 12 గజములలో వున్న నారాయణరెడ్డి యింటికి వెళ్ళాడని సాక్షి చెప్పాడు.

వాది సుమారు 7.30 గంటలకు పది మంది కర్రలు, తుపాకులు ధరించి అక్కడికి వచ్చి మీ పారెస్టును ఎక్కడ వున్నారని అడుగగా తాను తెలియదని చెప్పగానే వాళ్ళు వంపుతామని బెదిరించగా పారెస్టును వున్న చోటికి తీసుకుపోయానని తెలిపాడు.

ప్రాసిక్యూషన్ సాక్షిని ముద్దాయిన్యాయవాది రావి సుబ్బారావు క్రాస్‌పరీక్ష చేశారు.

అదే గ్రామానికి చెందిన మరో ప్రాసిక్యూషన్ సాక్షి టి. వెంకటేశ్వరరావు తాను పోలీసులకు సహకారం అందించేవాడని పూసపలపి పొమ్మన్నారనే పుంతాన్ని వివరించాడు. తాను పూసపలపి వెళ్లిందులో వుండుమన్నానని తెలిపాడు.

శ్రీ రావి సుబ్బారావు క్రాసుపరీక్షచేశారు. టి. వెంకటేశ్వరరావు కాపు మరది అయిన కల్యాణ ప్రసాద్ అనే ప్రాసిక్యూషన్ సాక్షి కూడా నేడు సాక్ష్యం చెప్పాడు.

పిఠాపురం తాలూకా గ్రామాల్లో హెచ్చు కూలి రేట్లకు ప్రచారం

పిఠాపురం, జులై 3

తూర్పు గోదావరిజిల్లా పిఠాపురం తాలూకాలో శ్రీ బసా సత్యనారాయణ, శ్రీ చిట్టూరి చిన్న, శ్రీ పూసపాటి వెంకటనరసయ్యగారు కొత్తపల్లి, యండిపల్లి, కొమరగిరి, గోర్జు గ్రామాలలో వ్యవసాయ కార్మికుల కూలిరేట్లు హెచ్చింపును కోరుతూ ఒక దళంగా ఏర్పడి ప్రచారం గావించారు.

ఉప్పులం తిరుణంలో కనీసకూలీ అయిదు రూపాయలు వుండాలని పిఠాపురం తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం ప్రచురించిన కరపత్రం పంచకం చేయబడింది.

ముంబాయి బంద్‌కు ట్రేడ్ యూనియన్ల నిర్ణయం

బొంబాయి, జులై 4

గ్రామీణవర్గ ప్రయోజనాలను దెబ్బతీస్తున్న ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా బొంబాయి బంద్ జరపాలని విభిన్న ట్రేడ్‌యూనియన్ల ప్రతినిధుల సమావేశం నిర్ణయించింది.

సోమవారం నాడు తిరిగి జరిగే ట్రేడ్ యూనియన్ ప్రతినిధుల సమావేశంలో బంద్ తేదీని నిర్ణయిస్తారు. ఈ సమావేశంలోనే యితర కార్యక్రమాలపై కార్యాచరణను రూపొందిస్తారు.

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా గ్రామీణ ప్రజలలో వున్న అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి విస్తృత ప్రాతిపదికపై ఉద్యమాన్ని నిర్వహించాలని ఏకగ్రీవంగా నిర్ణయించారు.

టాక్సీ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ టాక్సీ డ్రైవర్లు సమ్మె జరుపుతున్నారు. ఈ సంవర్గంగానే బంద్ జరపాలనే నిర్ణయాన్ని తీసుకోవటం జరిగింది. సమ్మె విలన ప్రయాణీకులకు గత 9 రోజులుగా యిబ్బంది కలుగుతున్నది. అయినా ప్రభుత్వం మొండిగా డ్రైవర్ల కోర్కెలను నిరాకరిస్తున్నది.

గుంటూరు, విజయవాడల్లో శాశ్వతంగా రష్యన్ భాషాబోధన

విజయవాడ, జులై 3

గుంటూరు, విజయవాడలలో రష్యన్ భాషా క్లాసులు నడిపిన గుంటూరు, విజయవాడ పట్టణాల మేనేజింగు కమిటీల సంయుక్త సమావేశం జూన్ 28 వ తేదీ గుంటూరు ఇన్కమ్ కార్యాలయంలో జరిగింది. శ్రీ కాన్నం వీరరాఘవయ్య అధ్యక్షత వహించారు.

1970-71 సంవత్సరంలో రష్యన్ భాష బోధించుట, క్లాసులు నిర్వహించుట తదితర విషయాలలో వచ్చిన అనుభవాలను కమిటీల కన్వీనర్లు వివరించారు.

రష్యన్ భాషను ఈనాటి ఆధునిక యుగంలో వున్న ప్రాముఖ్యత దృష్ట్యా ఈ భాషా బోధనను గుంటూరు, విజయవాడ పట్టణాలలో శాశ్వత సంస్థగా రూపొందించాలనీ మేనేజిమెంటు కమిటీలు నిర్ణయించాయి.

1971-72 సంవత్సరంలో రెండుపట్టణాలలోనూ ఆగస్టు 1 వ తేదీ నుండి నర్సరీ, ప్రిపరేటరీ డిప్లోమా కోర్సులను నడుపుటకు నిర్ణయించబడింది. జులై 15 నుండి ఆగస్టు 15 వరకు దరఖాస్తులు తీసుకొనుటకు కన్వీనర్లకు అధికార మివ్వబడింది.

మెట్టవ్యవసాయంపై పరిశోధనలు

రు. 1.48 కోట్లు మంజూరు

న్యూఢిల్లీ, జులై 4

దేశంలో మెట్ట వ్యవసాయంపై పరిశోధనా కార్యక్రమాలకుగాను ప్రస్తుత ప్రణాళికలో 1.48 కోట్ల రూపాయలను కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ మంజూరు చేసింది.

ఈ కార్యక్రమంలో భాగంగా 10 రాష్ట్రాలలో 15 పరిశోధనా కేంద్రాలను, 8 రాష్ట్రాలలో మరో 8 ఉప పరిశోధనా కేంద్రాలను భారత వ్యవసాయ పరిశోధనా మండలి నెలకొల్పుతుంది.

పశ్చిమ బెంగాల్లో ఉధృతంగా కలరా

న్యూఢిల్లీ, జులై 4

పశ్చిమ బెంగాల్‌లో మునుపెన్నడూ లేనంత ఉధృతంగా కలరావ్యాధి వ్యాపిస్తున్నట్లు ఇక్కడకందిన వివరాలద్వారా తెలుస్తుంది.

ఈ వ్యాధి సామూలుగా ఆగస్టు నెలలో ఎక్కువగా వుంటూ వుండేది. ఈ వ్యాధి యిప్పుడే ఎక్కువగా వ్యాపిస్తున్నందువల్ల ఆరోగ్యశాఖ అధికారులు ఆందోళన చెందుతున్నారు.

ఈ వ్యాధి పరిహద్దు రాష్ట్రాలకు విస్తరించకుండా అత్యవసర ప్రాతిపదికపై ఆరోగ్య మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకుంటుంది.

మే నెల 29 నుంచి జులై 1 వ తేదీ వరకు కరణాన్ధుల శిబిరాలలోనూ, అస్పత్రులలోనూ 4100 మంది కలరావల్ల మరణించారు. వీటి వెలుపలకూడా మరో 4100 మంది మరణించి వుండొచ్చని భావించబడుతోంది.

పశ్చిమబెంగాల్‌లో కలరావ్యాధి పోకి 1966వ సంవత్సరంలో 306 మంది (అతి తక్కువ) 1963లో 5836 మంది (అతి ఎక్కువ) మంది మరణించారు.

మొసలికి 27 పిల్లలు

జైపూర్, జులై 3

జైపూర్ జంతు ప్రదర్శన శాలలోని ఒక మొసలి 27 పిల్లలను కన్నది.

పిల్లలలో పెద్దదాని పొడవు 12 అంగుళాలు, చిన్నదాని పొడవు 11 అంగుళాలుగా వున్నది.

క్రమబద్ధతలో మొసళ్ళను పెంచటం ఈ జంతు ప్రదర్శనశాలలోనే కొనసాగుతున్నదని ప్రదర్శనశాల అధికారులు శ్రీ వాజ్‌పాయ్ తెలిపారు.

ప్రస్తుత లోక్‌సభ సమావేశం ముగిసే రోజు అంటే ఆగస్టు 12వ తేదీన పార్లమెంటుముందు ప్రకటన ప్రదర్శన జరపాలని నిర్ణయం చేయబడిందని అయన చెప్పారు. పార్లమెంటు సభ్యులకు బంగ్లాదేశ్ ను గుర్తించాలని విజ్ఞప్తి చేసేందుకు ఈ ప్రదర్శన నిర్వహించబడుతుందని చెప్పారు.

బంగ్లాదేశ్ ప్రధానాయకులు షేక్ ముజిబుర్‌రహమాన్‌ను, అయన అనుచరులను విడుదల చేయాలని, పోరాటంలో పాల్గొనేందుకు వీలుగా శరణార్థులకు సైనిక శిక్షణ ఇవ్వాలని ఈ తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరింది.

ఒంటరిగానే పోటీచేయాలని నిర్ణయం

ఇతర పార్టీలతో పొత్తు లేకుండా ఎన్నికలలో ఒంటరిగానే పోటీ చేయాలని జనసంఘ్ నిర్ణయించింది.

కొన్ని ప్రత్యేక పరిస్థితులలో మాత్రం రాష్ట్ర కమిటీలను స్థానిక పద్ధతులు చేసుకొనేందుకు మాత్రం జనసంఘ్ కార్యవర్గం అనుమతించింది.

రాష్ట్రాలలో ఎన్నికలలో పోటీ చేసేందుకు సిద్ధంగా వుండవలసిందిగా కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

బంగ్లాదేశ్ గుర్తింపుకై జనసంఘ్ సత్యాగ్రహం

ఉదయపూర్, జులై 4

బంగాదేశ్‌ను వెంటనే గుర్తించాలని, బంగ్లాదేశ్ ప్రభుత్వానికి మిలిటరీతోపాటు అన్ని విధాల సహాయం చేయాలని కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేందుకుగాను న్యూఢిల్లీలో వచ్చేనెల ఒకటవ తేదీనుండి పార్లమెంటు సత్యాగ్రహాన్ని చేపట్టాలని జనసంఘ్ నేడిక్కడ నిర్ణయించింది.

ఈ సత్యాగ్రహం ఆగస్టు 11వ తేదీ వరకు కొనసాగుతుందని పార్టీ అధ్యక్షులు శ్రీ వాజ్‌పాయ్ తెలిపారు.

ప్రస్తుత లోక్‌సభ సమావేశం ముగిసే రోజు అంటే ఆగస్టు 12వ తేదీన పార్లమెంటుముందు ప్రకటన ప్రదర్శన జరపాలని నిర్ణయం చేయబడిందని అయన చెప్పారు. పార్లమెంటు సభ్యులకు బంగ్లాదేశ్ ను గుర్తించాలని విజ్ఞప్తి చేసేందుకు ఈ ప్రదర్శన నిర్వహించబడుతుందని చెప్పారు.

బంగ్లాదేశ్ ప్రధానాయకులు షేక్ ముజిబుర్‌రహమాన్‌ను, అయన అనుచరులను విడుదల చేయాలని, పోరాటంలో పాల్గొనేందుకు వీలుగా శరణార్థులకు సైనిక శిక్షణ ఇవ్వాలని ఈ తీర్మానంలో ప్రభుత్వాన్ని కోరింది.

కంపర్టీ మీకు
కానులు మీకు
అరుణాఘోష్ సోప్
దయ చేయండి

ఆంధ్ర యూనివర్శిటీ ఓల్డు మెట్రిక్ కొనసాగింపు

1973 మార్చి వరకు

వాల్తేరు, జులై 1

ఆంధ్ర యూనివర్శిటీ మెట్రిక్యులేషన్ (ఓల్డ్ రెగ్యులేషన్) పరీక్షలు 1973 మార్చి వరకు జరుగుతాయని పరీక్షల నిర్వహణాధికారి ఒక పత్రికా ప్రకటనలో తెలియచేశారు.

హెడ్ మాష్టర్ల, తల్లిదండ్రుల సమావేశం

విద్యాశాఖచే ఏర్పాటు

హైదరాబాదు, జులై 3

డిటెన్షను రద్దుచేస్తూనూ, 7, 10 తరగతులను మినహా అన్ని తరగతుల పరీక్షలను రద్దుచేస్తూ ఇటీవల ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సలహాలను తీసుకునేందుకుగానూ రాష్ట్ర విద్యాశాఖ త్వరలో హెడ్ మాష్టర్ల, విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశాలను ఏర్పాటు చేయనున్నది.

ప్రభుత్వ నిర్ణయంవల్ల విద్యార్థులు వెనకబోతుందనే హెడ్‌మాష్టర్ల, తల్లిదండ్రుల ఆందోళన ఈ సమావేశాలవల్ల తొలగిపోవచ్చుననే ఆశాభావాన్ని విద్యాశాఖ వెలిబుచ్చింది. విద్యార్థులు వెనకబడటం ప్రభుత్వ ఉద్దేశ్యం కాదని, ప్రస్తుతస్థాయిని పెంచటమే ప్రభుత్వ నిర్ణయం యొక్క ఉద్దేశ్యమని విద్యాశాఖ అధికారులు అన్నారు.

స్కూలు పరీక్షలలో అవకతవకలు జరుగుతున్నట్లు అనేక ప్రాంతాలనుంచి వచ్చిన ఫిర్యాదులనుబట్టి ప్రభుత్వం పై నిర్ణయాలు చేసింది. వార్షిక పరీక్షలలో విద్యార్థుల ప్రతిభ, విద్యార్థులు పైతరగతులకు ప్రమోట్ కావటం వంటి సమస్యలను సంబంధమున్న ఉపాధ్యాయుల ప్రైవేటు ట్యూషన్ల సమస్యను కూడా ప్రభు